



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

గురువారం 7-8-2025 పేజీలు: 23




# ఎంపీ-ఎమ్మెల్యేల మధ్య కోల్డ్‌వార్?

- **ఆదిపత్య పోరుతో కుంటుపడిన అభివృద్ధి**
- **తలోదారి చూసుకుంటున్న ఎమ్మెల్యేలు**

**(విశాఖపట్నం, రీజనల్ బ్యూరో)**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కాలమైంది. అభివృద్ధి విషయానికి వస్తే ఎక్కడా చెప్పుకోదగ్గ పనులు జరగలేదు. పార్టీలో నాయకుల మధ్య సమన్వయం లేకపోవడం, ఎంపీ,ఎమ్మెల్యేల మధ్య ఆధిపత్య పోరు కారణంగా అభివృద్ధిని ముందుకు తీసుకు వెళ్ళలేకపోతున్నారని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. విశాఖ పార్లమెంట్ నియోజకవర్గమే ఇందుకు ఒక ఉదాహరణ. ఈ పార్లమెంటు నియోజకవర్గంలో ఎంపీ కి, ఎమ్మెల్యేలకు మధ్య కోల్డ్ వార్ నడుస్తున్నట్టు విదితమవుతోంది. వీరి మధ్య ఆధిపత్య పోరు కూడా రోజురోజుకు పెరిగిపోతోంది. ఫలితంగా విశాఖ ఎంపీకి మంజూరైన ఎంపీ లార్డ్స్ నిధులు పూర్తిగా ఖర్చుకాలేదని విశ్వసనీయ సమాచారం. దీనికి గల కారణాలను విశ్లేషిస్తే... ఎన్నికల సమయంలో ఎమ్మెల్యేలను గెలిపించేందుకు ఎంపీ అభ్యర్థి ఫండింగ్ చేయడం ఆనవాయితీగా వస్తున్నదే. ప్రస్తుత ఎంపీ అనుకున్నట్టు ఎమ్మెల్యేలంతా విజయం సాధించారు.

ఆ తర్వాత సాధారణంగా ఎంపీ తన నిధులను అవసరాలను మేరకు ఖర్చు చేస్తుంటారు. అయితే విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం విషయానికి వస్తే తమ తమ నియోజకవర్గాలలో ఎంపీ జోక్యాన్ని కొంతమంది ఎమ్మెల్యేలు లేకపోతున్నారని తెలుస్తోంది. అంతేకాకుండా తమకు కావలసిన విధంగా పనులు జరగాలని కొంతమంది ఎమ్మెల్యేలు పట్టుపడుతున్నట్లు తెలుస్తోంది. ఇది ఇలా ఉండగా ఎంపీ లార్డ్స్ నిధులతో ఆయా అసెంబ్లీ (తరువాయి 2వ పేజీలో)



# స్టాండింగ్ కమిటీ ఎన్నికలో కూటమికి షాక్

సాడి పద్మారెడ్డి

- **10కి 10 తమవేనని 'కూటమి' ప్రగల్భాలు**
- **కూటమిపై మూర్తి యాదవ్ ప్రభావం**
- **పార్టీ ఫిరాయించిన కార్పొరేటర్లకు ఓటు హక్కు**
- **ఫలితంగా వైసీపీ కార్పొరేటర్ సాడి పద్మా రెడ్డి విజయం**

**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

జీవీఎంసీ స్థాయి సంఘ సభ్యులు సభ్యుల ఎన్నికల్లో ఓటమి పార్టీలు అత్యధిక స్థానాలను కైవసం చేసుకున్నప్పటికీ, క్రాస్ ఓటింగ్ జరగడంతో వైసిపి అభ్యర్థి అనూహ్యంగా విజయం సాధించారు. ఈ పరిస్థితి అధికార పార్టీకి మింగుడు పడటం లేదు. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ నేతృత్వంలో జరిగిన ఎన్నికల్లో 9 స్థానాలను ఓటమి ప్రభుత్వం, ఒక స్థానాన్ని వైసిపి గెలుచుకుంది. ఈ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో



20 మంది సభ్యులు పోటీపడ్డారు. 92 మంది కార్పొరేటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఇందులో సిపిఎం పార్టీకి చెందిన గంగారం జనసేన పార్టీకి చెందిన మూర్తి యాదవ్, బెహరా కుటుంబానికి చెందిన ఇద్దరు కార్పొరేటర్లు ముత్తంశెట్టి ప్రియాంక ఓటింగ్ లో పాల్గొనలేదు. అంతేకాకుండా వైసిపి నుంచి పార్టీ ఫిరాయించిన కార్పొరేటర్లకు కూడా ఓటు హక్కును కొనసాగించడంతో వైసిపి అనూహ్యంగా ఒక సీటును దక్కించుకుంది. మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ స్థాయి సంఘం సభ్యుల ఎన్నికలలో 10 మంది సభ్యులు (తరువాయి 2వ పేజీలో)

## ఎయిర్ పోర్టు పరిసరాల్లో అపరిశుభ్రత లేకుండా చూడాలి



- **డ్రెయిన్ల ద్వారా మురుగు నీరు సాఫీగా పోయేలా చర్యలు ఉండాలి**
- **ఎయిర్ పోర్టు పర్యావరణ కమిటీ సమావేశంలో కలెక్టర్ హరేంధిర ప్రసాద్**

విశాఖపట్నం, ఆగసు ్ట 6, **మేజర్ న్యూస్ :** ఎయిర్ పోర్టు పరిసరాల్లో అపరిశుభ్రత లేకుండా చూడాలని, డ్రెయిన్ల ద్వారా మురుగు, వర్షపు నీరు సాఫీగా పోయేలా చర్యలు చేపట్టాలని సంబంధిత విభాగాల అధికారు లను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



(తరువాయి 2వ పేజీలో)



# కలకలం సృష్టిస్తున్న ఖైదీల లేఖ!

- **లేఖలో సెంట్రల్ జైలు అధికారులపై ఆరోపణలు**
- **నిత్యం వేధింపులకు పాల్పడుతున్నారని ఆవేదన**
- **గత మార్చిలో జడ్జి ముందు ఫిర్యాదు చేసిన ఖైదీలు**
- **కక్ష గట్టిన జైలు సిబ్బంది**
- **మీడియాకు లేఖ విడుదల చేసిన ఖైదీలు**
- **జైలు సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**
- **ఆలస్యంగా వెలుగులోకి**

2వ పేజీలో

## నిఘా నిద్రపోతోంది!



- **ప్రజా పంపిణీపై పర్యవేక్షణ మరిచిన అధికారులు**
- **జిల్లాలో పక్కదారి పడుతున్న కోటా బియ్యం**
- **లబ్ధిదారుల నుంచి అధికారుల వరకు భాగస్వాములే**

విజయనగరం ఆగస్టు **6, మేజర్ న్యూస్:** ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు ఇస్తున్న సరుకులు పక్కదారి పట్టకుండా ఉండేందుకు ప్రభుత్వం పటిష్ట నిఘా వ్యవస్థనే ఏర్పాటు చేసింది. కానీ ఆ వ్యవస్థ నిద్ర పోతుందనే విమర్శలు ఉన్నాయి. జిల్లాలో కోటా బియ్యంలో భారీగా

(తరువాయి 4వ పేజీలో)

(మొదటి పేజీ తరువాయి)

## ఎంపీ-ఎమ్మెల్యే మధ్య కోల్డ్‌వార్


నియోజకవర్గాల్లో చేపట్టే పనులను స్థానిక ఎమ్మెల్యేలకు ఎంపీ చెప్పటం లేదన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. దీంతో ఎంపీ లార్డ్స్ నిధులు అనుకున్న స్థాయిలో ఖర్చు అవ్వడం లేదు. ప్రతి ఎంపీకి ఏడాదికి రెండున్నర కోట్ల రూపాయలు నిధులు కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తుంది. అయితే ఎంపీ ఎమ్మెల్యేల మధ్య సంబంధం లేకపోవడంతో ఈ నిధులు అంతంత మాత్రమే ఖర్చు అవుతున్నాయి. ఇప్పటికే కూటమి మార్క్ అభివృద్ధి ఎక్కడ కనిపించడం లేదని ప్రజలు అభిప్రాయపడుతున్న నేపథ్యంలో ఇటువంటి ఆధిపత్య పోరు పార్టీకి మంచిది కాదన్న అభిప్రాయాన్ని కొంతమంది వ్యక్తం చేస్తున్నారు పరిస్థితి ఇలాగే కొనసాగితే పార్టీకి చెడ్డ పేరు వస్తుందని చెప్పక తప్పదు. ఇదిలా ఉండగా ఎంపీ ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక ఎమ్మెల్యేలకు చెప్పడం లేదన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి .ఇటీవల భీమిలి నియోజకవర్గం లోని మారికవలస, దొర తోట మాస్టర్ ప్లాన్ రోడ్డు శాంక్షన్ చేసినప్పుడు స్థానిక ఎమ్మెల్యే గంటాకు చెప్పలేదన్న విషయం కొద్ది రోజుల కిందటే వెలుగులోకి వచ్చింది. దీనిపై గంటా శ్రీనివాసరావు కొంత ఆవేదన చెందినట్లు తెలుస్తోంది. అలాగే దక్షిణ కొస్తా రైల్వే జోన్ కార్యాలయాన్ని విఎమ్ఆర్డిఏ డెక్ లో ఏర్పాటు విషయాన్ని ఎంపీ స్థానిక ఎమ్మెల్యేలకు తెలియపరచలేదట! ఈ విషయాన్ని విజయవాడ నుంచి ప్రకటించడం పట్ల ఎమ్మెల్యేలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యేల మధ్య కూడా ఐక్యత లేదన్నది అర్థమవుతుంది. వీఎమ్ఆర్డిఏ ద్వారా చేయాల్సిన పనుల గురించి ఎమ్మెల్యేలు వీఎమ్ఆర్డిఏ కమిషనర్ను ఇటీవల కలిశారు. అయితే వీళ్ళందరూ ఒక్కసారి రాకుండా ఒకే రోజున ఎవరికి వారు వచ్చి ఎమ్మెల్యేలను కలవడం కూడా చర్చనీయాంసంగా మారింది. ఏది ఏమైనా విశాఖ పార్లమెంటు నియోజకవర్గం లో ఎమ్మెల్యేలు ఎంపీకి మధ్య జరుగుతున్న ఆదిపచ్చి పోరు పై అధిష్టానం దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


## అపరిశుభ్రత లేకుండా చూడాలి

ఆదేశించారు. పోర్టు ట్రక్ పార్కింగ్ ప్రాంతంలో లారీ డ్రైడర్లు ఆహార పదార్థాలను ఎయిర్ పోర్టు గోడ సమీపంలో వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పక్షులు రావడానికి అవకాశాన్ని కల్పించరాదని సూచించారు. మేఘాద్రి గెడ్డ, ఇతర గెడ్డల్లో పూడికపోయిన చెత్తను క్రమం తప్పకుండా తొలగించాలని, ఎయిర్ పోర్టు పరిసరాల్లో నిర్మాణ సామగ్రి, చెత్తా చెదారం డంపింగ్ చేయరాదని పేర్కొన్నారు. అపరిశుభ్రత, ప్రమాద కారకాలైన ఎలాంటి కార్యకలాపాలు జరగ్గకుండా అప్రమత్తంగా ఉండాలని, తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.ఎయిర్ పోర్టు డైరెక్టర్ ఎస్. పురషోత్తం మాట్లాడుతూ ఇటీవల కాలంలో వివిధ విభాగాల అధికారులతో కలిసి ఎయిర్ పోర్టు, ఐఎన్ఎస్ డేగా పరిసరాల్లో సంయుక్త తనిఖీలు నిర్వహించామని, దానిలో భాగంగా పలు ఇబ్బందికర పరిస్థితులను గుర్తించామని వెల్లడించారు.

# కలకలం సృష్టిస్తున్న ఖైదీల లేఖ!

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)





విశాఖ సెంట్రల్ జైలు పలు వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారుతుంది. జైలు సిబ్బంది ఎప్పుడూ ఏదో ఒక వివాదంలో తలదూరుస్తున్నారు. జైలు శాఖకు చెడ్డ పేరును తీసుకువస్తున్నారు.మొన్నటి వరకు గంజాయి,సెల్ ఫోన్ల కలకలం తో దేశవ్యాప్తంగా విశాఖ సెంట్రల్ జైలు వేదిక గా నిలిచింది.. నేడు ఖైదీ ల లేఖ తో మరోసారి రచ్చకు తెరతీసింది.తాజాగా జైలులో ఖైదీల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తూ వారిని వేధింపులకు గురి చేస్తున్నారు.ఎదురు తిరిగి ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెడదామంటూ బెదిరిస్తున్నారు.దీంతో అక్కడ ఉంటున్న ఖైదీలు పోలీసుల బెదిరింపులకు భయపడి పంపట్ల పోలీసు సిబ్బంది వ్యవహరిస్తున్న తీరును బయటకు చెప్పుకోలేక లోలోపల మదన పడుతున్నారు.అయితే తాజాగా సెంట్రల్ జైల్ ఖైదీలు మీడియాకు పంపించిన ఒక లేఖ కలకలం సృష్టిస్తుంది. ఆ లేఖలో జైలు సిబ్బంది ఖైదీల పట్ల దారుణంగా వ్యవహరిస్తున్న వైఖరిని వివరించారు.నిత్యం వేధింపులకు గురి చేస్తూ ఏదైనా గట్టిగా అడిగితే తప్పుడు కేసులు పెడతామని బెదిరిస్తున్నారు అంటూ ఆ లేఖలో పేర్కొన్నారు.మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఫ్యామిలీ కిడ్నాప్ కేసులో నిందితుడు ఉలవల రాజేశ్ మరో ఖైదీ మీర్జాఖాన్ ఈ లేఖ పంపించారు.ఈ లేఖలో విశాఖ సెంట్రల్ జైల్ అధికారులపై ఖైదీల తీవ్ర ఆరోపణలు చేశారు. జైలు సుపరింటెండెంట్ మహేశ్ బాబు, డిప్యూటీ సూపరింటెండెంట్ సాయి ప్రవీణ్ తరచుగా వేధిస్తున్నారని ఆరోపించారు.రౌడీషీటర్ ఉలవల రాజేశ్ తమను జైలు సిబ్బంది ఎలా వేదిస్తున్నారో ప్రతిదీ కూలంకషంగా ఆ లేఖలో వెల్లడించారు.రిమాండ్ లో తాను మొబైల్స్ వినియోగించకపోయినా సరే తన పై కుట్ర పన్నారని ఆరోపించారు.సెల్ ఫోన్ సిగ్నల్ వచ్చే బ్లాక్ వద్ద తనను బంధించి మొబైల్ వినియోగించినట్లు తనపై తప్పుడు సాక్షాలు సృష్టించారని వెల్లడించారు. జైలు అధికారుల దాష్టీకాలపై ఈ ఏడాది మార్చి 18న కోర్టు వాయిదాకు వచ్చినపుడు జైలు అధికారులపై జడ్జికి ఫిర్యాదు చేశానని తెలిపారు.జడ్జి దృష్టికి ఈ వ్యవహారాలను తీసుకు వెళ్తున్నానని కక్ష కట్టి తనను తరచుగా వేధిస్తున్నారని లేఖలో ఆరోపించారు. తోటి ఖైదీల వలె కాకుండా తనను లాకప్ నుంచి అస్సలు బయటకు రాకుండ సూపరింటెండెంట్ లోపలే బంధిస్తున్నారని తెలియజేశారు.అందరు ఖైదీల్లానే ఉదయం నుంచి తనను బయటకు పంపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.జడ్జికి ఇచ్చిన ఫిర్యాదు వెనక్కి తీసుకోవాలని జైలు సిబ్బంది నిత్యం వేధిస్తున్నారని తెలిపారు. లేకుంటే జైల్లో ఇలానే హింస తప్పదని సూపరింటెండెంట్ బెదిరిస్తున్నారని ఆరోపించారు.జైల్లో తమకు చట్టప్రకారం ఇవ్వాల్సిన ఆహారాన్ని కూడా ఇవ్వడం లేదని పేర్కొన్నారు.జైలు క్యాంటీన్ ల్లో ఇక్కడ పోలీసు సిబ్బంది అనేక అవకతవకలకు పాల్పడుతూ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. జరుగుతున్న అవకతవకలపై అధికారులను నిలదీస్తే, గంజాయి వాడుతున్నారని తప్పుడు కేసులు పెటడతామని నాగన్న అనే మరో ముద్దాయిని కూడా బెదిరిస్తున్నారని వెల్లడించారు. జైల్లో తాము పడుతున్న బాధలను బయటకు తెలియాలనే ఈ లేఖ రాస్తున్నామని రాజేశ్, మీర్జా ఖాన్ లు పేర్కొన్నారు.

### జైలు సిబ్బందిపై విమర్శలు..!!

సెంట్రల్ జైలు సిబ్బందిపై తరచుగా విమర్శలు వస్తున్నాయి. అక్కడ వారు ఖైదీల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై ఆరోపణలు కూడా వచ్చి పడుతున్నాయి. గతంలో కూడా ఇక్కడ సిబ్బందిపై అనేక ఆరోపణలు వచ్చాయి. సిబ్బందిపై ఫిర్యాదులు వచ్చినప్పటికీ కూడా సంబంధిత అధికారులు ఎవరూ కూడా వీరిపై చర్యలు తీసుకోకపోవడం విచారకరం. తాము ఏం చేసినా పై అధికారుల మద్దతు ఉందనే ధైర్యంతో జైలు సిబ్బంది కులం అవకతవకలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. తాజాగా నేడు అక్కడ ఖైదీలు మీడియాకు పంపిన లేఖలో కూడా అదే విషయాన్ని స్పష్టం చేశారు. ఇక్కడ ఖైదీలను సాటి మనుషులుగా చూడకుండా చిత్రహింసలకు గురి చేస్తున్నారంటూ గతంలోనే అనేక ఆరోపణలు వచ్చాయి.

నేడు కూడా అవే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఎన్ని ఆరోపణలు ఉన్నా సరే వీరిపై మాత్రం చర్యలు తీసుకోవడం లేదు. తాజాగా అక్కడ ఖైదీలు మీడియాకు విడుదల చేసిన లేఖను బట్టి అక్కడ జైలు సిబ్బంది చేస్తున్న దాష్టికాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు జైలు సిబ్బంది చేస్తున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# స్టాండింగ్ కమిటీ ఎన్నికలలో కూటమికి షాక్

(మొదటి పేజీ తరువాయి)


ఎన్నికైనట్లు బుధవారం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. స్థాయి సంఘ సభ్యులుగా గెలిచిన వారిలో నీలిమ కొణతాలకు 58 ఓట్లు, గంకల కవితకు 57 ఓట్లు, దాడి వెంకట రామేశ్వరరావుకు 57 ఓట్లు, మొల్లి హేమలతకు 57 ఓట్లు, సేనాపతి వసంతకు 54 ఓట్లు, గేదెల (బంటుబిల్లి) లావణ్యకు 53 ఓట్లు, మాదంశెట్టి చినతల్లి కి 52 ఓట్లు, రాపర్తి త్రివేణి వరప్రసాదరావు కు 52 ఓట్లు , మొల్లి ముత్యాలు కు 51 ఓట్లు, సాడి పద్మావతి (పద్మా రెడ్డి)లకు 50 ఓట్లు పోలైనట్లు కమిషనర్ తెలిపారు . ఈ సందర్భంగా వైసీపీ జిల్లా అధ్యక్షుడు కే.కే. రాజు మాట్లాడుతూ జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో కార్పొరేటర్లు ఇచ్చిన తీర్పు కూటమి పాలనకు చెంప పెట్టు అని అన్నారు. గతంలో అడ్డగోలుగా మేయర్ పదవిని కూటమి కైవసం చేసుకుందని, బీసీ మహిళకు జగన్ అవకాశం ఇస్తే అడ్డదారిలో మహిళా మేయర్ ను దించేశారు అని ఆయన అన్నారు. స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో కూడా క్యాంపు రాజకీయం చేశారు అని కేకే రాజు వ్యాఖ్యానించారు. జీవీఎంసీలో వైసీపీకి 32 మంది కార్పొరేటర్లు ఉన్నారని, అయితే ఈ ఎన్నికల్లో వైసీపీ తరఫున పోటీ చేసిన అందరికీ 32 ఓట్ల కంటే అధికంగా వచ్చాయని అని చెప్పారు. 50 ఓట్లతో ఒక స్టాండింగ్ కమిటీ సీటు గెలుచుకున్నామని కూటమి కార్పొరేటర్లు కూడా వైసిపి సభ్యులకు ఓటు వేశారు అని ఆయన అన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు కళ్ళు తెరవాలని కేకే రాజు విజ్ఞప్తి చేశారు. గెలిచిన స్థానాన్ని ప్రకటించాడానికి కూడా ఇబ్బంది పెట్టారు. వైసీపీ నుంచి బయటకు వెళ్లిన కార్పొరేటర్లు పశ్చాత్తాప పడి తమకు ఓట్లు వేసి ఉండొచ్చని కేకే రాజు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా స్థాయి సంఘ ఎన్నికల్లో విజయం సాధించిన పద్మా రెడ్డి మాట్లాడుతూ తనకు ఓటు వేసిన 50 మంది కార్పొరేటర్లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.







గతంలో స్టాండింగ్ ఎన్నికలకు ఎక్కడా డబ్బులు ఖర్చు చెయ్యలేదు..ఇప్పుడు కూటమి క్యాంపు రాజకీయాలకు తెర లేపింది అని వ్యాఖ్యానించారు.



అంతేకాకుండా కూటమి బాధితులు తమకు సహకరించారని పద్మా రెడ్డి పేర్కొన్నారు




## ఆయిల్ పామ్ తోటల విస్తరణ మహోత్సవం

**- ఉద్యాన పంటలను రైతులు పండించాలి**

**- జిల్లా ఉద్యాన శాఖ అధికారి రహీం**



**గొలుగొండ, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** గొలుగొండమండలం, చిన్నయ్యపాలెం గ్రామంలో ఉద్యానశాఖ మరియు పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ కంపెనీ వారి. ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ తోటల విస్తరణ మహొత్సవం నిర్వహించారు. ముందుగా రైతులు తోటల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి అనంతరం పామాయిల్ తోటలో సమావేశం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉద్యానశాఖ అధికారి ఏ ఎం. రహీమ్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటల పాముఖ్యత, అంతరపంటలు మరియు పుభుత్వం అందించే పధకాల గురించి వివరించారు. మరో ముఖ్యఅతిథి జిల్లా ఏపీ ఎంఐపి అధికారిణి అయిన జీవి. లక్ష్మి సూక్ష్మబిందు సేద్యం సంబంధిత విషయాలు, వాటి ఉపయోగాలు మరియు ప్రభుత్వ రాయితీలను గురించి వివరించారు.. గదంపాలెం సాగునిటికాలవ చైర్మన్ గొర్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలను రైతుల పంట పొలాలకు అనుసంధానం చేసి రైతులకు మేలు చేయాలని ఆయన సూచించారు... ఈకార్యక్రమం లో పతాంజలి మేనేజర్ టీ చంద్ర పంట యాజమాన్య పద్దు తులు, చీడ, పీడల నివారణ వంటి విషయాలను గురించి వివరించారు, రైతుల యొక్క సందేహాలను నివృత్తి చేయడం జరిగింది.. కొంత ముంది రైతులు వారి యొక్క పంట అనుభవాలను సూచనలు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యానశాఖ అదికారి శిరీష , గ్రామ సర్పంచి సత్యనాయడు, గాదం పాలెం కాలవ చైర్మన్ గొర్లి సత్యనారాయణ, కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చిటికెల సాంభమూర్తి , కొత్త మల్లంపేట సర్పంచ్ రాజబాబు ఎంపీటీసీ ఎర్నాయుడు, పలువురు రైతులు ఉద్యానశాఖ మరియు పతాంజలి, సిబ్బంది, రైతులు పాల్గొనడం జరిగింది.

# రసభసాగా ప్రజాభి సేకరణ

- మాకొద్దు బల్క్ డ్రగ్ పార్కు
- ఇతర ప్రాంతాల్లో నిషేదించిన బల్క్ డ్రగ్ పార్కు మా ప్రాంతంలో ఏర్పాటు చేయవద్దు
- రోగాలు మాకు ..లాభాలు వారికా
- అఖిలపక్ష నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు ఆందోళన చేపట్టిన వైకాపా, సీపిఎం, సిపిఐ నాయకులు





**నక్కపల్లి, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** నక్కపల్లి మండలంలో ఏర్పాటు చేయనున్న ఆంధ్రప్రదేశ్ ఇన్ఫ్రా ప్రార్ టస్ట్రక్సర్ కార్పోరేషన్ లిమిటెడ్ (ఏపిబిడిఎస్ఎల్) పరిశ్రమల స్థాపనకు నక్కపల్లి మండలంలో పెదతీనర్ల, సిహెచ్ఎలప్పురం, ఉపమాక, ఎన్నర్సాపురం, రాజయ్యపేట, యస్.రాయవరం మండలంలో గుడివాడ గ్రామాలలో 1270.80 ఎకరాల విస్తీర్ణంలో భూములకు కేటాయించింది. ఈషయమై నక్కపల్లి మండల తహసీల్దార్ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజాభిసేకరణ రసాభసాగా మారింది. ఆర్డీవో వి.వి.రమణ, పర్యవేక్షణలో ప్రజాభి సేకరణ నిర్వహించారు. ముందుగా జోనల్ మేనేజర్ నరసింహరావు మాట్లాడుతూ నక్కపల్లి ప్రాంతంలో 1270.80 ఏకరాలలలో బల్క్ డ్రగ్ పార్కు స్థాపనకు భూసేకరణ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సంధర్భంగా ప్రజాభి సేకరణ నిర్వహించడం జరిగిందన్నారు. భారీ ఔషద పరిశ్రమ పంగా ప్రపంచంలో మూడవ స్థానంలో విలువ పరంగా 14వ స్థానంలో ఉందని భారత ప్రభుత్వంలోని రసాయన మరియు ఎరువుల మంత్రిత్వ శాఖకు చెందిన ఔషద విభాగం మార్చి 2020 లో బల్క్ డ్రగ్ పార్కులు ప్రోత్సాహిక పధకం మార్గదర్శనాలను విడుదల చేసిందరని సామూహిక మౌలిక వసతుల అభివృద్ధికి ఈ పధకం క్రింద నిధులు ఒకసారి నిధులు మంజూరు చేయబడతాయని దేశవ్యాప్తంగా మూడు బల్క్ పార్కులు ఈ పధకం క్రింద ఎంపిక చేయబడ్డాయని వాటిలో నక్కపల్లి ఇండస్ట్రీయల్ ఏరియా ఒక్కటిగా ఎంపిక చేయడం జరిగందన్నారు. నక్కపల్లి సమీపంలో ప్రతిపాదిత బల్క్ డ్రగ్ పార్కును అభివృద్ధి చేయడానికి నిర్వహణలో భాగస్వామ్యం కావడానికి ఆంధ్రప్రదేశ్ బల్క్ డ్రగ్ ఇన్ఫ్రాస్ట్రచర్ కార్పోరేషన్ లిమిటెడ్ రాష్ట్రస్థాయి అమలు సంస్థగా నియమించడం జరిగిందన్నారు. 1257.75 కోట్ల రూపాయిలతో ప్రాజెక్ట్ వ్యయం అవుతుందన్నారు, ఈమేరకు ప్రజాభిప్రాయ సేకరణనిర్వహిస్తున్నట్లుటా తెలిపారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా రాజయ్యపేట, పెదతీనార్ల, గుడివాడ గ్రామాలకు చెందిన రైతులు మత్యకారులు, వైకాపా నాయకులు వీసం రామకృష్ణ, వీసం నానాజీ, శీరం నర్సింహమూర్తి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడేటి శంకర్, సిపిఎం, సిపీఐ నాయకులు లోకనాధం పెద్ద ఎత్తున ఈ ప్రాంతం బల్క్ డ్రగ్ నిర్వహించవద్దని పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. కట్టదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినప్పటికి ఆందోళన కారులు బైఠాయించారు

**కంపెనీలు వల్ల ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదు**

**– మాజీ ఎమ్మెల్యే కంబాల**

ఈ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న కంపెనీల వల్ల ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని మాజీ ఎమ్మెల్యే పాయకరావుపేట నియోజకవర్గం వైసీసి సమన్వయ కర్త కంబాల జోగులు తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు స్పష్టం చేసారని అన్నారు . కంపెనీలు వల్ల యాజమాన్యాలు లబ్దిపొందుతున్నట్లు అన్నారు. బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటును వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.

**బల్క్ డ్రగ్ పార్కు విదేశాల్లో నిషేదించారు**

విదేశాల్లో నిషేదించి కాకినాడ జిల్లా ప్రజులు అడ్డుకున్న బల్క్ డ్రగ్ పార్క్ న్ను నక్కపల్లిలో ఏర్పాటు చేయడం ఎంత వరకు సమంజపం అని సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు ఆర్ రాము అన్నారు. ప్రజలకు పర్యావరణానికి హాని కలిగించే ఇటువంటి వాటిని ఇక్కడ ఏర్పాటు చేయవద్దన్నారు. అభివృద్ధికి ఆటంకం కల్పించడం లేదన్నారు. మంచి పరిశ్రములు ఏర్పాటు చేస్తే తాము స్వాగస్తీమన్నారు.

ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమల వల్ల మత్యకారులకు, రైతులకు అన్యాయం జరగకూడదన్నారు. ఈ ప్రాంతంలో ఉన్నత విద్యావంతులు ఉపాధి లేక ఉన్నారని వారందరిని ఈ పరిశ్రమల ద్వారా ఉపాధి కల్పించేందుకు టిడిపి చర్యలు తీసుకుంటుందన్నారు.

# ప్రజలకు అందిస్తున్న సేవలు నిర్ణీత సమయంలోగా అందజేయాలి

**రెవెన్యూ శాఖ సమీక్షలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్ట్ 6, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవలు, సర్వీసులు నిర్ణీత గడువులోగా అందించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. సోమవారం పిజిఆర్ఎస్ కు వచ్చే అర్జీలను మంగళవారం తప్పక క్షేత్రస్థాయి పరిశీలన చేసి దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడాలని ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో పి.జీ.ఆర్.ఎస్ అర్జీలు, అందరికీ ఇండ్లు, భూముల క్రమబద్ధీకరణ, భూ సర్వే, కోర్టు కేసులు, అన్నదాత సుఖీభవ, రేషన్ పంపిణీ, మ్యుటేషన్లు, ఎపి సేవా సర్వీసులు, నీటితీరువా వసూళ్లు, ఇంటి స్థల దరఖాస్తుల పరిశీలన, తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి తో కలిసి రెవిన్యూ అధికారులతో జిల్లా కలెక్టరు సమీక్షా సమావేశం నిర్వహించారు. వివాదం లేని ఆక్రమిత ప్రభుత్వ భూములలో ఇంటి నిర్మాణం చేసి క్రమబద్ధీకరణతో కొరకు దరఖాస్తు చేసిన లబ్ధిదారులకు వివరాలను పరిశీలించి వెంటనే క్లోజ్ చేయాలని ఆదేశించారు. అన్నదాత సుఖీభవ కోసం ఇంకా ఏమైనా దరఖాస్తులు పెండింగ్ గా ఉంటే దానికి గల కారణం పరిశీలించి ఆధార్ సీడింగ్ వంటి కార్యక్రమాలను పూర్తి చేసి రైతులకు డబ్బులు పడేవిధంగా సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. రేషను షాపుల ద్వారా సరుకుల పంపిణీ కార్యక్రమం సక్రమంగా అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. దివ్యాంగులు, వృద్ధులకు వారి ఇంటివద్దనే సరుకులు డీలర్లు అందించాలని, వారికి పంపిణీ శతశాతం పూర్తిచేయాలన్నారు. నీటి తీరువా వసూళ్లు ఆగస్టు నాటికి పూర్తిచేయాలని అన్నారు. ఎ.పి.సేవా సర్వీసులు, మ్యుటేషన్లు, సర్వే తదితర అంశాలకు సంబంధించిన పెండింగు పనులను వెంటనే పూర్తిచేయాలని, నిర్ణీత కాలంలో సర్వీసులను ప్రజలకు అందించాలని తెలిపారు. భూ సర్వే పూర్తయిన గ్రామాల్లో కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను ఆగస్టు 15 నుంచి పంపిణీకి అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. అదేవిధంగా ఆగస్టు 25 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీకి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.భూ సర్వే విభాగం అధికారులు లక్ష్యానికి అనుకూలం అనుకూలంగా పేర్కొన్న అన్ని గ్రామాల్లో గ్రామ బౌండరీ ఫిక్సేషన్ పనులు ప్రారంభించాలని పేర్కొన్నారు. తదుపరి సమావేశం నాటికి అన్ని రకాల రెవెన్యూ సేవలను లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# దేశ ఫైనాన్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎంపీ సీఎం రమేష్





**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** దేశ రాజధానిలో అనేక కమిటీలలో సభ్యుడిగా ఉంటూ అనకాపల్లి పార్లమెంట్ స్థాయిని పెంపొందిస్తున్న ఎంపీ సీఎం రమేష్ ఫైనాన్స్ కమిటీ సమావేశంలో బుధవారం పాల్గొన్నారు.ఢిల్లీ కేంద్రంగా పార్లమెంట్ హౌస్‌లో జరిగిన ఆర్థిక వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సమావేశం లో ఫైనాన్స్ కమిటీ సభ్యులు అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ పాల్గొనిదేశ ఆర్థిక పరిపాలనను బలోపేతం చేయడం లక్ష్యంగా జరిగిన ఈ సమావేశంలో అనేక కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.ప్రధానంగా డిజిటల్ ఆర్థిక వ్యవస్థలు గురించి మరియు నేషనల్ స్టాటస్టికల్ కమిషన్ పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారని ఎంపీ కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి.

(మొదటి పేజీ తరువాయి)

# నిఘా నిద్రపోతోంది!



అక్రమాలు జరుగుతున్నా ఆశించిన స్థాయిలో దాడులు జరగక పోవడం ఇందుకు నిదర్శనం. జిల్లాలో 27 మండలాలు, నెల్లిమర్ల నగర పంచాయతీ, బొబ్బిలి మున్సిపాలిటీ విజయనగరం నగరపాలక సంస్థ ఉండగా వీటి పరిధి లో 5,71,802 రేషన్ కార్డుదారులు ఉండగా వీరికి నెలనెలా సుమారు 9053మెట్రిక్ బియ్యం సరఫరా జరుగుతుంది. కార్డుకు అరకేజీ చొప్పున పంచదార సరఫరా జరుగుతుంది. బియ్యంలో దాదాపుగా 30శాతం అంటే సుమారు 2700 మెట్రిక్ టన్నుల బియ్యం పక్కదారి పడుతున్నాయని విమర్శలు ఉన్నాయి. పంచదార పంపిణీలో కూడా అక్రమాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా జరుగుతున్న సరుకులు లబ్ధిదారులకు సకాలంలో సక్రమంగా అందేటట్లు చూసేందుకు ప్రభుత్వం పక్కా నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసింది. మండల స్థాయిలో పర్యవేక్షణకు పౌర సరఫరాలకు రెండు మండలాలకు ఒకరు చొప్పున డిప్యూటీ తహసిల్దార్లను నియమించింది. రేషన్ దుకాణాలను వీరు ఎప్పటికప్పుడు తనిఖీ చేసి అక్రమాలను నివారించాల్సిన బాధ్యత ఉంది. అంతేకాకుండా సరుకులు అక్రమంగా తరలకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు, తహశీల్దార్లు కూడా తనిఖీలు చేసి అక్రమాలు జరగకుండా చూడాలి. డివిజన్ స్థాయిలో సహాయ సరఫరాల అధికారులు, జిల్లా పౌరసరఫరాల అధికారి కూడా పర్యవేక్షించాలి. వీరుతో పాటు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు కూడా ఎప్పటికప్పుడు పరువు సరఫరాలపై నిఘా పెట్టాలి. కానీ అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదనే విమర్శలు ఉన్నాయి. ఆర్ ఐలు, సి ఎస్ డి టి లు, తహశీల్దార్లు, ఇతర అధికారు లు రేషన్ డిపోలకు వెళ్లి తనిఖీ చేసింది తక్కువే. వెళ్లినా నామమాత్రపు తనిఖీలే చేస్తున్నారని, డీలర్లకు అధికారులకు సంబంధాలు ఇందు కు కారణమన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో డీలర్లు పట్టుబడినా కేసులు పెట్టకుండా తప్పిస్తున్నారని ఎక్కడకక్కడ ఆరోపణలు ఉన్నాయి. రేషన్ బియ్యం నిల్వలు, అక్రమ రవాణాపై ఫిర్యాదు లు అందితే తప్పా తనిఖీలు చేసే పరిస్థితి జిల్లాలో లేదంటే అతిశయోక్తి కాదు. జిల్లాలో గత ఏడాదికాలంగా నమోదైన 6ఎ, ఇతర కేసులు ఇందుకు నిదర్శనం.

అధికారులు పట్టించుకో పోవడానికి, కేసులు నమోదు చేయకుండా ఉండడానికి జిల్లాలో అక్రమాలు జరగలేదనుకుంటే పొరపాటే. కోటా బియ్యం సరఫరాలో అడుగడుగునా అక్రమా లు జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. లబ్ధిదారులు మొదలుకొని అనేక మంది భాగస్వాములు కావడం విశేషం. ఎఫ్ సి ఐ గోడౌన్ లు నుంచి ఎం. ఎల్. ఎస్ కేంద్రాలకు, అక్కడ నుంచి రేషన్ డిపోలకు సరుకులు వెళుతున్నాయి. డీలర్లు వాటిని లబ్ధిదారులకు అందిస్తున్నారు. ఈ క్రమంలో మండల స్థాయి గోడౌన్ ల్లో బియ్యం అక్రమాలు జరుగుతున్నట్లు ఆరోప ణలు ఆరోపణలు ఉన్నాయి. 50 కేజీల 580 గ్రాముల బియ్యం బస్తా తూకం వేసి సరఫరా చేయాల్సి ఉండగా అక్కడ అధికారులు నేరుగా వాహనాల్లో వేసి పంపిస్తున్నారని డీలర్లు చెబుతున్నారు. చీపురుపల్లి మండల స్థాయి నిల్వ గోడౌన్ నుంచి బస్తా కు రెండు మూడు కేజీలు తరుగు వచ్చిందని గత నెలలో మెరకముడుదాం మండలానికి సంబంధించిన డీలర్లు గగ్గోలు పెట్టారు. విజయనగరం గోదాముల నుంచి కూడా తక్కువ బియ్యం తరుగు వస్తున్నా యని డీలర్లు లబోదిబోమంటున్నారు. జిల్లాలో అన్ని మండల స్థాయి నిల్వ గోడౌన్ ల్లో ఇదే పరిస్థితి ఉందని డీలర్ లు చెబుతున్నారు. ఇక డీలర్లు కూడా అక్రమా లకు పాల్పడుతున్నారు . తూకంలో తేడా చేసి లబ్ధిదారులకు తగ్గించి మిగులు బియ్యం అమ్ముకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొంతమంది లబ్ధిదారులు నుంచి బియ్యం కొనుగోలు చేసి వాటిని బయట మార్కెట్లో అనుకుంటున్నారు. తినడానికి ఇచ్చిన బియ్యాన్ని లబ్ధిదారులు కూడా అమ్ముకోవడం అక్రమాలకు అవకాశం కల్పిస్తుంది. ఈ విధంగా ఏం ఎల్ ఎస్ పాయింట్లు, రేషన్ ఫ్యాషన్ డిపోలు, లబ్ధిదారుల నుంచి కొందరు వ్యాపారులు కొనుగోలు చేసి రైస్ మిల్లర్లకు, పెద్ద వ్యాపారులకు అమ్మడంతో అక్రమ వ్యాపారం మూడుపువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది.




# తీర ప్రాంత రక్షణకు పటిష్ట చర్యలు

**కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్**



**విజయనగరం ఆగస్ట్ 6 , మేజర్ న్యూస్:** తీరప్రాంత రక్షణకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆదేశించారు. తీరప్రాంత భద్రత పై బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో భద్రతా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశం లో తీరప్రాంత భద్రతా కమిటీ పలు ప్రతిపాదనలు చేసింది. విజయనగరం జిల్లాలో 29 కి మీ తీరప్రాంతం ఉందని, దానికోసం రహదారి ఏర్పాటు, భద్రతా సిబ్బంది గస్తీ చేయుటకు తీరానికి ఒకటి చొప్పున వాచ్ టవర్, సముద్రం వెంబడి గస్తీ కోసం రెండు వాహనాలు, 16 సీ సి కెమెరాలు ఏర్పాటుకు కమిటీ ప్రతిపాదించింది. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ బీచ్ కారిడార్ పనులలో భాగంగా మన తీరం వెంబడి 29 కి మీ రహదారి కోసం ప్రతిపాదిస్తామనీ చెప్పారు. తీర ప్రాంత గస్తీ కోసం రెండు వాహనాలు ఒక్కో తీరప్రాంతానికి ఒక వాచ్ టవర్ ను సి ఎస్ ఆర్ నిధుల నుండి సమకూరుస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా సి సి కెమెరాలను కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. తీరంలో ఉన్న మత్స్యకారులు తప్పనిసరిగా వారికి మంజూరుచేసిన బయోమెట్రిక్ గుర్తింపు కార్డులు ధరించాలని, లేని పక్షంలో మెరైన్ పోలీసులు చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. మత్స్యశాఖ శాఖ అధికారులు సమావేశాలు నిర్వహించినప్పుడు తప్పకుండా లైన్ డిపార్ట్మెంట్ వారికి సమాచారం ఇవ్వాలని అన్నారు. మెరైన్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో విజయనగరం పట్టణం లో ఉన్న ప్రముఖ ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాల సహకారం తో మెడికల్ క్యాంపులు ఏర్పాటుచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సూపరెంటెండెంట్ తీర భద్రత విభాగం విశాఖపట్నం ఏమ్ శ్రీనివాసరావు డి ఎస్ పి, తూర్పు తీర నావికాదళ లెఫ్టనెంట్ కమాండర్ స్వప్నిల్ చౌహాన్, సీనియర్ ఇంటెలిజెంట్ ఆఫీసర్ వరప్రసాద్ అట్టాడ, ఇంటెలిజెన్స్ బ్యూరో ఆఫీసర్ వెంకటేష్ నాయుడు, మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయ కృష్ణ, కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి వి జి రాజు పాల్గొన్నారు.

# లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించేలా చర్యలు




**పూసపాటి రేగ, ఆగస్టు 6, మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న తీరు ప్రాంత మత్స్యకార గ్రామాలను విద్యుత్ శాఖ దేవుడు సిబ్బందితో కలిసి బుధవారం పరిశీలించారు. కొన్ని సంవత్సరాలుగా సముద్ర తీర ప్రాంతాల్లో ఉన్న విద్యుత్ స్తంభాలతో పాటు కేసరాలు కండక్టర్లు, తీగలు సముద్రపు ఉప్పెనకు తుప్పు పట్టడంతో సమస్యతోపాటు, మత్స్యకార గ్రామాలకు విద్యుత్ సంస్థ తరచూ బాధిస్తోంది. పలు మండల సర్వసభ్య సమావేశాల్లో కూడా ప్రజాప్రతినిధులు ప్రస్తావిస్తుండడంతో సమస్యను పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ చర్యలు చేపట్టింది. అందులో భాగంగా విద్యుత్ శాఖ ఏయి దేవుడు సిబ్బందితో కలిసి కొల్లాయివలస పంచాయతీ శివారు మత్స్యకార గ్రామమైన పులిగడ్డ గ్రామాన్ని పరిశీలించి విచిత్ర లైన్లో లోపాలను గుర్తించారు సమస్యను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా గ్రామ పెద్దలకు హామీ ఇవ్వడంతో మత్స్యకార గ్రామాలకు చెందినవారు హర్షతి రేఖాలను వ్యక్తం చేశారు.

# మహిళ పోలీసులతో శాంతిభద్రతల పర్యవేక్షణ సులభతరం

**భోగాపురం రూరల్ సీఐ రామకృష్ణ**



**నెల్లిమర్ల, ఆగస్టు 6, మేజర్ న్యూస్:** మహిళ పోలీసు వ్యవస్థ వచ్చిన తరువాత శాంతిభద్రతల పరిరక్షణ సులభతరమైందని భోగాపురం రూరల్ సిఐ జి రామకృష్ణ సూచించారు. నెల్లిమర్ల మున్సిపాలిటీ, మండలానికి చెందిన 21 మంది మహిళా పోలీసులకు తాజాగా బదిలీ అయ్యింది. బదిలీ అయిన వారిని స్థానిక ప్రయివేటు ఫంక్షన్ హాల్లో సిఐ రామకృష్ణ, నెల్లిమర్ల ఎస్ఐ బి గణేష్ బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఉద్యోగులు సేవలతో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. సచివాలయాల ద్వారా మహిళా పోలీసు వ్యవస్థ వచ్చిన తరువాత అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వెయ్యడంలో ఎంఎస్పీల పాత్ర ఎంతయినా ఉందని కొనియాడారు. కొత్తగా బదిలీపై వెళ్లే సచివాలయాల్లో మంచి సేవలందించాలని సిఐ సూచించారు. కార్యక్రమంలో పూసపాటిరేగ ఎస్ఐ దుర్గాప్రసాద్, ఏఎస్సైలు సతీష్, మూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

# బిడ్డకు పాలు ఇవ్వడం తల్లికి శ్రేయస్కరం



**మెరకముడిదాం, ఆగస్టు 6, మేజర్ న్యూస్:** బిడ్డకు పాలివ్వడం తల్లికి శ్రేయస్కరమని, బ్రెస్ట్ క్యాన్సర్ వంటి ప్రాణాంతకమైన వ్యాధుల బారి నుండి బిడ్డకు పాలిచ్చే తల్లి పడొచ్చునని స్త్రీ సంక్షేమ శాఖ పర్యవేక్షకురాలు టి.శ్రీదేవి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన మెరకముడిదాం సచివాలయ ప్రాంగణంలో ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలును శ్రీదేవి ఆద్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. తల్లిపాలు ఆవశ్యకతను తెలుపుతూ గ్రామ పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులు, కుటుంబ సభ్యులు, గర్భిణీలు, కిషోర్ బాలికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పర్యవేక్షకురాలు టి.శ్రీదేవి మాట్లాడుతూ తల్లి పాలుకు మద్దతు నిచ్చి స్థిరమైన వ్యవస్థను ఏర్పాటు చేసి, తల్లి పాలు బిడ్డకు ఇచ్చే సంస్కృతిని ప్రతీ ఒక్కరూ ప్రోత్సహించాలని అన్నారు. తల్లి పాలు బిడ్డకి అమృతం వంటివని బిడ్డ పుట్టిన గంట లోపే తల్లి పాలు బిడ్డకు ఇవ్వాలన్నారు. బిడ్డకు ఆరు నెలల వరకు తల్లి పాలు ఇవ్వడమే శ్రేయస్సుకరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం .ఎస్ .కె సాధన అంగన్వాడీ కార్యకర్తలు గౌరీ, గాయత్రి, అప్పల రాము, వరలక్ష్మి , ఏ ఎన్ ఎం కే కోటేశ్వరమ్మ , ఆశ కార్యకర్తలు సూర్య, లలిత, కుమారిలు పాల్గొనగా లబ్దిదారులు కలిసి ర్యాలీ నిర్వహించారు.

# ప్రజా గాయకుడు గద్దర్ వర్ధంతి

**చీపురుపల్లి, ఆగస్టు 6, మేజర్ న్యూస్:** కవి, ప్రజా గాయకుడు గద్దర్ రెండవ వర్ధంతి మండలంలోని రావివలస గ్రామంలో సామాజిక న్యాయ ఉద్యమ వేదిక కన్వీనర్ గంటాన అప్పారావు స్వగృహం నందు బుధవారం నిర్వహించారు. తన ఆట, పాటలను గుర్తు చేసుకుంటు గద్దర్ చిత్రపటానికి గంటాన అప్పారావు, బీఎస్పీ నెల్లిమర్ల ఇన్చార్జి ఎరుకొండ వెంకటరావు, ఓరి రమేష్ బహుజన నాయకులు బోనెల కాముడు పూల మాలను వేసి జోహార్లు తెలుపుతూ నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా ఎరుకొండ వెంకట్రావు మాట్లాడుతూ గద్దర్ పుట్టిన ఊరు తూప్రాన్ గ్రామానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. గద్దర్ అవార్డు గ్రహీత గంటాన అప్పారావు మాట్లాడుతూ ప్రజా యుద్ధ నౌక గద్దరన్న బడుగ బలహీనవర్గాల గుండెల్లో చిరస్థాయిగా మిగిలి ఉంటారని కొనియాడారు.






## నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు

**మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు**



**పలాస, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని,పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీకు సరఫరా అవుతున్న పైపులైన్ మరమత్తులకు గురికావడంతో మంచినీరు సరఫరాకు అంతరాయం కలిగిందని మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు తెలిపారు.పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో త్రాగునీరుకు సంబంధించి పైపులైను పద్మనాభపురం వద్ద జరుగుతున్న మరమ్మత్తు పనులను బుధవారం ఆయన పరిశీలించారు.త్వరితగతిన పనులు చేపట్టి నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఆయనతో పాటు మున్సిపల్ కమిషనర్ ఎన్ రామారావు, డిఇ కనకరాజు, ఎఇ కిరణ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత హోంగార్డుకు వన్ డే కంట్రిబ్యూషన్ ఆర్థిక సాయం

**జిల్లా ఎస్పీ చేతుల మీదుగా**

**రూ. 4.08 లక్షల నగదు చెక్కు అందజేత**



**శ్రీకాకుళం, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** జిల్లాలో గత నెలలో ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డు బి.సూర్యనారాయణకు జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి వన్ డే కంట్రిబ్యూషన్ ఆర్థిక సాయం అందించారు.విధి నిర్వహణలో ఉండి ఉద్యోగ విరమణ పొందిన, మరణించిన హోంగార్డులకు సహచర హోంగార్డులందరూ ఐక్యమత్యభావంతో తన తోటి హోంగార్డు కుటుంబానికి సహాయపడాలని వారి యొక్క ఒక్కరోజు గౌరవ వేతనాన్ని సమకూర్చి అందజేయడం జరుగుతుంది. ఈ క్రమంలో ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత హోంగార్డు బి.సూర్య నారాయణకు హోంగార్డులందరూ సమకూర్చిన ఒక్కరోజు గౌరవ వేతనం సుమారు 4 లక్షల 8 వేల రూపాయల నగదు చెక్కును జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇచ్చిన నగదును కుటుంబ అవసరాలు,పిల్లల,కుటుంబ అభివృద్ధికి వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు.జిల్లా హోంగార్డులు తమ గౌరవ వేతనం లో ఒక రోజు వేతనాన్ని ఇలా సహచర హోంగార్డు కుటుంబాలకు అందజేయడం అభినందనీయమని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సి.హెచ్.గోపి నాథ్,రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆర్.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## 12న నరసన్నపేటలో మెగా జాబ్ మేళా

**జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**నరసన్నపేట, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** ఈ నెల 12న నరసన్నపేట లో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నరసన్నపేట పద్మావతి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఆగస్టు 12న (మంగళ వారం) ఉదయం 9 గంటల నుండి జాబ్ మేళా నిర్వహిస్తామన్నారు. ఈ మేళాలో డెక్కన్ ఫైన్ కెమికల్స్, యాక్సిస్ బ్యాంక్ , హెచ్డిఎఫ్సి బ్యాంక్, టీం లీజు, డిక్సన్ టీవీ, తోషిబా, మొదలగు 11 ప్రైవేట్ కంపెనీలు పాల్గొని 500 ఖాళీలకు నియామకాలు చేపట్టనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, చదివిన 18 నుండి 30 ఏళ్ల మధ్య వయసున్న నిరుద్యోగ యువతి యువకులు అర్హులని కలెక్టర్ తెలిపారు. ఈ ఇంటర్వ్యూ లో ఎంపికైన వారికి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, హైదరాబాద్, శ్రీ సిటీ నందు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని, రిఫరెన్స్ నంబర్, రెజ్యూమే, ఆధార్, విద్యార్హతల ఒరిజినల్స్, జెరాక్స్ కాపీలు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో కలిసి ఉదయం 9 గంటలకు మేళా ప్రాంగణానికి రావాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయికుమార్ తెలిపారు. మరిన్ని వివరాలకు 9949900672 లేదా 63010 46329 నంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు.

## పండగ కదా.. పరవాలేదు..

**- రోడ్ల అక్రమణపై పంచాయతీ ఉదాసీనత.**



**నరసన్నపేట, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలోని జాతీయ రహదారి కళాశాల రహదారిలలో ఆక్రమణలపై గ్రామపంచాయతీ అధికారులు, పాలకవర్గ ప్రతినిధులు ఉదాసీనత వైఖరి పట్ల పట్టణ ప్రజలు విస్తు పోతున్నారు. రోడ్లపై చిన్నచిన్న వ్యాపారాలు చేసుకున్న వారిపై చర్యలు తీసుకునే గ్రామ పంచాయితీ, నేడు రోడ్లను సగం వరకు ఆక్రమించుకున్న ఎటువంటి చర్యలు చేపట్టడం లేని స్థితిని చూసి ప్రజలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. అనధికార మౌఖిక అనుమతులతో గ్రామపంచాయతీ తన వంతు సహకారం అందిస్తుందని అంటున్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి పల్లిపేట జంక్షన్ గతంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు వృధా ప్రయత్నం గానే మిగిలిపోయింది. మళ్లీ రోడ్ ఆక్రమణలు యధాస్థితికి చేరుకున్నాయి. ప్రధాన రహదారి ఇరువైపులా డ్రైనేజీ ని కప్పేశారు. డ్రైనేజ్ పై షాపులు వెలసాయి. దీనికి గ్రామపంచాయతీ సంపూర్ణ సహకారం అందిస్తుంది. పండగ వరకు వేచి చూద్దాం. సంక్రాంతి అనుకుంటున్నారేమో.. కాదు.. అదే శ్రావణ శుక్రవారం, రాఖీ పండగ అయిపోయాక చర్యలు చేపడతారేమో చూద్దాం... అని ప్రజలు అనుకుంటున్నారు..

## పోలీస్ స్టేషన్ ఎదుట శోభనాపురం గ్రామస్తులు ఆందోళన...

**- గెల్లంకి వెంకటరమణకు చిదక బాదిన యస్ ఐ ?**

**- నామీద ఎందుకు కేసు పెట్టారని ప్రశ్నించిందుకు బాదుడు.**



**కొత్తూరు, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** కొత్తూరు పోలీస్ స్టేషన్ ఎదుట మండలం లోని శోభనాపురం గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండలం లోని శోభనాపురం గ్రామానికి చెందిన గెల్లంకి వెంకట రమణ అనే వ్యక్తి తన పై దాడి చేశారని బైరి సుధ పోలీసులకు పిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు 41 నోటీస్ వెంకటరమణ కు జారీ చేశారు. దీనిపై వెంకటరమణ స్టేషన్ కు వెళ్లి తన పై కేసు పెట్టడం ఏమిటని, మదనాపురం క్వారీ పేలుళ్ళు వల్ల గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నామని,అనధికార పేలుళ్ళు పై చర్యలు తీసుకోకుండా తనపై కేసు పెట్టడం ఏమిటని యస్ ఐ అహమ్మద్ అమీర్ అలీ ప్రశ్నించినట్లు సమాచారం. ఇద్దరి మధ్య వాదోప వాదాలు జరిగినట్లు బాధితుని బంధువులు చెబుతున్నారు. అయితే వెంకటరమణ ను యస్ ఐ పోలీస్ స్టైయిల్ చిదక బాదారు. ప్రస్తుతం వెంకటరమణ నడవలేని పరిస్థితిలో ఉండడం తో చికిత్స కోసం శ్రీకాకుళం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. రెండు పిరుదులు నల్లగా కంది పోయినట్లు యస్ ఐ తన దాష్టికం చూపించారని బంధువులు తెలియజేస్తున్నారు. ఈ సంఘటనపై శోభనాపురం గ్రామస్తులు బంధువులు బుధవారం పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు.ఈ సంఘటన మండల కేంద్రమైన కొత్తూరు లో తీవ్ర సంచలనం రికెత్తించింది. ఈ విషయం పై కొత్తూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ చింతాడ ప్రసాదరావు వద్ద ప్రస్తావించగా సంఘటన పై పోలీస్ ఉన్నతాది కారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. యస్ ఐ అహమ్మద్ అమీర్ అలీ వద్ద ప్రస్తావించగా తాను కొట్టలేదని సమాధానం ఇచ్చారు.

## మూలపేట పోర్టు పునరావాస కమిటీ సమీక్ష

**శ్రీకాకుళం, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** మూలపేట పోర్టు నిర్మాణానికి సంబంధించి పునరావాస అంశాలపై జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ సమీక్ష సమావేశం బుధవారం జరిగింది. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఈ సమావేశంలో టెక్కలి ఆర్డీఓ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో పునరావాస గ్రామాల నిర్మాణం, స్థలాల కేటాయింపు, మౌలిక వసతులు, గృహ నిర్మాణాలు, తాగునీటి సరఫరా వంటి అంశాలపై చర్చించారు. తాగునీటి సరఫరా, రహదారి అనుసంధానం, పునరావాస ప్రక్రియ, విశేష గ్రామాల పరిధిలోని ఖాళీ స్థలాల వినియోగంపై అధికారులు చర్చించారు. పోర్టు రహదారికి సంబంధించిన న్యాయపరమైన అంశాలు, రైల్వే మార్గంలో చేయాల్సిన సాంకేతిక మార్పులపై సమీక్షించారు. ఇతర శాఖల



సమన్వయంతో జరుగుతున్న పనుల వివరాలను అధికారులు కమిటీకి సమర్పించారు. ఈ సమావేశంలో డీఆర్డీపీ ప్రాజెక్టు అధికారి కిరణ్ కుమార్, పంచాయతీరాజ్, నీటిపారుదల, రోడ్లు-భవనాల శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పీఎఫ్ బకాయిల కోసం ఆందోళన వద్దు

- జూట్ మిల్లు సమస్యకు త్వరితగతిన పరిష్కారం
- యాజమాన్య, కార్మిక సంఘాల ప్రతినిధులతో గంటా



**విశాఖపట్నం, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** చిట్టివలస జూట్ మిల్లు కార్మికుల పీఎఫ్ బకాయిలు విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఎం.వి.పి. కాలనీలోని నివాసంలో యాజమాన్య, కార్మిక సంఘ ప్రతినిధులు, అధికారులతో బుధవారం ఆయన సమావేశమయ్యారు. సీనియారిటీని అనుసరించి పెన్షన్ వస్తుందన్నారు. ఫిక్స్ డ్ డిపాజిట్లు, ఇతర బకాయిలు చెల్లించడానికి యాజమాన్యం సిద్ధంగా ఉందని జూట్ మిల్లు యాజమాన్యం తరపున బజోరియా ఎమ్మెల్యేకు తెలియజేశారు. మిల్లు భూముల విలువతో పోల్చుకుంటే కార్మికులకు చెల్లించాల్సింది తక్కువని ఆయన చెప్పారు. బకాయిల మొత్తాన్ని లెక్క గట్టి దానికి రెండు రెట్లు విలువైన భూమిని హామీగా ఉంచుకుని.. మిగతా భూమిని అటాచ్ మెంట్ నుంచి తప్పించాలని కోరారు. భూమిని అమ్మితే తప్ప బకాయిలు తీర్చలేనని, తన ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలన్నారు. ఈ ప్రతిపాదనపై కార్మికులతో చర్చించి శనివారానికి తమ అభిప్రాయాలను చెబుతామని ఎమ్మెల్యేకు కార్మిక సంఘాల ప్రతినిధులు తెలియజేశారు. పీఎఫ్ అంశంపై రీజనల్ పీఎఫ్ కమిషనర్ అవినాష్ కుమార్ మాట్లాడుతూ బకాయిలకు మించిన డబ్బు ఖాతాలో ఉందని స్పష్టతనిచ్చారు. సమావేశంలో జాయింట్ లేబర్ కమిషనర్ రామారావు, యాజమాన్యం తరపున బజోరియా, లలిత్, రామ్ కుమార్, కార్మిక సంఘాల తరపున ఏఐటీయూసీ నుంచి పడాల రమణ, రామ పైడి, టీఎన్ టీయూసీ నుంచి నరవ రామారావు, గోడి అచ్చారావు, మద్దాల వెంకట గురుమూర్తి, కార్మిక కాంగ్రెస్ సంఘం తరపున మునకల ఆదినారాయణ, దల్లి అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ల్యాండ్ పూలింగ్ రైతులకు పట్టాలు



**ఆనందపురం, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** రామవరం పంచాయితీ , జీఎస్ అగ్రహారం లో పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆనందపురం మండలం రామవరం, పంచాయితీ జీఎస్ అగ్రహారంలలో లబ్ధిదారులకు ఎల్.పి.ఓ.సి.లను అందజేసే కార్యక్రమానికి బుధవారం గంటా శ్రీనివాసరావు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ప్రభుత్వ ఇళ్ల పట్టాల అవసరాలకు మండలంలో 2 వేల నుంచి 3 వేల ఎకరాలు సేకరించాల్సి ఉందన్నారు. భూమి అనేది భావోద్వేగంతో ముడిపడిన అంశమని, ఎంఐజీ హౌసింగ్ కోసం రామవరం, జీఎస్ అగ్రహారం రైతులందరూ ఏకతాటిపైకి వచ్చి ల్యాండ్ పూలింగ్ కోసం మొత్తం 230 ఎకరాల భూములివ్వడమనేది ప్రశంసనీయమన్నారు. వి.ఎం.ఆర్.డి.ఎ. లే అవుట్ వల్ల చుట్టు పక్కల భూముల ధరలు బాగా పెరుగుతాయని తెలిపారు. వైసీపీ హయంలో తంగుడిబిల్లిలో 700 ఎకరాల్లో తాగునీరు.. రోడ్లు.. కరెంట్.. హాస్పటల్.. డ్రైనేజ్.. వంటి కనీస మౌలిక వసతులు కల్పించకుండా, సెంటు భూముల్లో పిచ్చుక గూళ్ల లాంటి ఇళ్లు నిర్మించారని విమర్శించారు. విశాఖలో టీసీఎస్, కాగ్నిజెంట్, సత్వ వంటి అనేకా ఐటీ పరిశ్రమలు రానున్నాయని, తర్లువాడలో 200 ఎకరాల్లో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కానుందని వివరించారు. ఒక వైపు బీచ్, మరో వైపు నేషనల్ హైవే ఉన్నందున భీమిలి పరిసరాలు శరవేగంతో అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. ఎంవీపీ కాలనీ, సాగర్ నగర్ వంటి రెసిడెన్షియల్ శాటిలైట్ టౌన్ షిప్ లు మరిన్ని ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. నియోజకవర్గం పరిధిలోని 7 ఇనాం గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాల్సిన అవసరముందని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ మాట్లాడుతూ ఆక్రమణలో ఉన్న వారికి కూడా పరిహారం ఇచ్చేలా ప్రభుత్వానికి లేఖ రాశామన్నారు.ఈ కార్యక్రమంలో వి.ఎం.ఆర్.డి.ఎ. కమిషనర్ విశ్వనాథన్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్డీఓ కె. సంగీత్ మాధుర్, కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు పంచకర్ల నాగ సందీప్, సాకరి శ్రీనుబాబు రామవరం సర్పంచ్ ఎర్ర రాజు, కూటమి నాయకులు సుభాష్ చంద్రబోస్, కె. రామస్వామి నాయుడు, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, శ్రీకాంత్ రాజు, గంద్రెడ్డి సోమినాయుడు, పప్పల శ్రీకాంత్. బంటు చిన్న. షిణగం రామకృష్ణ. పాంద్రంగి అప్పలరాజు, శాఖారి శ్రీనివాస్, బలిరెడ్డి మల్లికార్జునరావు, కసిరెడ్డి దామోదరరావు, కాళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి పార్టీ విస్తృతస్థాయి

### సమావేశంలో పాల్గొన్న చిన్న శ్రీను



**భీమునిపట్నం, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** భీమిలి నియోజవర్గం జీవీఎంసీ 1,2,3,4 వార్డు వైయస్సార్సీపి పార్టీ విస్తృతస్థాయి సమావేశం “బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ” కార్యక్రమంలో విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన, వైఎస్ఆర్సీపీ విజయనగరం జిల్లా పార్టీ అధ్యక్షులు,భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పాల్గొన్నారు. ఈ సమావేశంలో చిన్న శ్రీను మాట్లాడుతూ మా నాయకుడు వైఎస్ జగన్ ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రజల తరఫున మేము పోరాడతాం, మిమ్మల్ని ప్రశ్నిస్తాం. మీరిచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ప్రజల్లోనికి వెళతాం. అధికారం చేపట్టి ఏడాది గడిచినా హామీలను అమలు చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్ కు తెరలేపారు. హామీలపై నిలదీసిన వారిని అక్రమ కేసులతో వేధిస్తున్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని విచ్చలవిడిగా చెలరేగిపోతున్నారు. మీరు బెదిరిస్తే బెదిరిపోవడానికి ఇక్కడ మేము సిద్ధంగా లేము. ప్రతిపక్షంగా ప్రజల తరఫున ,ప్రజల గొంతుకను వినిపిస్తూనే ఉంటాం అని తెలియజేశారు. జి. వి. ఏం సి. 4 వ వార్డు కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు మాట్లాడుతూ నాలుగు వార్డు నాయకులు అనుకున్న అంత మంది కార్యకర్తలను తీసుకురాలేదని, మండల ఎంపీపీ దంతులూరు వాసు రాజు ఏర్పాటు చేయడం నాకు బాధగా ఉంది అన్నారు. అందరూ కలిసికట్టుగా పని చేస్తేనే మరలా మన పార్టీ అధికారం రాగలదని తన ఆవేదన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అక్కరమాని పద్మావతి రామానాయుడు, దౌలపల్లి కొండబాబు , వార్డ్ ఇంచార్జీలు కరుణాకర్ రెడ్డి, మైలపల్లి షణ్ముఖరావు, వార్డ్ అధ్యక్షులు అల్లిపిల్లి నరసింగరావు , చిల్ల భాస్కర్ రెడ్డి, జగ్గుపిల్లి ప్రసాద్, పాల రమణ రెడ్డి, జిల్లా సెక్రటరీ జీరు వెంకట రెడ్డి, బీసీ సెల్ సెక్రెటరీ అక్కరమాని మంగరాజు, జిల్లా అధికార ప్రతినిధి బింగి హరికిరణ్ రెడ్డి , మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ ,వివిధ వార్డు అనుబంధ విభాగాలు నాయకులు వాసుపల్లి కొండబాబు , చిప్పాద వెంకటేష్ , గుండాస్ మధు నాయుడు, పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, కొండ్రు రామ సూరప్పుడు, మైలపల్లి లక్ష్మణరావు,ముక్కి కృష్ణ, రాంభక్త ప్రభాకర్ నాయుడు , శిల్ల వంశి రెడ్డి, బోర రామకృష్ణ , ఎరుసు అప్పలకొండ, వాసుపల్లి నల్ల బాబు, దూడ అచ్చారావు, మేరుగు చిన్నారావు,చెల్లూరి గౌరి నాయుడు, బోని శ్రీను, అనపర్తి సూర్యప్రకాష్, బోని సంజీవరావు,షేక్ బషీర్ ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్వతి నగర్‌లో సుపరిపాలనలో తొలి అడుగు

**- ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు**



**ఆరిలోవ, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 11వ వార్డు పార్వతినగర్ లో “సుపరిపాలన తొలి అడుగు” కార్యక్రమాన్ని వార్డు ఇంచార్జ్ రాగతి అచ్యుత్ రావు, వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు పాల్గొన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఒమ్మి సన్యాసి రావు , వెలగపూడి ప్రతాప్ రుద్ర, వార్డ్ అధ్యక్షులు ముగడ రాజారావుతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలనపై ప్రజల నుండి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు యాప్ ద్వారా నమోదు చేసి ఇంటింటికి కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమం లో వార్డు కార్యదర్శి పేపర్ నాయుడు, గాడి సత్యం, జిల్లా నాయకులు ఏడువాక సన్యాసిరావు, ఎం. అప్పారావు, పచ్చిపాల శ్రీను, లింగం సత్యనారాయణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోరాడ రామునాయుడు పెద్దకర్మలో చిన్న శ్రీను



**పద్మనాభం, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృత్యువుతో పోరాడి మృతి చెందిన పద్మనాభం మండల వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుని సోదరుడు కోరాడ రాము నాయుడు పెద్దకర్మను కుటుంబ సభ్యులు కోరాడ గ్రామంలో పెద్దఎత్తున నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బుధవారం భీమిలి నియోజకవర్గం కన్వీనర్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి రామునాయుడు ఆత్మకు శాంతి కలగాలని నివాళులర్పించారు.స్థానిక గ్రామాలైన కోరాడ,బి ఆర్ తాళ్లవలస,బొత్సపేట, అయినాడ,గెద్ద పేట గ్రామాల్లో మంచి సత్సంబంధాలు ఉండి వైయస్సార్ పార్టీకి పరోక్షంగా సేవలు అందించిన మంచి వ్యక్తిని కోల్పోయామని,ఆయన లేని లోటు భక్తి చేయలేమని ఈ సందర్భంగా చిన్న శ్రీను తెలిపారు.ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట మాజీ శాసనసభ్యులు కడుబండి శ్రీనివాసరావు, విశాఖ ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుంకరి గిరిబాబు, పద్మనాభం ఎంపీపీ కంటుబోతు రాంబాబు,ఆనందపురం మండల జడ్పిటిసి కోరాడ వెంకటరావు, ఎల్ కోట వైస్సార్సీపీ మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ, మండల వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రానికే ఆదర్శంగా ల్యాండ్ పూలింగ్

## రామవరం, జీవీఎస్ అగ్రహారం యాజమాన్య హక్కుల పట్టాల పంపిణీలో గంటా





**విశాఖపట్నం, ఆగస్టు 6, మేజర్ న్యూస్:** రాష్టానికే ఆదర్శంగా నిలిచేలా రామవరం, జీవీఎస్ అగ్రహారం గ్రామాల ల్యాండ్ పూలింగ్ చేశామని, భూమి స్వాధీనంలో ఉన్న రైతులు ఆనందించేలా యాజమాన్య హక్కు పట్టాలు అందిస్తున్నామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆనందపురం మండలం రామవరం, జీవీఎస్ అగ్రహారంలలో లబ్ధిదారులకు ఎల్.పి.ఓ.సి.లను అందజేసే కార్యక్రమానికి బుధవారం ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ప్రభుత్వ ఇళ్ల పట్టాల అవసరాలకు మండలంలో 2 వేల నుంచి 3 వేల ఎకరాలు సేకరించాల్సి ఉందన్నారు. భూమి అనేది భావోద్వేగంతో ముడిపడిన అంశమని, ఎంఐజీ హౌసింగ్ కోసం రామవరం, జీవీఎస్ అగ్రహారం రైతులందరూ ఏకతాటిపైకి వచ్చి ల్యాండ్ పూలింగ్ కోసం మొత్తం 230 ఎకరాల భూములివ్వడమనేది ప్రశంసనీయమన్నారు. వి.ఎం.ఆర్.డి.ఎ. లే అవుట్ వల్ల చుట్టు పక్కల భూముల ధరలు బాగా పెరుగుతాయని తెలిపారు. వైసీపీ హయంలో తంగుడిబిల్లిలో 700 ఎకరాల్లో తాగునీరు.. రోడ్లు.. కరెంట్.. హాస్పటల్.. డ్రైనేజ్.. వంటి కనీస మౌలిక వసతులు కల్పించకుండా, సెంటు భూముల్లో పిచ్చుక గూళ్ల లాంటి ఇళ్లు నిర్మించారని విమర్శించారు. విశాఖలో టీసీఎస్, కాగ్నిజెంట్, సత్వ వంటి అనేక ఐటీ పరిశ్రమలు రానున్నాయని, తర్లువాడలో 200 ఎకరాల్లో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కానుందని వివరించారు. ఒక వైపు బీచ్, మరో వైపు నేషనల్ హైవే ఉన్నందున భీమిలి పరిసరాలు శరవేగంతో అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. ఎంవీపీ కాలనీ, సాగర్ నగర్ వంటి రెసిడెన్షియల్ శాటిలైట్ టౌన్ షిప్ లు మరిన్ని ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. నియోజకవర్గం పరిధిలోని 7 ఇనాం గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాల్సిన అవసరముందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ మాట్లాడుతూ ఆక్రమణలో ఉన్న వారికి కూడా పరిహారం ఇచ్చేలా ప్రభుత్వానికి లేఖ రాశామన్నారు. కార్యక్రమంలో వి.ఎం.ఆర్.డి.ఎ. కమిషనర్ విశ్వనాథన్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్డీఓ కె. సంగీత్ మాథుర్, కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు పంచకర్ల నాగ సందీప్, రామవరం సర్పంచ్ ఎర్ర రాజు, కూటమి నాయకులు సుభాష్ చంద్రబోస్, కె. రామస్వామి నాయుడు, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, శ్రీకాంత్ రాజు, గంధ్రెడ్డి సోమినాయుడు, పాండ్రంగి అప్పలరాజు, శాఖారి శ్రీనివాస్, బలిరెడ్డి మల్లికార్జునరావు, కసిరెడ్డి దామోదరరావు, కాళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సమక్షంలో పలువురు వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. పాలవలస ఎంపీటీసీ రౌతు శ్యామల, ఉప సర్పంచ్ చందక ఎల్లారావు, వార్డు సభ్యురాలు నిమ్మల లక్ష్మీ, రౌతు వెంకట్రావు, కంచుబోయిన తమ్మినాయుడు, రౌతు పెద వెంకట్రావు, పేడా శంకర్రావు, మామిడి ఉదయ్ శంకర్, రౌతు రమణ, మదపాడ శ్రీను, ఈగల అప్పలనాయుడు, ముద్దాడ సన్యాసిరావు, కరకాన సత్తిబాబు, అలమండ రమణ తదితరులు టీడీపీ జెండా కప్పుకున్నారు.

# దివ్యాంగుల వనరుల కేంద్రానికి సౌండ్ సిస్టం వితరణ



**బాడంగి, ఆగస్టు 6, మేజర్ న్యూస్:** బాడంగి జడ్పీ పాఠశాలలో ఉన్న సెకండరీ దివ్యాంగుల వనరుల కేంద్రానికి బుధవారం బూసాయవలస గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర బోర్వెల్స్ ఓనర్ మచ్చెట్టి శ్రీను,అనూష దంపతులు 20 వేలు విలువగల సౌండ్ సిస్టం,2ఫ్యాన్లు వితరణ చేసారు ఈ సందర్భంగా ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు మాట్లాడుతూ వెంకటేశ్వర బోర్వెల్స్ వారు ప్రతీ ఏడాది దివ్యాంగులకు ఆర్థిక సాయం చేస్తూనే దివ్యాంగుల వనరుల కేంద్రానికి,పాఠశాల అవసరాల నిమిత్తం గతంలో కూడా 25చైర్స్,కలర్ ప్రింటర్ వితరణ చేశారని వీరిలా దాతలు పాఠశాల అభివృద్ధికి పాటుపడాలని కోరారు.దాతలను ప్రధానోపాధ్యాయులు దత్తి సత్యన్నారాయణ ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు ఈ కార్యక్రమంలోఉపాధ్యాయు లు యు.రామారావు,ఎం శ్రీనివాసరావు,ఇతర ఉపాధ్యాయులు,దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు.

# గో సంరక్షణ మన అందరి బాధ్యత



**బొబ్బిలి ఆగస్టు 6, మేజర్ న్యూస్:** గోవులను సంరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని బ్రహ్మ కుమారీ రాజేశ్వరి అక్కయ్య తెలిపారు. ఈ మేరకు స్థానిక శ్రీ వేణుగోపాల స్వామి గోశాల, దిబ్బగుడి వలస నందు బుధవారం గోపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్వరి అక్కయ్య , సెంటర్ ఇన్చార్జ్, ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరియ విశ్వవిద్యాలయం, బొబ్బిలి మాట్లాడుతూ గోవు మన జాతీయ జంతువు, గోసంపద, గో సంరక్షణ ప్రతి ఒక్కరూ చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గోవులకు రక్షాబంధన్ కట్టి గో సేవ నిర్వహించారు. రోడ్లపై సంచరించే గోవులను శ్రీ వేణుగోపాల స్వామి గోశాలకు అప్పగిస్తే సంరక్షిస్తామని గోశాల నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ఖజానా అధికారి పద్మనాభం పాల్గొని జండా వందనం చేశారు. అనంతరం భక్తులకు, గో సేవకులకు, గ్రామస్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రమణమ్మ, చంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా..ఉల్లాసంగా ఫ్రెషర్స్ డే



**బాడంగి, ఆగస్టు 6, మేజర్ న్యూస్:** బాడంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే కార్యక్రమం ఉత్సాహంగా ఉల్లాసంగాఎంతో వైభవంగా నిర్వహించారు . ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు జల్సాగా డ్యాన్సులు వివిధ సాంఘిక మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు కొత్తగా చేరిన విద్యార్థులకు స్నేహపూర్వక స్వాగతం తెలిపారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి మాట్లాడుతూ బాడంగి కళాశాలకు జిల్లాలోనే మంచి పేరు ఉందని కళాశాలలో ప్రభుత్వము అన్ని వసతులు సమకూర్చిందని కావునా విద్యార్థులంతా లక్ష్యాలను ఏర్పరచుకొని ఏకాగ్రతతో చదువును క్రమశిక్షణతో నేర్చుకున్నట్లయితే కళాశాలకు మరింత పేరు వస్తుందని 100% ఉత్తీర్ణతతో పాటు అంతకుమించి క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని విద్యార్థులంతా సోదరా భావంతో మెలగాలని కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని మీరంతా సద్వినియోగం చేసుకొని ఆ విజ్ఞానం పొందడానికి క్రమశిక్షణతోనే సాధ్యమని తద్వారా విద్యార్థులు అందరూ భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదిగి ఉన్నతమైన స్థానాల్లో ఉంటారని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు

# శ్రీ సాయి కృష్ణ స్వీట్స్ అండ్ బేకరీ షాప్ ప్రారంభం



**బాడంగి, ఆగస్టు 6, మేజర్ న్యూస్:** బాడంగి మెయిన్ రోడ్ లో బస్టాండ్ సెంటర్లో శ్రీ సాయి కృష్ణ స్వీట్స్ అండ్ బేకరీ పేరుతో నూతనంగా ఏర్పాటు చేసిన మిఠాయి మరియు బేకరీ షాప్ ను బుధవారం మాజీ ఎమ్మెల్యే,బుడా చైర్మన్ తెంటులక్ష్మునాయుడు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఈ ప్రాంతంలో ఇలాంటి మంచి స్వీట్స్ %ఒ% బేకరీ షాప్ అవసరం లోటు గానే ఉండేది. స్థానిక యువత స్ఫూర్తిదాయకంగా తీసుకొని ఇలాంటి వ్యాపారాలను ప్రారంభించడం అభినందనీయం," అని అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు తెంటు రవిబాబు, బాడంగి సర్పంచ్ కండి రమేష్, ఎంపీటీసీ దేవరపల్లి శ్రీనివాసరావు పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. షాప్ యాజమాని ఈదిబిల్లి ప్రదీప్ మాట్లాడుతూ, "తక్కువ ధరలో నాణ్యమైన స్వీట్లు, స్నాక్స్, కేకులు వినియోగదారులకు అందించడమే మా లక్ష్యం" అని తెలిపారు.

# యస్.ఆర్. డిజిటల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి ఆగస్టు 6, మేజర్ న్యూస్:** బొబ్బిలి మున్సిపాలిటి లో యస్.ఆర్. డిజిటల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం లోఎమ్మెల్యే ఆర్. వీ. ఎస్. కే. కే. రంగారావు (బేబీ నాయన మరియు మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ శ్రీ తెంటు లక్ష్మ నాయుడు బుధవారం పాల్గొనటం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆర్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం



**బాడంగి, ఆగస్టు 6, మేజర్ న్యూస్:** తల్లిపాలు శ్రేష్టమైనవి అని తల్లిపాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యమని రామచంద్రపురం సెక్టార్ సూపర్వైజర్ వై వి నాగమణి అన్నారు బుధవారం ఆమె ఆధ్వర్యంలో పిన్నవలస గ్రామంలో మెయిన్ మరియు మినీ అంగన్వాడీ కేంద్రాల్లో ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు లో భాగంగా తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టాలని అది వ్యాక్సిన్ లా పనిచేస్తుందని తల్లిపాలతోనే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఆమె అన్నారు ఈ సందర్భంగా తల్లిపాలపై అవగాహన కల్పిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు అంగన్వాడి వర్కర్స్ గర్భిణీలు బాలింతలు చిన్నారులు మరియు వారి తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## డీవార్మింగ్ డే కార్యక్రమానికి ఏర్పాట్లు

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కరరావు



**పార్వతీపురం,ఆగస్టు 6, మేజర్ న్యూస్ :**పిల్లల్లో నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు సూచించారు. ఈ నెల 12న జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న డీవార్మింగ్ కార్యక్రమానికి జిల్లాకు సరఫరా చేసిన ఆల్బెండజోల్ మాత్రలను డిఎంహెచ్ఓ చేతుల మీదుగా వైద్య సిబ్బందికి బుధవారం పంపిణీ చేశారు.పోస్టర్లు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ జాతీయ నులిపురుగులు నిర్మూలన కార్యక్రమానికి క్షేత్ర స్థాయిలో సన్నద్ధం కావాలని వైద్య,విద్య,అంగన్వాడీ మరియు సంబంధిత శాఖలతో మండల,సచివాలయ స్థాయిలో సమన్వయ సమావేశాలు నిర్వహించి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా ఒక సం. నుండి 19 సం. వరకు పిల్లలు,విద్యార్థులకు ఈనెల 12న అంగన్వాడీ కేంద్రాలు,పాఠశాల, కళాశాలలో ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలన్నారు.1 నుండి 2 సం పిల్లలకి సగం మాత్ర పొడి చేసి నీటితో కలిపి ఇవ్వాలి,2 నుండి 3 సం పిల్లలకి పూర్తి మాత్ర పొడి చేసి నీటితో కలిపి ఇవ్వాలి,3 నుండి 19 సం. వరకు పూర్తి మాత్ర బాగా నమలాలి అని అన్నారు. 12న వేయబడని వారికి ఈనెల 20న మాప్అప్ కార్యక్రమంలో మాత్రలు వేయాలన్నారు. పిల్లల్లో నులిపురుగుల సంక్రమణ వల్ల రక్తహీనత,పోషకాల లోపం,ఆకలి మందగించడం,కడుపునొప్పి,వాంతులు,వికారం,విరేచనాలు,బరువు తగ్గడం సమస్యలు ప్రబలుతాయన్నారు. చేతులు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్.బి.ఎస్.కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ జగన్మోహనరావు మాట్లాడుతూ జిల్లాకు మొత్తం 2,13,000 ఆల్బెండజోల్ మాత్రలు సరఫరా చేయడం జరిగిందన్నారు.జిల్లాలో 1,96,612 మంది అంగన్వాడీ,పాఠశాల,కళాశాల పిల్లలు,విద్యార్థుల లక్ష్యంగా ఆల్బెండజోల్400మి.గ్రా. మాత్రలు వేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి. జగన్ మోహనరావు,డా పి.ఎల్ రఘు కుమార్,సూపరిండెంటు కామేశ్వరరావు,సిడిఎస్ ఫార్మసిస్ట్ లీలారాణి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం



**మక్కువ, ఆగస్టు 6, మేజర్ న్యూస్) :** పసిబిడ్డకు తల్లిపాలే రక్షణ కవచమని, అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ పి రాజేశ్వరి తెలిపారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మండలంలో వెంకట బైరిపురం బుధవారం తల్లిపాలు ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు రక్షణ కవచమని , తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిస్తాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్ హెచ్ పి , విజయ్ , ఏ ఎన్ ఎం, సరస్వతి ,తో అంగన్వాడి వర్కర్లు , గర్భిణీలు బాధితులు పాల్గొన్నారు.




## పారదర్శక పనులు నిర్వహణకే సోషల్ ఆడిట్



**గరుగుబిల్లి ,ఆగస్టు 6, మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల తో గ్రామ పంచాయతీల్లో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి పారదర్శక పనులు నిర్వహణకే సామాజిక తనిఖీలను నిర్వహించడం జరుగుతుందని సామాజిక తనిఖీ విభాగం స్టేట్ రిసోర్స్ పర్సన్ ఈదుబిల్లి పున్నపు నాయుడు అన్నారు. మండల పరిధి లోని గిజబ గ్రామంలో బుధవారం గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బృందం సభ్యులు తనిఖీలు పూర్తి చేసిన నేపథ్యంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి మండల శంకర్రావు ఆధ్వర్యంలో నిర్ణయ యాప్ ద్వారా గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సభను నిర్వహించారు.ఈసందర్భం గా ఎస్ ఆర్ పి ఈదుబిల్లి పున్నపు నాయుడు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రస్తుతం ఆయా గ్రామ పంచాయతీల్లో వ్యయం చేసిన నిధులకు సంబం ధించి సామాజిక తనిఖీలను నిర్వహించడం జరిగిందని పేర్కొ న్నారు. సామాజిక తనిఖీ బృందం సభ్యులు ముందుగా గ్రామాల్లో చేపట్టిన పనులను తనిఖీ చేయడం జరిగిందన్నారు.తనిఖీలు పూర్తయిన అనంతరం గ్రామ స్థాయిలో గ్రామసభ ను నిర్వహించామన్నారు.అదే విధముగా మండల పరిషత్ అభి వృద్ధి కార్యాలయంలో ప్రజావేదిక కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈసమావేశంలో ఎంపీటీసీ సభ్యులు మరడాన సింహాచలంనాయుడు, మాజీ సర్పంచ్ మరడాన కృష్ణం నాయుడు, ఉపాధి హామీ పథకం ఏ పీ ఓ మండల గౌరీనాథ్ , డి ఆర్ పి ఎల్ మథు లత, క్షేత్ర సహాయకులు మండల పకీరునాయుడు, తదితరు లు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తల ఆక్రందన ఇప్పటికైనను చెవినబెట్టండి

### కురుపాం కాంగ్రెస్ పార్టీ కో -ఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు డిమాండ్



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 6, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో గల అంగన్వాడి కార్యకర్తలు తమకు ప్రభుత్వం అందజేసిన మొబైల్ లను, మొబైల్ యాప్లను నిరసిస్తూ చేపట్టిన ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తోందని కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు ప్రకటించారు. ఈ మేరకు బుధవారం గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రం లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు అలవిగాని హామీలను మాపై గుప్పించి, తీరా అధికారం చేపట్టాక మమ్మల్ని శ్రమ దోపిడీకి గురి చేస్తోందని, అంగన్వాడీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారని వివరించారు. కాగా, సమయపాలన లేని బాధ్యతల నిర్వహణ, మొబైల్ యాప్లతో తప్పని తిప్పలు, వెరసి మితిమీరిన ఒత్తిడితో శారీరక, మానసిక ఆందోళన చెందక తప్పడం లేదంటూ వాపోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశానికి అంటుతున్నందున రూ.11వేల నెలసరి వేతనంతో పిల్లాపాపలతో మా కుటుంబాలను నెట్టుకు రావడం భారంగా ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేసే సంక్షేమ పథకాలు తమకునూ వర్తింప జేయక వేలకొద్ది మూలవేతనం (జీతం) అందుకుంటున్న (రెగ్యులర్) ఉద్యోగులుగా పరిగణిస్తూ, సంక్షేమానికి సైతం నోచుకోని బ్రతుకులను వీరు వెళ్ళదీస్తున్నట్లు విపులీకరించారు. అంగన్వాడీ కార్యకర్తల ఆక్రంధన ఇప్పటికైనను గుర్తెరిగి, కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు కార్యరూపం దాల్చేలా సత్వర చర్యలకు ఉపక్రమిస్తూ.. ఆదుకోవాలని చిన్నారావు డిమాండ్ చేశారు.

## మండ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 6, మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం మండలం, మండ గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముందుగా రైతులకు వరిలో నత్రజని ఎరువులను మూడు దఫలుగా వెయ్యాలని, మొదటి సారి ఆఖరి దమ్ము లో 25 కేజీ ల యూరియా మరియు రెండవ సారి పిలకలు వేసే టైమ్ లో 25 కేజీలు, చిరుపొట్ట దశ లో ఇంకో 25 కేజీ ల యూరియా వెయ్యాలని మండల వ్యవసాయ అధికారి పి.శంకర్రావు తెలిపారు.అలాగే భాస్వరం ఎరువులను ఆఖరి దమ్ము లో 50 కేజీ లు వేసి, పోటాష్ ఎరువులు 30 కేజీ లు ఆఖరి దమ్ము లో 15 కేజీ లు మరియు చిరుపొట్ట దశ లో 15 కేజీ లు వెయ్యాలన్నారు. మరియు ఈ వర్ష భావ పరిస్థితిలలో వరిలో రసం పీల్చే పురుగులు అయిన తామర పురుగులు వచ్చే అవకాశం వుందనీ, కావున వేపానూనె లీటర్ కి 5 మిల్లి లీటర్లు కలిపి కొట్టాలని అన్నారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ సహాయకులు ఏం.శిరీష మరియు విస్తరణ అధికారి ఏ.శివ పాల్గొన్నారు.

## గోకులం షెడ్డు ద్వారా పాడి రైతులకు అధిక మేలు

### ఐటిడిఎ పీవో యశ్వంత్ కుమార్ రెడ్డి



**సీతంపేట, ఆగస్టు 6, మేజర్ న్యూ స్:** గోకులం పథకం ద్వారా నిర్మించిన షెడ్డులు పాడి రైతు లకు అధిక లాభదాయకమని ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నా రు. బుధవారం ఆయన సీతంపేట మండలంలోని పిపి ఈతమానుగూడ, ఆనపకాయలగూడ గ్రామాల్లో నిర్మించిన గోకులం షెడ్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా షెడ్డు భవన నిర్మాణం యొక్క నాణ్యతను పరిశీలించారు. ఒక్కో గోకులం షెడ్డును రూ.22 లక్షలతో నిర్మించినట్లు పీవో తెలిపారు. ఈ గోకులం షెడ్డులను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ కుమార్, డిఈ నాగభూషణరావు, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




కావలెను

ప్రముఖ తెలుగు దినపత్రిక
సూర్య లో రిపోర్టర్లుగా
ఈ క్రింది సెంటర్‌లలో
పనిచేయుటకు కావలెను.

1. గజపతినగరం 2. రాజాం
3. డెంకాడ 4. విజయనగరం రూరల్
5. గంట్యాడ 6. సాలూరు

అనుభవం, ఆసక్తి గల వారు ఈ క్రింది
ఫోన్ నెంబర్‌లో సంప్రదించగలరు

9110383594

## పార్వతీపురం మన్యం జిల్లాకు ఆర్‌జెడి సందర్శన



**పార్వతీపురం, ఆగష్టు 6, మేజర్ న్యూస్ :** ఇంటర్మీడియట్ విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, రాజమహేంద్రవరం, మజ్జి ఆదినారాయణ బుధవారం పార్వతీపురం మన్యం జిల్లా ను సందర్శించారు. ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డి ఐ ఈ ఒ వై. నాగేశ్వరరావు అధ్యక్షతన జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు అందరికీ సమావేశాన్ని నిర్వహించారు. ఈనెల 11వ తేదీతో మూడవ విడత అడ్మిషన్ల షెడ్యూల్ ముగియనున్నందున ప్రిన్సిపాల్ అందరూ అడ్మిషన్ల పెంపుదల పైన దృష్టి సారించాలని ఆర్జెడి తెలియజేశారు. ప్రతి వారము నిర్వహిస్తున్న వారాంతపు పోటీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, పేపర్లను మూల్యాంకన చేసి మార్కులను ఆన్లైన్ ద్వారా పోస్ట్ చేయాలని ప్రిన్సిపాల్ లకు తెలియజేశారు. ముఖ ఆధారిత అటెండెన్స్ ఎఫ్ ఆర్ ఎస్ ను ను ఉదయం,సాయంత్రము తప్పనిసరిగా సిబ్బంది అందరూ వేసేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. ఈ విద్యాసంవత్సరము నుండి మొదటి సంవత్సరం విద్యార్థులకు సిలబస్ మరియు ప్రశ్నాపత్రాల కూర్పు మారినందున విద్యార్థులందరికీ తగు విధముగా ఈ మారిన ప్రశ్నాపత్రాల పైన, సిలబస్ పైన తగు పరిజ్ఞానాన్ని కల్పించాలని కోరారు. వార్షిక ప్రణాళిక ప్రకారము ప్రతి కళాశాలలోనూ ప్రతి సబ్జెక్టులను సిలబస్ కంప్లీట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లకు తెలియజేశారు. ఈ సమావేశంలో పార్వతీపురం మన్యం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వై. నాగేశ్వరరావు, జిల్లా లోని కళాశాలల ప్రగతిని, అడ్మిషన్ల పెంపుదల కోసం జిల్లాలో చేపడుతున్న చర్యలను తెలియజేస్తూ గత సంవత్సరము ప్రభుత్వ కళాశాలల పబ్లిక్ పరీక్షల ఉత్తీర్ణతలో పార్వతీపురం మన్యం జిల్లా రాష్ట్రములోనే మొదటి స్థానాన్ని పొందిందని తెలియజేశారు. ప్రభుత్వము వారు అందించిన ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు ఇప్పటికే కళాశాలలన్నింటికీ చేరవేసి అవి విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకున్నట్లు తెలియజేశారు. జిల్లాలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నభోజన పథకము ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందిస్తున్నట్లు తెలియజేస్తూ జిల్లా కేంద్రములోని పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యా శక్తి కార్యక్రమము ద్వారా ప్రతీ రోజూ సాయంత్రం 4 నుండి 5 గంటలవరకు మద్రాసు %××% ప్రొఫెసర్ల ద్వారా ఆన్లైన్ తరగతులు నిర్విరామంగా నిర్వహించ బడుతున్నాయని తెలియజేశారు.అనంతరం ఆర్ జె డి పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది తోనూ సమావేశము నిర్వహించి తగు సూచనలు చేశారు. తరగతి గదులు సందర్శించి విద్యార్థులతో మాట్లాడి ప్రభుత్వము అందిస్తున్న పథకాలను వినియోగించుకుని విద్యార్థులు ఉన్నత స్థాయిలకు ఎదగాలని పిలుపునిస్తూ మాదకద్రవ్యాల జోలికి పోవద్దని, జీవితాలను నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు బోధించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆకుల రాజు సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన శంబంగి




**తెర్లాం, ఆగస్టు 6, మేజర్ న్యూస్:** పాముల వలస గ్రామ మాజీ సర్పంచ్ అమరపు సన్యాసినాయుడు మృతిని తెలుసుకున్న బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు బుధవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబాన్ని ఓదార్చి మాజీ సర్పంచ్ సన్యాసినాయుడు అనేక సేవలందించి అందరు మనసులను చూర గొన్న మంచి మనిషిగా అభివర్ణించారు. అతను మృతి తీరని లోటని ఆయన మరణం జీర్ణించుకోలేక పోతున్నామన్నారు. అతనితో అనుకున్న పరిచయం తక్కువ ఉన్నప్పటికీ అతని సేవలు చిరస్మరణీయమని అతను ఆత్మ శాంతించాలని కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం నింపారు. .చనిపోయిన తన ఆత్మ శాంతించాలని తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట గ్రామ సర్పంచ్ ప్రతినిధి చప్ప ఈశ్వరరావు పాలకేంద్రం సెక్రటరీ రెడ్డి కృష్ణ మూర్తి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ పీవో ఆధ్వర్యంలో నియామకాలు జరగాలి



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 6, మేజర్ న్యూస్:** పార్వతీపురం, సీతంపేట, పాడేరు ఐ టీ డి ఏ ల పరిధిలోని "ఏకలవ్య "పాఠశాలల్లో ఖాళీ ఉపాధ్యాయ పోస్టులు ఆయా ఐ టీ డి ఏ, పి ఓ ల ఆధ్వర్యంలో నియామకాలు చేపట్టాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేసారు. ఈ నియామకపు అధికారం ప్రిన్సిపాల్ కు ఇవ్వడం సరైంది కాదని రంజిత్ కుమార్ అన్నారు. ఈ పోస్టులు ఆయా జిల్లాలోని అర్హులైన గిరిజన అభ్యర్థులతో భర్తీ చేయాలని రంజిత్ కుమార్ డిమాండ్ చేసారు. అలాగే కూటమి ప్రభుత్వం ఏడాదిగా పార్వతీపురం, సీతంపేట ఐ టీ డి ఏ లకు రెగ్యులర్ పి ఓ లను నియమించలేదని ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఎఫ్ ఏ సీ పి ఓ లు గా విధులు నిర్వహిస్తున్న అసుతోష్ శ్రీవాత్సవ, యశ్వంత్ కుమార్ రెడ్డి లను రెగ్యులర్ ఐ టీ డి ఏ పి ఓ లు గా నియమించి ఇక్కడే కొనసాగించాలని రంజిత్ కుమార్ కోరారు.

## రావుపల్లిలో పౌష్టికాహారం ప్రదర్శన



**గరుగుబిల్లి ,ఆగస్టు 6, మేజర్ న్యూస్:** కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గరుగుబిల్లి సెక్టార్ పరిధి లోని రావుపల్లి గ్రామంలోని అంగ న్వాడీ కేంద్రంలో పౌష్టికాహార ప్రదర్శ న ఏర్పాటు చేశారు.అదేవిధంగా తల్లిపాలు వారోత్సవాలు సందర్భం గా కార్యక్రమం యొక్కఆవశ్యకతను తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఐసిడిఎస్ సూపర్వై జర్ రౌతు లక్ష్మి మాట్లాడుతూ తల్లి పాలు వారోత్సవాలు సందర్భంగా ఆయా గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పౌష్టికాహారం ప్రదర్శనలో భాగంగా కాయగూరలు, ఆకుకూరలు, పళ్ళు , తదితర వాటిని ప్రదర్శించారుఈ సందర్భంగా పౌష్టి కాహారం యొక్క ఆవశ్యకతను గర్భిణీలు,బాలింతల కు వివరించారు.గర్భిణీలు ,బాలిం తల్లో, రక్తహీనతను నివారించేం దుకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టి కాహారం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్ లు ఎం సావిత్రి, చింతల అరుణకుమారి, మంగమ్మ, సంగమ్మ పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన సచివాలయ సిబ్బందికి ఘన సన్మానం



**గరుగుబిల్లి, ఆగస్టు 6, మేజర్ న్యూస్:** ఉద్యోగులకు బదిలీలు తప్పవని అయితే వారు పనిచేసిన కాలంలో చేసిన సేవలే గుర్తింపు నిస్తాయని మండల పరిధిలోని తోటపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆవాల సింహాచలమమ్మ అన్నారు. మండల పరిధిలోని తోటపల్లి గ్రామ సచివాలయం లో పనిచేస్తూ సాధా రణ బదిలీల్లో భాగంగా ఇతర మండ లాల సచివాలయాలకు బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు బుధవారం గ్రామ సచివాల యంలో సర్పంచ్ ఆవాల సింహాచలమమ్మ, ఎంపీటీసీ సభ్య లు మరడాన సింహాచలంనాయుడు, గిజబ గ్రామ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి మండల శంకర్రావు తది తరుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా బదిలీపై వెళ్లిన గ్రామ పంచాయతీ కార్యదర్శి సూరు శ్రీనివాసరావు, నీరస రవికుమార్ తదితర సచి వాలయ సిబ్బందికి గ్రామ పంచా యతీ సర్పంచ్ ఆవాల సింహాచల మమ్మ, కన్నయ్య దంపతులుతో పాటు, ఎంపిటిసి సభ్యులు మరడాన సింహాచలంనాయుడు,సర్పంచ్ ప్రతినిధి మండల శంకర్రావులు శాలువ కప్పి ఘనంగా సన్మానించా రు.అనంతరం జరిగిన సమావేశంలో సర్పంచ్ సింహాచలమమ్మ మాట్లాడు తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అంద జేయడంలో సచివాలయ సిబ్బంది ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిపాలతో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం



**గరుగుబిల్లి, ఆగస్టు 6, మేజర్ న్యూస్:** పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ విజిటర్ చింతాడ ఉదయకుమారి, కొమరాడ ఐసి డిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గరుగుబిల్లి సెక్టార్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి అన్నారు.తల్లిపాలు వారోత్సవాల సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించ డంతో పాటు, పౌష్టికాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా గర్భిణీలు మరియు బాలింతలకు పౌష్టికాహారం ప్రాముఖ్యత గురించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్ వి ఉదయ కుమారితో పాటు ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మిలు వివరిం చారు.అదే విధముగా తల్లిపాలు వారోత్సవాల యొక్క ఆవశ్యకతను తెలియజేసేందుకు మండల కేంద్రం లో ర్యాలీ నిర్వహించారు.అనంత రం జరిగిన సమావేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్ వి ఉదయ కుమారి, సూపర్వైజర్ రౌతు లక్ష్మీ మాట్లాడుతూ తల్లిపాలలో బిడ్డ ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అవసరమైన పోషకాలు విటమిన్లు ఉంటాయన్నారు.బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు తాగించాలని ఇవి బిడ్డకు మొదటి సహజ తేకా అని పేర్కొన్నారు బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తల్లికి కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయ న్నారు.ఈకార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు పల్ల కృష్ణవేణి, మహంతి పద్మావతి, మూడడ్ల స్వాతి, తది తరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్‌కి మోక్షం



**సీతంపేట, ఆగస్టు 6, మేజర్ న్యూస్:** సీతంపేట గ్రామపంచాయతీలో మెయిన్ రోడ్ నందు గల సెంట్రల్ లైటింగ్ రిపేర్ పనులు బుధవారం చేయించడం జరిగింది.గడిచిన కొద్ది కాలంగా సెంట్రల్ లైటింగ్ సెన్సార్ పోవడం మూలంగా బల్బులనేవి కొంత సమయం వెలిగి కొంత సమయం ఆగి డిమ్ లైటింగ్ అనేది రావడం జరిగింది సదరు సమస్యను ఏ ఈ ఎలక్ట్రికల్ నీలిమ మరియు వారి సిబ్బంది సహకారంతో ఈరోజు యుద్ధ ప్రాతిపదికన రిపేర్ పనులు చేయడం జరిగింది అని కార్యదర్శి రామకృష్ణ తెలిపారు.

## వితంతు పింఛన్లు పంపిణీ చేసిన ఎంపీపీ రామారావు



**గరుగుబిల్లి, ఆగస్టు 6, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మరుపెంట గ్రామానికి చెందిన పలువురికి ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన వితంతు పింఛ న్లను మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావుతో పాటు కూటమి నాయకులు గులిపల్లి రామారావు, నగిరెడ్డి పోలినాయు డు, గులిపల్లి వెంకటనాయుడు, అక్కేన నారాయణరావు,తది తరులు పంపిణీ చేశారు.అనంతరం ఎంపీపీ ఉరిటి రామారావు మాట్లా డుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ప్రభుత్వం అన్ని వర్గాలను ఆదరిస్తుందని పేర్కొ న్నారు. ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లను అందజేయడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు.ఈకార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి కె రాఘవ రావు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అటవీ ఉత్పత్తుల కొనుగోలు లక్ష్యం 4.96 కోట్లు

### పార్వతీపురం జిసిసి డివిజినల్ మేనేజర్ రామారావు



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 6, మేజర్ న్యూస్:** ఈ ఏడాది జిసిసి సంస్థ ద్వారా అటవీ ఉత్పత్తుల కొనుగోలు 4.96 కోట్లు లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేశామని పార్వతీపురం జిసిసి డివిజనల్ మేనేజర్ జె.రామారావు తెలిపారు. బుధవారం ఆయన గుమ్మలక్ష్మీపురం బ్రాంచి కార్యాలయానికి వచ్చిన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. జిసిసి సంస్థ ఆటవి ఉత్పత్తుల కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన తెలిపారు. సమీప జిసిసి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు సంస్థ ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు కావాలని సిబ్బందిని సూచించారు.ప్రస్తుతము పార్వతీపురం డివిజన్ పరిధిలో కొన్ని డి ఆర్ డిపోలు శిధిలా వ్యవస్థలో ఉన్నాయని కనుక వాటి మరమ్మత్తులను చేపట్టుటకు ఉన్నత అధికారులకు సమాచారం ఇచ్చామన్నారు.సేల్స్ మెన్లు ప్రజలకు జవాబుదారుతనముగా ఉండి ప్రభుత్వము అందిస్తున్న నిత్యవసర వస్తువులను సక్రమంగా అందించే విధంగా పనిచేయాలని సూచించారు. అలాగే గిరిజనులు సేకరిస్తున్న అటవీ ఉత్పత్తులను మార్కెట్టు తగ్గట్టుగా కొనుగోలు చేయాలని సూచించారు. అనంతరం ఆయన కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. ఈయన వెంట గోడౌన్ సూపర్డెంట్ సంఘం నాయుడు, అకౌంటెంట్ తమ్మయ్య, తదితరులు ఉన్నారు.


## గొలుసు దుకాణంపై ఎక్సైజ్ శాఖ దాడులు

### తొమ్మిది మద్యం సీసాలతో పాటు వ్యక్తి అరెస్టు



**పూసపాటిరేగ, ఆగస్టు 6, మేజర్ న్యూస్:** పూసపాటిరేగ మండలంలోని ఎక్సైజ్ శాఖ సిఐ రవికుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది బుధవారం ఆకస్మిక దాడులను నిర్వహించారు. గైతులు చోడవరం సమీపంలోని మైలాన్ పరిశ్రమ వద్ద ఓ మహిళ అనధికారిక మద్యం దుకాణాన్ని నిర్వహిస్తుండగా ఎక్సైజ్ శాఖ సిబ్బంది మాట వేసి పట్టుకొన్నారు. అధికార సిబ్బంది నిర్వహించిన దాడుల్లో తొమ్మిది మద్యం సీసాలు 180 పరిమాణం గల మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకోవడం కాకుండా దుకాణాన్ని నిర్వహించిన వారిని పట్టుకుని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. మద్యం సేవించే వారు ఎవరైనా లైసెన్స్ మద్యం దుకాణాల్లోనే కొనుగోలు చేయాలని, అనధికారిక గొలుసు దుకాణాల్లో మద్యం కొనుగోలు చేయరాదని, ఒకవేళ ఎవరైనా అలా కొనుగోలు చేసుకుంటే వారిని కూడా అరెస్టు చేయడంతో పాటు గొలుసుతో కానుదారులపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా సిఐ రవికుమార్ హెచ్చరించారు. గ్రామాల్లో అనాధికారిక మద్యం దుకాణాలు నిర్వహిస్తే ఆ ప్రాంతాల్లో ఉండేవారు సమాచారం అందించవచ్చని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచబడుతుందని ఈ సందర్భంగా సిఐ రవికుమార్ స్పష్టం చేశారు.

## ఘనంగా మజ్జి గౌరమ్మ తల్లి వారాల పండగ



**మక్కువ, ఆగస్టు 6,( మేజర్ న్యూస్):** మండల కేంద్రమైన మక్కువలో కుమ్మరి వీధివాసులు మజ్జి గౌరమ్మ తల్లి వారాల పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రధాన రహదారి వెంబడి ప్రభను డప్పులు, వాయిద్యాలు,యువత కేరింతల మధ్య ఊరేగిస్తూ మజ్జి గౌరమ్మ గుడికి చేరుకున్నారు . అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కోళ్లు, చీరలు,మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి యేట శ్రావణమాసంలో మజ్జి గౌరమ్మ తల్లి వారాల పండుగ జరుపుకోవటం కుమ్మరి వీధివాసుల ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘ జిల్లా అధ్యక్షులు కొత్తూరు శంకర్రావు, వీధివాసులు, పెద్దలు పాల్గొన్నారు.

## ఏడాది పొడవునా పంటలు పండించాలి


### జిల్లా వ్యవసాయ అధికారి(డిఏఓ) డాక్టర్ కె రాబర్ట్ పాల్





**గరుగుబిల్లి, ఆగస్టు 6 ,మేజర్ న్యూస్:** ప్రకృతి వ్యవసాయ పద్ధతు లతో రైతులు ఏడాది పొడవునా రైతులు పలు రకాల పంటలు పండించాలని పార్వతీపురం మన్యం జిల్లా వ్యవసాయ అధికారి కె రాబర్ట్ పాల్ అన్నారు.మండల పరిధిలోని తోటపల్లి నూతన జట్టు ట్రస్ట్ ప్రాంగ ణంలో జిల్లాలోని 15 మండలాలకు చెందిన వి ఎ ఎ లు,వి హెచ్ ఏ లు, ఏ ఈ ఓ లకు ప్రకృతి వ్యవసాయంపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారం ముగింపు సందర్భంగా జరిగిన సమావేశంలో పాల్గొన్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాబర్ట్ పాల్ మాట్లాడారు.వ్యవసాయశాఖ మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బం ది సమన్వయంతో రైతులు వారి యొక్క పూర్తి విస్తీర్ణంలో పంటలు పండించుకోవడం వలన ఆర్థికంగా అభివృద్ధి చెందడం జరుగుతుంద న్నారు. ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన తొమ్మిది సార్వత్రిక సూత్రాలు గూర్చి వివరించారు. ప్రధాన పంటతో పాటు 20 నుంచి 30 రకాలు పంటలు వేసుకోవటం వలన భూమిలో జీవ వైవిధ్యాన్ని పెంపొం దించడంతో పాటు మొక్కలలో జీవ వైవిధ్యం పెంపొందించడం జరుగు తుందన్నారు.భూమిలో ఉన్న సూక్ష్మ జీవులు క్రియాశీలకంగా మారి భూసారం పెంపొందించి మొక్కలకు కావలసిన అన్నిరకాల సూక్ష్మ స్థూల పోషకాలు ప్రధాన పంటకు సమృ ద్ధిగా లభిస్తాయని, భూమిలో సేంద్రీ యకర్బన శాతం పెరుగుతుందన్నా రు.నేలతల్లి జీవం కోల్పోకుండా విష రహిత పదార్థాలు ఉపయోగించ కుండా ప్రకృతిని, భూమాతను కాపాడినవారు అవుతారని భావిత రాలకు మనం అందించే గొప్ప కానుకగా అభివర్ణించవచ్చని తెలియజేశారు.రీజనల్ థీమోటిక్ లీడ్ కె ప్రకాష్ మాట్లాడుతూ అడవు లలో మొక్కలకు ఎవరు నీరు గాని ఎరువులు కానీ వేయరు, కానీ చాలా పచ్చగా ఉంటున్నాయి వాటి పూత పళ్ళు ఎలావస్తున్నాయి అది అంత కిరణజన్య సంయోగ క్రియ ద్వారా నే జరుగుతుందని అలాగే వరిలో ఇనోవి శానవే మోడల్స్ వేయాలి అని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అంద రూ వివిధ రకాల మోడల్స్ వేయా లని పేర్కొన్నారు.నేలలో కర్బనాన్ని ఇంకింప చేయడం మన ముందున్న తక్షణ కర్తవ్యం అన్నారు.రీజనల్ టెక్నికల్ అధికారి ప్రకృతి వ్యవసా యం ఒక ఉద్యంగా మారాలని వరిలో కొత్త కొత్త పద్ధతులు రైతులు పాటించి అధిక దిగుబడులు వచ్చే దిశలో వి ఏ ఏలు, వి హెచ్ ఏలు, ఏ ఈ ఓలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బం ది అందరూ కూడా రైతులకు అండ బాటులో ఉండాలన్నారు.మానవు డు ప్రకృతి పట్ల, వాతావరణం, పర్యావరణ పట్ల బాధ్యతగా మెల గాలన్నారు.జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు (డి పి ఎం) ఎం శ్రావణ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ వి ఏ ఏలు మరియు సంబంధించిన రైతు సేవ కేంద్రాల్లో ప్రకృతి వ్యవ సాయం శత శాతం రైతులు చేస్తు న్నారో ,ఆరైతు సేవా కేంద్రంలో మిగిలిన వారిని కూడా శత శాతంగా మార్చాల న్నారు.ఎలాంటి రసా యనిక ఎరువులు ,పురుగుల మందులు వాడని వ్యవసాయ ఉత్పాదకాలు వినియోగం ద్వార రక్త క్యాన్సర్,ఇంకా మహిళలలో రొమ్ము క్యాన్సర్ కు దూరంగా ఉండవచ్చు న్నారు.ప్రభుత్వం కూడా ప్రకృతి వ్యవసాయం నకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమ%శీ%లో ప్రకృతి వ్యవసాయ ఎన్ ఎఫ్ ఏ గొల్లు అన్నపూర్ణ,మర దాన అప్పలనాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయం ఉద్యోగులకు 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలి



**బొబ్బిలి, ఆగష్టు 06, మేజర్ న్యూస్:** గ్రంధాలయాలకు పూర్వ వైభవాన్ని తీసుకు వచ్చేం దుకు పని చేయా లని, గ్రంథాలయ ఉద్యోగులకు 010 పద్దుకింద వేతనాలు చెల్లించాలని యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు కె.విజయగౌరి తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్ రౌతు రామమూర్తి నాయుడు ను యూటీఎఫ్ జిల్లా నాయకులు ప్రసన్నకుమార్, కేశవ, రమేష్, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పెద్దల తో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు.

## అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు సామూహిక సీమంతాలు





**గరుగుబిల్లి, ఆగస్టు 6, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెదగుడబ గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రా లతో పాటు రాయిం దొరవలస గ్రామంలో ని అంగన్వాడీ కేంద్రా ల పరిధిలోని గర్భిణీ లకు బుధవారం సా మూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ మేరకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తల్లిపాలు వారోత్స వాలు కార్యక్రమంలో భాగంగా పెదగుడబ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించడం జరిగిందని సెక్టార్ సూపర్వైజర్ పి బంగారమ్మ తెలి పారు. ఈసందర్భంగా సామూహిక సీమంతాలు కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు పళ్ళు, స్వీట్స్, జాకెట్ ముక్కలు,గాజులు,అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో సూపర్వైజర్ బంగారమ్మ మాట్లాడు తూ అంగన్వాడి కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారమును గర్భిణీలు బాలింతలు విధిగా తీసు కోవాలని కోరారు.అదే విధంగా తల్లి పాలు వారోత్సవాలు సందర్భంగా ఆయా గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నా రు.ఈకార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు చింతాడ గౌరమ్మ,ఎం హైమ వతి, ఏ శ్రీలత , కె వరలక్ష్మి ,తదితరు లు పాల్గొన్నారు.

## ఫారం ఫాండ్స్‌కు ప్రాధాన్యం ఇవ్వండి.!

### డ్వామా పీడీ శారదాదేవి ఆదేశాలు.!



**మెరకముడిదాం, ఆగస్టు 6, మేజర్ న్యూస్:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో రైతులకు ఉపయోగపడే ఫారం ఫాండ్స్ పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శారదాదేవి ఉపాధి హామీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. బుధవారం డ్వామా పిడి స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులకు నిర్వహిస్తున్న ఎన్ ఎం ఎం ఎస్ - 2.0 పై శిక్షణ, సమీక్ష కార్యక్రమాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ హార్టీ కల్చర్, ఎవెన్యూ ప్లాంటేషన్, చెరువు గట్లపై మొక్కలు, ప్రభుత్వ సంస్థలలో మొక్కలు పెంచడం పై ఆమె సిబ్బందినుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులు నిర్వహణ పై సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే గట్లు చుట్టూ మునగతో పాటు పలు రకాల పండ్లు చెట్లు వేసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. చేపలు పెంపకంతో పాటు, కూరగాయలు పెంపకం పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏపీఓ కామేశ్వరరావు, ఇంజనీరింగ్ కన్సల్ టెంట్ నరేంద్ర కుమార్, పలువురు సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు. మండలంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం కింది అమలు చేస్తున్న పలు రకాల పనులు మాటల వరకే గానీ చేతల్లో ఆచరణ సాధ్యం కాదని విమర్శలు వస్తున్నాయి. అధికారులు ఆర్భాటం కోసం అమలు కాని టార్గెట్లు ఇచ్చి పనులు కేటాయించి తీరా అవి చేసేసరికి చేతులెత్తేయడం ఉపాధి హామీ అధికారులు కు షరా మామూలే. క్షేత్ర స్థాయిలో ఆచరణ సాధ్యం కాని పనులు తో ఉపాధి హామీ పథకం మరింత అభాసుపాలు అయ్యే అవకాశం ఉంది. 2.0 పేరుతో ఇచ్చిన శిక్షణ లో అంశాలు అన్నీ ఆచరణకు నోచుకోలేనివే అని అధికారులు ఎదుట కక్కలేక మింగలేక లోలోన ఉపాధి హామీ సిబ్బంది లో కొందరు పెదవి విరుస్తున్నారు.

## గిరిజనులు సాగుచేసిన భూములు లాక్కోవడం సమంజసం కాదు: రాజన్నదొర



**రామభద్రపురం, ఆగస్టు 6, మేజర్ న్యూస్:** గిరిజనులు ఎన్నో ఏళ్ల నుంచి సాగుచేస్తున్న భూములను లాక్కోవడం సమంజసం కాదని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర అన్నారు. మండలంలో కారేడువలస, కాకర్లవలస గ్రామాల్లో బుధవారం పర్యటించి అక్కడి గిరిజనులతో మాట్లాడారు. ఈ ప్రాంతంలో గిరిజనులు ఈ భూములను వేలాది రూపాయలు మదుపులు పెట్టి సాగుచేసుకొని ఫలసాయం వచ్చే సమయానికి ఎంఎస్ఎంఈ పార్కుకు కేటాయించామని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూములు గిరిజనులకే చెందుతాయని అన్నారు. అటవీహక్కుల చట్టం ప్రకారం గిరిజనులకు వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2010లోనే ఇక్కడ 360 ఎకరాల్లో వనసంరక్షణ సమితులు ఏర్పాటు చేసి వీటిని సాగుచేసుకోవడానికి అప్పుడు అధికారులు అవకాశం ఇచ్చారని, ఇప్పుడు ఈ భూములపై వీరికి హక్కులేదని అనడం సమంజసం కాదన్నారు. అలాగే ఏపీఐఐసీవారు మామిడి, జీడి, జొన్నపంటలను ధ్వంశం చేయడం సబబుకాదని, అటవిని ధ్వంశం చేస్తే సుప్రీంకోర్టు తీవ్రంగా మందలించిందని అటవంటప్పుడు సాగుచేసిన భూములను జేసీబీలతో ధ్వంశం చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. అమాయక గిరిజనులను మోసంచేయడానికి అధికారులు ప్రయత్నిస్తే చట్టరీత్యా పోరాటం చేస్తామని తెలిపారు. అలాగే గత జగన్మోహన్రెడ్డి ప్రభుత్వ హయాంలో 3 లక్షల ఎకరాల అటవీభూమి లక్షా 50 వేల మందికి పంపిణీ చేశామని, గిరిజనుల సంక్షేమం కోసం మా ప్రభుత్వం ఎంతో తోడ్పాటును అందించిందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం గిరిజనుల హక్కులను కాలరాయకుండా వారి జీవనోపాధి దెబ్బతీయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. తాము అభివృద్ధికి అడ్డుకాదని, నిబంధనల మేరకు రెవెన్యూ, అటవీ అధికారులు వ్యవహరించాలని సూచించారు. బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు మాట్లాడుతూ కారేడువలస, కాకర్లవలస గిరిజనులకు తమ పార్టీ అండగా ఉంటుందని, ఇప్పుడు సాగుచేస్తున్న భూములకు పట్టాలు ఇచ్చేవరకు తాము పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు, మిర్తివలస సర్పంచ్ మజ్జి రాంబాబు, సీఐటీయు నాయకుడు బలసా శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు పత్తిగుళ్ల ఏకానాథ్, కిర్ల చంద్రశేఖర్, కనిమెరక అప్పారావు, డబ ల్యువీఎల్ఎన్.రాయలు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అంబేద్కర్ను మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర ప్రసంశలతో ముంచెత్తారు. జిల్లాలో మంచి కలెక్టర్గా విధులు నిర్వహిస్తున్నారని, అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారంకు కృషి చేస్తున్నారని అన్నారు. అలాగే ఈ ప్రాంతంలో ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్గాగా, ఆర్డీవోగా పనిచేసి ఎందరోమన్ననలు పొందారు. అటువంటి కలెక్టర్ ఈ ప్రాంతంలో ఉన్న గిరిజనుల హక ్కలను కాపాడాలని కోరారు.

## తల్లిపాలు శిశువుకు అమృతం వంటివి



**రామభద్రపురం, ఆగస్టు 6, మేజర్ న్యూస్:** తల్లిపాలు శిశువుకు అమృతం వంటివని సీడీపీవో వరాలమ్మ అన్నారు. మండలంలోని ఆర్. చింత వలసలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు శిశువుకు అమృతం వంటివని, పుట్టిన గంటలోపు తల్లిపాలు అందించాలని తల్లులకు సూచించారు. అలాగే తల్లిపాలు పట్టడం వలన బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, ఇతర వ్యాధులు దరిచేరవని తెలిపారు. అలాగే తల్లికి కూడా పలు ప్రయోజనాలు ఉంటాయని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కృష్ణకుమారి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నానో ఎరువుల వాడకం వల్ల అధిక ప్రయోజనాలు




**రామభద్రపురం, ఆగస్టు 6, మేజర్ న్యూస్:** నానో ఎరువులు వాడకం వల్ల రైతులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని మండల వ్యవసాయాధికారి అమరా శివ తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బుధవారం బూసాయవలస గ్రామంలో రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో రెండు దఫాలుగా నానో య యూరియా పిచికారీ చేయాలని సూచించారు. వరి, మొక్కజొన్న పంటలకు ఈ నెల 15వ తేదీలోగా వంటల బీమాకు ఈ సేవాలో నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే అన్నదాత స సఖీభవ పథకంలో డబ్బులు జమకాని రైతులు రైతు సేవా కేంద్రాల్లో గ్రీవెన్స్ పెట్టుకోవాలని తెలిపారు. ప్రత్తిపంటలో రసంపీల్చే పురుగు నివారణ, సూక్ష్మ పోషకాల నివారణకు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కనిమెరక శంకరరావు, వ్యవసాయ విస్తరణాధికారి వెంకటరమణ, బి. రాజశేఖర్, జి. వరలక్ష్మీ పాల్గొన్నారు.

## రోడ్లపైనే అన్నదాత అవస్థలు



**భోగాపురం, ఆగస్టు 6: మేజర్ న్యూస్:** రైతే రాజు.. రైతుల సంక్షేమమే ధ్యేయం.. అనడమే తప్ప ఆచరణ కావడంలో తీవ్ర జాప్యం అవుతుందని భోగాపురంలో రైతులు ఆవేదన వర్ణణాతీతం. బుధవారం సాయంత్రం ఎస్బిఐ వినియోగదారుల సేవా కేంద్రం సమీప జాతీయ రహదారిపై రైతుల నిరీక్షణ చూసి జాలిపడాలో లేదా అధికారుల నిర్లక్ష్య వైఖరికి సిగ్గుపడాలో తెలియడం లేదు. ఇదిగో అదిగో అంటూ ఉదయం బ్యాంకుకు వచ్చిన వారు సాయంత్రం వరకు ఇలా వేచి ఉండడం పై పలువురు సైతం మండిపడుతున్నారు. కొందరు మధ్యాహ్నం ఒంటి గంటకు వచ్చామని, ఖాతాల్లో డబ్బులు ఇంకా పడలేదని వారంతా చెబుతున్నారు. రూ.7వేలు పడాల్సి ఉండగా కొందరికి రూ.2వేలు, ఒక్కొక్కరికి రూ.5వేలు పడడంపై ఎవరిని అడగాలో ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో రైతులంతా చూస్తున్నారు. దీనిపై సంబంధిత శాఖ అధికారులు రైతులకు పూర్తిస్థాయి న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## డీ వార్మింగ్ ఇతర వ్యాధుల నివారణపై అవగాహన కల్పించాలి



**లక్కవరపుకోట, ఆగస్టు 6: మేజర్ న్యూస్:** మండలం లోని ఎల్ కోట పీ ఎచ్ సి పరిధిలో గల గ్రామాలలో ప్రజల కు వివిధ వ్యాధులకు సంబందించిన సమాచారం ఫై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎల్ కోట పీ ఎచ్ సి డాక్టర్ అనిల్ కుమార్ తెలిపారు పి ఎచ్ సి లో ఆశ డే కార్యక్రమం లో అయన పాల్గొన్నారు ఈ సందర్బంగా అయన మాట్లాడుతు ఆగష్టు 12 వ తేది న నిర్వహించే జాతీయ నులి పురుగుల దినోత్సవ విశిష్ట తను వివరిస్తూ 1నుంచి 19 ఏళ్ల లోపు పిల్లలకు డి వార్మింగ్ టాబ్లెట్ లు వేయించాలి అని టీ భి కూష్టి వ్యాధి మాతా శిశు కార్యక్రమం ఫై అవగాహన కల్పించవలసినదిగా అయన సూచించారు ఈ కార్యక్రమం లో ఆశ వర్కర్ లు ఏ ఎన్ ఎం లు సూపర్ వయిసర్ లు పాల్గొన్నారు

## ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లకు శిక్షణ



**బాడంగి, ఆగస్టు 6, మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో మండలంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు టెక్నికల్ అసిస్టెంట్లు కు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం ను బుధవారం ఏపీవో సాయిరాం ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ శిక్షణా కార్యక్రమంలో డబ్ల్యూఎంఏ విభాగానికి చెందిన కోర్స్ డైరెక్టర్ చిన్నం నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శిక్షణను పి ఓ టి లు అయిన జె ఇ ఎస్.హరి నారాయణ , టెక్నికల్ అసిస్టెంట్లు అయిన శంకరరావు మరియు రామారావు అందించారు.పథకంలో ఇటీవల అమలులోకి వచ్చిన నూతన సాంకేతిక మార్పులైన ఎన్ ఎం ఎం ఎస్ 2.0, భువన్ 2.0, సెక్యూర్, యుక్తధారా వంటి మార్పులకు అనుగుణంగా వాటిఅంశాలపై ఈ శిక్షణలో విపులంగా అవగాహన కల్పించబడింది.శిక్షణ ద్వారా సిబ్బంది నూతన ఆవిష్కరణలపై పూర్తి సమాచారం పొందినట్లు మరియు భవిష్యత్తులో వేగవంతమైన, పారదర్శకమైన సేవలందించేందుకు తమ పాత్రను సమర్ధవంతంగా నిర్వర్తించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రమేష్ యాదవ్పై దాడి అమానుషం: చిన్నప్పన్న



**పూసపాటిరేగ, ఆగస్టు 6, మేజర్ న్యూస్:** కడప జిల్లాలో జడ్పిటిసి ఎన్నికల ప్రచార నిమిత్తం ప్రచారం చేస్తున్న పినుకబడిన తరగతుల విభాగం అధ్యక్షులు, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై తెదేపా శ్రేణులు దాడి చేయడం హేయమైన చర్య అని చిన్న మస్కార సహకార సంఘం అధ్యక్షుడు, వైకాపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బర్రి చిన్నప్పన్న తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంగా జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో రమేష్ యాదవ్ ప్రచారం చేస్తుంటే అతని కారును అటకాయించడమే కాకుండా కారును ధ్వంసం చేయడం విద్వాంసానికి దిగడం తెదేపా స్త్రీలు దిగజారుడుతనానికి పరాకాష్ట అంటూ విమర్శించారు. రాష్ట్ర యావత్తు కూటమి నాయకుల దురాగతాలను గమనిస్తోందని తాజాగా జరగనున్న జడ్పిటిసి ఎన్నికలతో పాటు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోను తగిన గుణపాఠం చెబుతారని చిన్నప్పన్న జోస్యం చెప్పారు.

## నందిగాంలో పొలం పిలుస్తుంది రా కార్యక్రమం



**తెర్లాం, ఆగస్టు 6, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నందిగాం గ్రామ రైతు సేవా కేంద్రం దగ్గర మండల వ్యవసాయ అధికారి బొత్స శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది రా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు గురువారం గ్రామ పంట పొలాల్లో వరి సాగు పంటపై ఆచరించవలసిన యాజమాన్య పద్ధతులను శ్రీనివాసరావు అందించారు ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పంటలపై రైతులు మీ యొక్క సందేహాలను నివృత్తి చేసుకొని తగిన సలహాలు పొందాలని అన్నారు అలాగే పంట సాగులో ఆచరించవలసిన పద్ధతులను రైతులకు సవివరంగా అందించారు అనంతరం రైతులతో కలిసి క్షేత్ర సందర్శన చేశారు మొక్కజొన్న పంటలలో వేయవలసిన ఎరువుల మోతాదులను మరియు వాటిపై వచ్చే పురుగులు తెగుళ్లకు పిచికారి చేయవలసిన వివిధ మందులను తెలియజేశారు నానో ఎరువుల ఆవశ్యకతను రైతులకు ప్రస్తుత సమాజ సేంద్రీయ వ్యవసాయం యొక్క ఆవశ్యకతను తెలియజేసి రైతులు ఎలా ఆచరించాలో పలు విషయాలను తెలియజేశారు కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేష్ వ్యవసాయ సహాయకులు వాసవి మాజీ సర్పంచ్ ఆరునెపల్లి సత్యనారాయణ ఎంపీటీసీ ప్రతినిధి లక్ష్మణరావు రైతులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం: మాజీ ఎమ్మెల్యే శంభంగి



**బొబ్బిలి ఆగస్టు 06: మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీ లు మాత్రం అమలు చేయాలేదని మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు. ఈ ఆరు గ్యారంటీ లు అమలు చేసే వరకు కూటమి ప్రభుత్వం ను ప్రశ్నిస్తామని చెప్పారు.ఈ మేరకు బాబు షూరిటీ-మోసం గ్యారంటీ సందర్భంగా కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో ను గుర్తుకు తెస్తూ రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం పర్యటించారు. బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో గల 14వ వార్డులో బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పట్టణ వైసీపీ నాయకులతో కలిసి చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు గుర్తుకు చేస్తూ చంద్రబాబు గారు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు, వార్డు ఇంచార్జ్ రెడ్డి దామోదర్, వైసీపీ సీనియర్ నాయకులు ఇంటి గోపాలరావు,వివిధ వార్డు ఇంచార్జ్ లు,వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ ఏజెంట్ల పేర్ల జాబితాను కార్యాలయాలనికి అందించాలి



**నెల్లిమర్ల, ఆగస్టు 6, మేజర్ న్యూస్:** రాజకీయ పార్టీలు నియోజకవర్గంలో ఉన్న 248 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి పోలింగ్ ఏజెంట్ల పేర్ల జాబితాను సత్వరమే కార్యాలయానికి అందించాలని సహాయ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, తహశీల్దార్ కె శ్రీకాంత్ కోరారు. నెల్లిమర్ల తహశీల్దార్ కార్యాలయంలో రాజకీయ పక్షాల ప్రతినిధులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో చేర్పులు, తొలగింపులు ఆన్లైన్ ద్వారా గాని నేరుగా బిఎల్ ఓల దృష్టికి తీసుకు రావాలని చెప్పారు. పోలింగ్ స్టేషన్ భవనాలు శిథిలావస్థకు చేరుకుంటే మార్పు అనివార్యమైతే ఆ వివరాలు తెలియజేయాలని సూచించారు. ఒకే పోలింగ్ స్టేషన్ లో 1200 మంది ఓటర్లకు మించి ఉంటే ఆ పోలింగ్ స్టేషన్ విభజించి అదనపు పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని చెప్పారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు గేదెల రాజారావు, పతివాడ రాజేష్, మొయిద పాపారావు, కిల్లంపల్లి రామారావు, కనకల పద్మనాభం, ఎరుకొండ వెంకటరావు, డిప్యూటీ తహశీల్దార్ వివిఆర్ జగన్నాథరావు, సిబ్బంది సత్తిబాబు, భాస్కరరావు, మహేష్, మధు, పైడినాయుడు, ఈశ్వరరావు పాల్గొన్నారు.

## పాముల వలస మాజీ సర్పంచ్ సన్యాసి నాయుడు మృతి



**తెర్లాం, ఆగస్టు 6, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పాముల వలస గ్రామ మాజీ సర్పంచ్ అమరపు సన్యాసి నాయుడు (65) మంగళ వారం రాత్రి మృతి చెందారు. ఈయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుండె నొప్పి రావడం అందుకు తగిన వైద్యం తీసుకున్నా ఫలితం దక్కలేదు. ఈయన బాల్యం నుండే అన్ని రంగాలలో అనుభవం సంపాదించుకున్న వ్యక్తి. విద్యా రంగంలో పెద్దగా రాణింపు లేకపోయినా వ్యాపార రంగంలో మంచి అనుభవం తో రాణించారు. అలాగే రాజకీయ రంగ ప్రవేశం చేసి పంచాయితీ సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇతరులకు సాయం చేసే మంచి గుణం వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. దివంగత నేత మాజీ ఎమ్మెల్యే తె న్నేటు జయప్రకాష్ సారథ్యంలో రాజకీయ అనుభవం సంపాదించుకొని అజాత శత్రువుగా భాసిల్లారు. సమాజానికి సేవ చేయాలన్న ధృఢ సంకల్పంతో అనేక సామాజిక సాంఘిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కొంతవరకూ పాములవలస గ్రామ అభివృద్ధికి దోహద పడ్డారు. అలాగే తన భార్య అన్నపూర్ణ చేత ఎం.టి.సి.గా పోటీ చేయించి గెలుపొంది పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ యనకు భార్య అన్నపూర్ణ కుమారుడు కిరణ్ కుమార్తె సుజాత లు తో కుటుంబాన్ని ఈ డ్చుకుంటూ వస్తున్న తరుణంలో మృత్యువాతపడ్డారు. ఈయన మృతి పట్ల పలు గ్రామాల నుంచి ప్రజలు బంధువులు స్నేహితులు తరలివచ్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి అంత్య క్రియలకు హాజరై సంతాపం తెలిపారు.

## విద్యార్థులతో అవగాహన సదస్సు



**బొబ్బిలి, ఆగస్టు 6: మేజర్ న్యూస్:** బొబ్బిలి పోలీస్ స్టేషన్ పట్టణ సిఐ కె. సతీష్ కుమార్ బుధవారం విద్యార్థులు కు అవగాహన సదస్సు లో పాల్గొన్నారు. బొబ్బిలి పట్టణ పరిధిలో గల తాంద్ర పాపరాయ జూనియర్ కాలేజీ లో గల విద్యార్థిని విద్యార్థుల తో ఇంట్రాక్టు అయి వారి సమస్య లను తెలుసుకొని ప్రస్తుత పరిస్థితులు వివరించారు. అందుకను గుణముగా వివేకము తో ఉంటూ చెడు ప్రభావాలకు లోను కాకుండా ఉంటూ సత్రప్రవర్తన కలిగి ఉండాలని మంచి భవిష్యత్ కు పునాదులు వేసుకోవాలి అని తెలియజేశారు. ట్రాఫిక్ నిబంధన లు తెలుసు కొని వాటిని పాటించాలని మార్గదర్శకముగా ఉండాలి అని తెలిపారు.

## వెటర్నరీ డిస్పెన్సరీని పరిశీలించిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, ఆగస్టు 6, మేజర్ న్యూస్:** వెటర్నరీ ఆసుపత్రి నూతన భవనం నిర్మాణం నానికి నాబార్డ్ నుంచి నిధులు మంజూరు కు కృషి చేస్తానని ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు.ఈ మేరకు బొబ్బిలి మండలం పక్కి గ్రామంలో శంబంగి అప్పలనాయుడు మరియు శ్రీ శంబంగి శంకరరావు (ధోని మేనకోడలు బారసాల ఫంక్షన్ కి ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన), బుడా చైర్మన్ మరియు మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్ము నాయుడు హాజరై చిరంజీవిని ఆశీర్వదించారు.అనంతరం, పక్కి వెటర్నరీ డిస్పెన్సరీ ని సందర్శించడం జరిగింది.డిస్పెన్సరీ భవనం నిర్మించి చాలా ఏళ్లు అయినందు నూతన భవనం నిర్మాణం కోసం నాబార్డు నిధులను మంజూరు చేయాలని సంబంధిత మంత్రి తో మాట్లాడుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పక్కి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లి పాలు అమృతం వంటివి



**విజయనగరం ఆగస్టు 6, మేజర్ న్యూస్:** విజయనగరం మండలం ద్వారపూడి గ్రామంలోని రెండో అంగన్ వాడీ కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. విజయనగరం అర్బన్ ప్రాజెక్టు సిడిపిఓ ప్రసన్న కుమారి మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు,తల్లి పాలు ప్రాముఖ్యత గురించి వివరించారు. నెలలవరకు కేవలం తల్లి పాలుమాత్రమే బిడ్డకు ఇవ్వాలనీ,తల్లి పాలు బిడ్డకి పెట్టడం వలన తల్లులకు బ్రెస్ట్ క్యాన్సర్ వంటి అనారోగ్యాలు దరి చేరవ న్నారు. తల్లిపాలువలన తల్లికి,బిడ్డకి అనుబంధం ఏర్పడుతుందనీ,తల్లిపాలు వలన తల్లికి బిడ్డకి కూడా ఆరోగ్యం గా ఉంది ఎటువంటి అనారోగ్యాలు రాకుండా తల్లి అందంగా కూడా తయారవుతారన్నారు.తల్లి పాలు బిడ్డకి మొదటి టీకా అని, తల్లిపాలు అమృతం వంటివి అని డబ్బా పాలు వలన పిల్లలకి అనారోగ్యాలు వస్తాయన్నారు. తల్లి పాలు మాత్రమే బిడ్డ కు పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆదిలక్ష్మి ,సూపర్ వైజర్ అర్.పైడితల్లి, ఏ.ఎన్.ఎం, అంగన్ వాడీ వర్కర్స్ ,ఆశ వర్కర్స్ పాల్గొన్నారు

## టీడీపీవి అవగాహన లేని మాటలు

### అభివృద్ధి, సంక్షేమం పై చర్చకు సిద్ధమా....



**చీపురుపల్లి ఆగస్టు 6 మేజర్ న్యూస్:** తెలుగుదేశం నాయకులు అవగాహన లేని మాటలు మాట్లాడుతున్నారని, రాష్ట్రంలో జరిగిన జరుగుతున్న అభివృద్ధి సంక్షేమం పై బహిరంగ చర్చకు రావాలని వైసీపీ నాయకులు సవాల్ విసిరారు. వైసీపీ పాలనలో ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలే ఇప్పటికి కొనసాగుతున్నాయని, అధికారం చేపట్టి ఏడాది అయినా కూటమి పాలకులు చేసిన అభివృద్ధి ఏమీ లేదని మండల వైసీపీ నాయకులు విమర్శలు చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, జిల్లా కార్యదర్శి ఇప్పిలి అనంతం, మండల అధ్యక్షులు మీసాల వరహాల నాయుడు తదితరులు మాట్లాడారు. సంక్షేమ పథకాలకు కేరాఫ్ అడ్రస్ గా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలకులు నిలిచారని, వైయస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలన నుండి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన వరకు ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేశారని ఈ సందర్భంగా వారు వివరించారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామంటూ సొంత డబ్బా కొట్టుకుంటున్న తెలుగుదేశం పార్టీ నాయకులు బహిరంగ చర్చకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా వారు సవాల్ విసిరారు. డిసిసిబి చైర్మన్ గా పదవిని చేపట్టిన కిమిడి నాగార్జున అవగాహన లేని ఆరోపణలు చేయడం మానుకోవాలని హితోపలికారు. చంద్రబాబు నాయుడు పాలనలో వ్యవసాయ పరపతి సంఘాలను పూర్తిగా నిర్వీర్యం చేశారని, వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో తిరిగి వాటిని పునరుద్ధరిస్తూ రైతులకు అందుబాటులో సేవలు అందజేశారని వారు గుర్తు చేశారు. డిసిసిబి చైర్మన్ గా రైతులకు అవసరమైన సేవలు అందజేయడానికి కనీసం ఎరువులు కూడా అందించలేని నాగార్జున వైసీపీ నాయకులను విమర్శించడం తగదని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. సంక్షేమ పథకాలు ఎవరు అందజేశారు ఎంతెంత అందజేశారో ప్రజా వేదికలో తేల్చుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని నాగార్జునకు వీలైతే ఎక్కడ తేల్చుకోవాలో ఆయనే స్థలం చెప్పి బహిరంగ చర్చకు రావాలని ఈ సందర్భంగా సవాల్ విసిరారు. నాగార్జున అవగాహన లేని ఆరోపణలు మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గవిడి సురేష్, కంచుపల్లి అశోక్, కర్రోతు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పశుదాణ కర్మాగారాన్ని ప్రారంభించిన ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ బంగార్రాజు



**భోగాపురం, ఆగస్టు 6: మేజర్ న్యూస్:** రాష్ట్రంలో వ్యవసాయ అనుబంధ సంస్థలు రావడం గొప్ప విషయమని, రైతులకు అధిక ప్రాధాన్యత ఇచ్చే కూటమి ప్రభుత్వం ఒక విజన్ తో ఉందని ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. బుధవారం కర్నూలు జిల్లా నంద్యాలలో పశు దాణ కర్మాగారంతో పాటు పప్పుల మిల్లును బంగార్రాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల వారికి చేయూతనివ్వడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలు అమోఘమని, కేవలం రాష్ట్రం చంద్రబాబు నాయుడు వల్లనే సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఆనెపు రామకృష్ణ నాయుడు, కేసి హరి, తాతిరెడ్డి తులసిరెడ్డి, శశిభూషణ్ రెడ్డి, నరసింహారావు, జిఎం శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## అపరాల సరఫరాలో భారీ కుంభకోణం: గద్దె బాబురావు



**చీపురుపల్లి ఆగస్టు 6 మేజర్ న్యూస్:** రెండు రాష్ట్రాల్లో సంక్షేమ వసతి గృహాలకు సరఫరా చేసే అపరాలైన పప్పులు, ఉప్పులు నాసిరకం సరుకులు సరఫరా చేస్తూ భారీ కుంభకోణానికి తెరతీసారని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ గద్దె బాబురావు ఆరోపించారు. బుధవారం ఆయన స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చీపురుపల్లి కేంద్రంగా నాసిరకం అపరాలను రెండు రాష్ట్రాలకు చేసే సరఫరాలో సుమారు రూ.500 కోట్ల కుంభకోణం జరుగుతుందన్నారు. రాయలసీమలోని నాలుగు జిల్లాలకు రూ.75 కోట్ల టెండర్లను చీపురుపల్లి వాసులే తాజాగా దక్కించుకున్నారని ఆయన తెలిపారు. రెండు రాష్ట్రాలకు టెండర్లు దక్కించుకున్న సదరు వ్యాపారులు పనికిరాని, ముక్కుపోయిన కంది, పెసరపప్పు, పసుపు వంటివి గురుకులాలకు, కస్తూరిబా వంటి వసతి గృహాలకు అంటగడుతూ అక్రమంగా ప్రభుత్వ సొమ్మును దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఈ సంఘటన రాష్ట్ర ముఖ్యమంత్రి లేదా విజిలెన్స్ విభాగం అధికారులు చర్యలు తీసుకొని అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. అధికారులు స్పందించిన పక్షంలో అక్రమ వ్యాపారాన్ని సాక్ష్యాదారాలతో నిరూపించడానికి తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. చీపురుపల్లి కేంద్రంగా నాసిరకం వస్తువుల సరఫరాను నిరూపించ లేకపోతే, ప్రభుత్వం ఈ విచారణపై చేసిన ఖర్చులను ఆర్ ఆర్ యాక్ట్ ద్వారా తన ఆస్తుల నుండి వసూలు చేసుకోవాలని కోరారు. చీపురుపల్లి కేంద్రంగా జరుగుతున్న అక్రమ వ్యాపారం కారణంగా పార్టీ ప్రతిష్టకు ఇబ్బంది కలుగుతుందని బాబురావు అన్నారు . ఇప్పటికే శ్రీకాకుళం విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేసి ఫోన్ ద్వారా కూడా సమాచారం అందించానన్నారు. నాసిరకం సరుకులతో వండి పెడుతున్న కారణంగా పలు వసతి గృహాల్లో విద్యార్థులు రోగాల బారిన పడుతున్నారని, అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గద్దె కోరారు.

## నేడు పలు గ్రామాల్లో సామాజిక తనిఖీలపై గ్రామ సభలు

### ఎస్ ఆర్ పి ఈదుబిల్లి పున్నపునాయుడు



**గరుగుబిల్లి, ఆగస్టు 6, మేజర్ న్యూస్:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల తో చేపట్టిన పనులకు సంబంధించి గ్రామ పంచాయతీల్లో ప్రస్తుతం చేపడుతున్న సామాజిక తనిఖీలు పూర్తయిన అనంతరం గ్రామ సభల ను నిర్వహించడం జరుగు తుందని సామాజిక తనిఖీల విభాగం స్టేట్ రిసోర్స్ పర్సన్ ఈదుబిల్లి పున్నపు నాయుడు వెల్లడించారు. మండల ఉపాధి హామీ పథకం కార్యాలయం లో బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈనెల 21వ తేదీ వరకు సామాజిక తనిఖీలు పూర్తయిన మేరకు ప్రజా ప్రతినిధుల సమక్షంలో గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మేరకు గురువారం పెద్దూరు, రాయిందొరవలస, రావివలస గ్రామ పంచాయతీల్లో,8వ తేదీన తోటపల్లి, నాగూరు, గొట్టివలస,గ్రామ పంచా యతీల్లో గ్రామ సభలు నిర్వహించ డం జరుగుతుందని ఎస్ ఆర్ పి పున్నపునాయుడు తెలిపారు. 9వ తేదీన దలాయి వలస,13వ తేదీన లఖనా పురం, సంతోషపురం, చినగుడబ గ్రామపంచాయతీల్లో, 14వ తేదీన కొంకడివరం, శివ్వాం, ఉద్దవోలు గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు జరుగుతాయన్నారు. 16వ తేదీన గరుగుబిల్లి ,రావుపల్లి, గ్రామ పంచా యతీల్లో,19 తేదీన పెదగుడబ, వల్లరిగుడబ, 20వ తేదీన సుంకి, చిలకాం, మరుపెంట, కొత్తూరు, కొత్తపల్లి, గ్రామ పంచా యతీల్లో ,21వ తేదీన ఉల్లిభద్ర గ్రామ పంచా యతీలో గ్రామసభ నిర్వహిం చడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సభలో పూర్తయిన అనంతరం మం డల పరిషత్ అభివృద్ధి కార్యాల యంలో ఈనెల 22వ తేదీన ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించనున్నా మని ఎస్ ఆర్ పి ఈదుబిల్లి పున్నపు నాయుడు పేర్కొన్నారు.

# కూటమి కృషికి కాపు సంఘం సంపూర్ణ సహకారం

- 2029 ఎన్నికల్లో మీ వెంటే కాపులు
- సీఎం నారా చంద్రబాబుకి లేఖ రాసిన కాపు నేత ఆరేటి ప్రకాష్

విశాఖపట్నం, ఆగష్టు 6, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ కాపు (కోస్తా కాపు, తెలగ, బలిజ, ఒంటరి) అభివృద్ధి, సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆరేటి ప్రకాష్ సీఎం చంద్రబాబు నాయుడు కు లేఖ రాసారు. ఈ సందర్భంగా లేఖ ప్రతులను బుధవారం మీడియా కు విడుదల చేశారు. గొప్ప విజనరీ, పరిపాలనాధ్యక్షులు, అభివృద్ధి కాముకులుగా దేశ, విదేశాల గుర్తింపు పొందిన మీరు 2024 ఎన్నికలలో చారిత్రాత్మక విజయం సాధించి, రాష్ట్ర ప్రజలకు కనుమరుగైన స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను పునరుద్దరించారని కొనియాడారు. సామాజిక స్పృహతో అన్నివర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం పనిచేసే పవన్ కళ్యాణ్, సమర్థ, స్థిరమైన విధానాలతో భారతదేశాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకువెడుతున్న నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారతీయ జనతాపార్టీతో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం, పేదరికంలేని ఉన్నతజీవన ప్రమాణాలతో సుపరిపాలన అందించడానికి మీ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషికి కాపు సామాజికవర్గం పూర్తి మద్దతు ప్రకటిస్తున్నదని పేర్కొన్నారు. 2024 లోవలె, 2029 ఎన్నికలలో కూడా మీ వెన్నంటి ఉండాలనే దృఢ నిర్ణయంతో కాపు సామాజిక వర్గం ఉన్నదని తెలియజేస్తూ కాపు సామాజిక వర్గానికి సంబంధించి కొన్ని అంశాలు, సమస్యలను మీ దృష్టికి తీసుకురావాలనే భావనతో వినయ పూర్వక విన్నవిస్తున్నట్టు తెలిపారు.

1) అనేక సామాజిక వర్గాల మేధావులు, సంస్కర్తలు, నాయకులను చిరస్మరనీయులుగా గుర్తించి, గౌరవించడానికి, వారిపేర్లు శాశ్వతం కావడానికి తగిన కార్యాచరణ చేసినందుకు మీకు కృతజ్ఞతలు - అయితే కాపు సామాజిక వర్గానికి చెందిన కన్నెగంటి హనుమంతు, పెరియార్ రామస్వామి నాయకర్, వంగవీటి మోహనరంగా, సీకే నాయుడు, కోడి రామమూర్తి, దాసరి నారాయణరావు, కేవీ రెడ్డి నాయుడు, పుంజాల శివశంకర్ వంటి వివిధ రంగాలలో విస్తృత సేవలందించిన, ప్రసిద్ధులైన మా సామాజికవర్గ నాయకులకు తగు గుర్తింపు, గౌరవం దక్కలేదనే ఆవేదన, బాధ కాపుసామాజిక వర్గంలో ఉన్నది. గొప్పచక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు జయంతి వర్ధంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమంగా చేపట్టాలని కోరారు.

2) వివిధ కుల వృత్తుల సామాజికవర్గాల వారి అభివృద్ధి కోసం, ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రత్యేకంగా ఒక కులవృత్తి అంటూ లేక అన్ని రకాల పనులు చేసుకుంటూ అత్యధిక (90%) శాతం దినసరి కూలీలుగా, సన్న, చిన్నకారు రైతులుగా, కౌలు రైతులుగా, చిరు వ్యాపారులుగా, అసంఘటిత కార్మికులుగా బ్రతుకుతున్న మా సామాజిక వర్గానికి విద్య, ఉద్యోగ, ఉపాధికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

3) కాపు సామాజికవర్గ వెనుకబాటుతనాన్ని సానుభూతితో అర్థం చేసుకుని 2017 లోనే మంజునాథ్ కమిషన్ సిఫార్స్ మేరకు కాపులను బీసీ ఎఫ్ - కేటగిరీగా 5 శాతం రిజర్వేషన్ కల్పించడానికి బిల్లు నెంబర్ 33/2017 శాసనసభలో పాస్ చేయించి, బిల్లును రాష్ట్రపతి ఆమోదానికి పంపగా, కాపులకు రిజర్వేషన్స్ కల్పించడం ఆలస్యం అవుతున్నదని గుర్తించి, సహృదయంతో, కాపులకు న్యాయం చేయాలనే మంచి సంకల్పంతో కేంద్రం కల్పించిన ఈ డబ్ల్యూ ఎస్ కేటగిరీ 10 శాతం రిజర్వేషన్స్ లో కాపులకు 5 శాతం కేటాయిస్తూ యాక్ట్ నెంబర్ 14/2019 గెజిట్ పబ్లికేషన్ చేసి, చట్టం అమలుకు 08-03-2019 తేదీన జీవో నెంబర్ 45/19 కూడా జారీ చేసిన చంద్రబాబుకి మా కాపుజాతి ఎప్పటికీ ఋణపడి ఉంటుందన్నారు.

బిల్లు నెంబర్ : 33/17 అమలు జరిపే వరకు తక్షణమే యాక్ట్ నెంబర్ 14/2019 అమలు చేసి, మానవవనరుల మంత్రివర్యులు నారా లోకేష్ ప్రకటన చేసిన మెగా డి ఎస్సి నియామాకాల్లో కాపులకు 5% రిజర్వేషన్ కల్పించాలని కోరారు.

4) రాష్ట్రంలోని మూడు ప్రాంతాలలో విస్తరించి, వివిధ పేర్లతో పిలువబడుతూ, అత్యధిక సంఖ్యాబలం (సుమారు 18%) కలిగి సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో చాలా వెనుకబడి ఉన్న కాపు సామాజికవర్గ అభివృద్ధి కోసం, ఇతర వెనుకబడిన వర్గాల మాదిరే ఆర్థిక సాయం, సౌకర్యాలు, సబ్సిడీలు, మినహాయింపులు కల్పించి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని విన్నవించు కుంటున్నామన్నారు. కాపు సామాజికవర్గ వాస్తవ జీవన ప్రమాణాలు, క్షేత్ర స్థాయి పరిస్థితులను గుర్తించి (2016-19) కాపు కార్పోరేషన్ ఏర్పాటు చేసి అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

5) 2025- 26 రాష్ట్ర బడ్జెట్లో ఎస్సీ సంక్షేమానికి 18,497 కోట్లు, బీసీ సంక్షేమానికి 39,007 కోట్లు, మైనారిటీ సంక్షేమానికి 4,376 కోట్లు నిధులు కేటాయించి, ఆయా వర్గాల సమగ్ర అభివృద్ధికి తమరు చేస్తున్న కృషిని అభినందిస్తూ రాష్ట్ర జనాభాలో 18% కలిగిన కాపులకు కూడా కనీసం రూ. 10 వేల కోట్లు కేటాయించి, నిధులు విడుదల చేసి గతంలో కాపు కార్పొరేషన్ ద్వారా అమలు చేసిన కాపు భవనాలు, విదేశీ విద్య, పోటీ పరీక్షలు, నైపుణ్య శిక్షణ, సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు, చిరు వ్యాపారాలు వంటి పథకాలతోపాటు తమ ఆకాంక్ష అయిన (పి 4)' పథకంలో భాగంగా ఎం ఎస్ ఎం ఈ, ఎంటర్ప్రెనుర్స్, వర్తక వాణిజ్య, విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాలలో మరిన్ని అభివృద్ధి పథకాలు కార్పోరేషన్ ద్వారా అమలు చేయాలని కోరుతున్నామన్నారు. నామినేటెడ్ పదవులు, రానున్న స్థానికసంస్థల ఎన్నికలలో తగు భాగస్వామ్యం కల్పించాలని కోరారు.


6) కేంద్రం జనగణన, కులగణనతో చేపట్టడాన్ని స్వాగతిస్తూ, కాపుల(కోస్తాకాపు, తెలగ, బలిజ, ఒంటరి) వాస్తవ సంఖ్యాగణనతో పాటు కాపుల ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల గణన చేపట్టి మా వాస్తవ వెనుకబాటుతనాన్ని బట్టే మాకు రిజర్వేషన్లు, ఆర్థిక సహాయ, సహకారాలు కల్పించమని కోరుచున్నాము.

7) కాపు సామాజికవర్గ సమస్యలను ఒక కుల సమస్యగా చూడకుండా రాష్ట్ర జనాభాలో సుమారు 18% ప్రజల సమస్యగా గుర్తించి, సీఎం ఆకాంక్ష "వెల్త్, హెల్త, హ్యాపీ" రాష్ట్ర నిర్మాణంలో కాపుజాతికి సముచిత స్థానం ఇవ్వాలని, రాష్ట్ర సమృద్ధ అభివృద్ధి, సంక్షేమం, సంపద సృష్టి, ఉత్పత్తి, వనరుల కల్పన, 2029 నాటికి పేదరికంలేని రాష్ట్ర నిర్మాణంలలో అన్ని సామాజిక వర్గాలతో పాటు, కాపులకు కూడా తగు భాగస్వామ్యం కల్పించాలని ఆశిస్తున్నామన్నారు.

8) తక్కువ సంఖ్యాబలం కలిగిన సామాజిక వర్గాలు కూడా పోరాడి తమ హక్కులు, అవసరాలు సాధించుకుంటున్న తరుణంలో గతంలో ఉన్న సౌకర్యాలు 1909-1956 వరకు ఉన్న రిజర్వేషన్స్, మాజీ సీఎం దామోదరం సంజీవయ్య ముఖ్యమంత్రిగా జీవో ఎం ఎస్ నెంబర్ 3250/61 ద్వారా కల్పించిన రిజర్వేషన్స్ (1961-1966) వరకు, అప్పటి కోట్ల విజయభాస్కర రెడ్డి ప్రభుత్వం 1994 లో జారీ చేసిన జీవో 30/94, తమరు గతంలో పాస్ చేసిన బిల్లు నెంబర్ 33/2017 మరియు యాక్ట్ నెంబర్ 14/2019 అమలు చేయించుకోలేని పరిస్థితులను గమనంలోకి తీసుకోవాలనికోరారు. ఉత్తరాంధ్ర తెలగాలు, రాయలసీమ బలిజల పరిస్థితులు మరింత దయనీయంగా ఉన్నాయని, వారికి మేలు చేసే ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

రాష్ట్ర సామాజికవర్గాల కూర్పు, వాస్తవ పరిస్థితులు, సమస్యలపై స్పష్టమైన అవగాహన, ఆలోచన ఉన్న చంద్రబాబు, కాపుసామాజిక వర్గాన్ని ఒక తాటిపైకి తెచ్చి కూటమి కూర్పు, కూటమి ఘన విజయంలో కీలకపాత్ర పోషించిన పవన్ కళ్యాణ్ మాత్రమే మా సామాజిక వర్గానికి తగు న్యాయం చేయగలరని మా "ఆశ, ఆకాంక్ష, విశ్వాసం" అని పేర్కొన్నారు. అభివృద్ధి నిరోధక, ఆరాచక, దోపిడీ ప్రభుత్వాన్ని కూలదోయాలన్న తమ పిలుపు, కాపు సామాజికవర్గం పెద్దన్న పాత్ర పోషించాలన్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుతో గత ఎన్నికలలో అందరి అంచనాలు మించి 95% కాపులు కూటమి కోసం పనిచేసిన వాస్తవాన్ని తమరు గుర్తించారనే భావిస్తున్నాము. తెలుగు దేశం నేత్రుత్వంలోని కూటమికి మద్దతుగా నిలిచినందుకు, కాపు సామాజికవర్గం గర్వించేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నట్టు వివరించారు.

## వైభవంగా కాత్యాయనీ వ్రతం



**లక్కవరపుకోట, ఆగస్టు 6: మేజర్ న్యూస్:** మండల కేంద్రం లోని సంగం వీధిలో గల శ్రీ పట్టా లమ్మ తల్లి ఆలయం లో మంగళవారం రాత్రి అమ్మ వారికి ప్రత్యేక పూజలు ననిర్వహించారు అలాగే కాత్యాయనీ వ్రతం మహిళల చేత వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ఆధ్వర్యంలో భక్తి శ్రద్దలతో వైభవం గా నిర్వహించారు శ్రావణ మాసం సందర్భంగా పలు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా కాత్యాయనీ అమ్మ వారు అంటే ఎవరు ఈ అవతారం యొక్క విశేషాలు భక్తులకు శ్రీ హరి శర్మ తెలియజే శారు కాత్యాయన అనే పేరు గల ముని తపస్సు చేసి పార్వతి దేవుని తనకు కుమార్తె గా జన్మించాలని కోరుకోగా పార్వతీ మాత కాత్యాయన మహర్షి కోరిక మేరకు అతని కుమార్తె గా జన్మించి కాత్యాయనీ మాత గా ప్రసిద్ధి చెందింది అనే కాత్యాయనీ వ్రతం చేయడం వలన కుజ దోస నివారణ జరిగి పెళ్లి కాని వనితలకు వివాహయోగం కలుగును అని అమ్మ వారి కృప పొందిన వారు నిండు సౌభాగ్యములు పొందుతారని శ్రీ హరి శర్మ తెలిపారు.

# విద్య, ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ



**నరసన్నపేట, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆరోగ్యం అందించే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి. కాంతారావు అన్నారు. బుధ వారం జిల్లా పర్యటనలో భాగంగా నరసన్న పేట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సచివాలయం 4 పరిధిలోని చిన్న బొరిగివలస, దేశివానిపేట అంగన్వాడి కేంద్రాలు, ప్రజా పంపిణీ వ్యవస్థ నిత్యావసర దుకాణాల సరుకుల పంపిణీని విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని రేషన్ దుకాణంలో సరుకుల పంపిణీలో కొలతలు ఏమైనా తేడా ఉన్నదా, ఎంత మేర సరుకులు నిల్వ ఉన్నవి తదితర అంశాలపై నిశితంగా చూశారు. ప్రజలకు సులువుగా అర్థమయ్యేలా సరుకుల పంపిణీని సూచిక పట్టికలో వివరాలు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలో స్టోర్ రూమ్ లో సరుకుల నిల్వలు, రిజిస్టర్ల నిర్వహణ, కోడిగుడ్ల నిల్వలు సక్రమంగా ఉన్నవి లేనిది తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న పోషక ఆహారాన్ని , వంటకాలను ఆహార భద్రతాధికారి కె.లక్ష్మీ తో తనిఖీలు నిర్వహించి సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా అమలు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో నాణ్యమైన విద్య, మంచి పౌష్టికాహారం అందే విధంగా పర్యవేక్షించేందుకు ఆహార కమిషన్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆకు కూరలు, సాంబార్లో క్యారెట్ ఉండే విధంగా జాగ్రత్తలు పాటించాలని కోరారు. రేషన్ దుకాణంలో సరుకుల నిల్వలు, రిజిస్టర్‌ల నిర్వహణను పరిశీలించి వివరాలపై ఆరా తీశారు. రిజిస్టర్ లోని సరుకుల వివరాలు, గోదాంలోని సరుకులు తూనిక ప్రకారం సరిపడా ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడనుంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ను సందర్శించారు. విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన వంటకాలను రుచి చూశారు. స్వయంగా విద్యార్థులను వడ్డించి ప్రతిరోజూ మెనూ ప్రకారం సక్రమంగా నాణ్యమైన భోజనం అందిస్తున్నది లేనిది పరిశీలించారు. విద్యార్థులకు వండిపెట్టిన గుడ్ల రంగు మారడాన్ని గుర్తించి సంబంధిత గుడ్లు సరఫరా ఏజెన్సీ తో మాట్లాడి ఎప్పటికప్పుడు నాణ్యమైన గుడ్లను సరఫరా చేయాలని సూచించారు. విద్యార్థులకు వంటకాల వడ్డించే ముందు ఆహార నాణ్యతను తప్పకుండా పరిశీలించాలని హెచ్ఎం ను ఆదేశించారు.

**క్రమ శిక్షణతో కూడిన విద్య అభ్యసించాలి**

విద్యార్థులు క్రమ శిక్షణతో కూడిన విద్య అభ్యసించిన్నప్పుడే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి. కాంతారావు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను బుధవారం సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకుని, క్రమశిక్షణ, పట్టుదలతో ఎంచుకున్న రంగంలో కలలను సాకారం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఏకాగ్రత, కఠోర సాధనత శ్రమిస్తే ఆశించిన ఫలితం దానంతట అదే వస్తుందని విద్యార్థుల్లో చైతన్యాన్ని నింపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందరికీ విద్యా అందించాలనే లక్ష్యంతో అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. పేదరికం కారణంగా ఏ ఒక్కరూ విద్యకు దూరం కాకూడదని రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చడంతోపాటు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. పాఠశాలల్లో సమస్యలు, మెనూలో లోపాలు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి గుంటసూర్య ప్రకాష్ , తూనికలు కొలతల అధికారి ఎ.బలరాం, నోడల్ అధికారి పి.మణిమ్మ, మండల విద్యాశాఖ అధికారి యు.శాంతా రావు , గర్ల్స్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ డి.రమాదేవి, మధ్యాహ్నం భోజన పథకం పర్యవేక్షకులు డి. కూర్మరావు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పైడి వెంకటరావు , సి డి పి ఓ ఆర్. శోభా రాణి, పౌర సరఫరాల ఉప తాసిల్దార్లు రామకృష్ణ, జాఫర్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు సుడిగాలి పర్యటన



**నరసన్నపేట, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు బి కాంతారావు బుధవారం సుడిగాలి పర్యటన నిర్వహించారు. పట్టణంలోని రేషన్ షాపులు అంగన్వాడి కేంద్రాలు పరిశీలించారు. రేషన్ షాపులలో ఉన్న నిల్వలు, అందుబాటులో ఉన్న సరుకులు వివరాలను అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించవలసిందిగా ఆదేశించారు. వినియోగదారులకు అందించే తూకం కచ్చితంగా ఉండాలని, సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న నిల్వలను పరిశీలించి రికార్డుల వివరాలు సరి చూశారు. తేడాలున్నట్టు గమనించి హెచ్చరించారు. స్థానిక గవర్నమెంట్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాల్సిందిగా ఆదేశించారు. విద్యార్థులతో కాసేపు ముచ్చటిస్తూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, తనతో పాటు చాలామంది అధికారులు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నారని 8వ తరగతి నుంచి ఉన్నత లక్ష్యాలతో చదువుపై ఆసక్తి కొనసాగాలని విద్యార్థులకు సూచించారు. ఆయనతో పాటు మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు, రెవెన్యూ అధికారులు, తూనికలు కొలతలు అధికారులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పైడి వెంకట్రావు, ఉపాధ్యాయులు ఉన్నారు..

## బిడ్డకు తల్లిపాలు శ్రేష్టం



**నందిగాం, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** బిడ్డ పుట్టిన ఆరు నెలల వరకు తల్లి పాలు పెట్టాలని అవి శ్రేష్టమని ఐసీడీ ఎస్ సూపర్వైజరు జలజాక్షి అన్నారు. మండలం ఉయ్యాలపేట అంగన్వాడీ కేంద్రంలో మంగళ వారం జరిగిన 'తల్లిపాల వారోత్సవాలు' కార్యక్ర మంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్వాడీ కార్యకర్త లు పాల్గొన్నారు.

## వర్షిని నర్సింగ్ కళాశాల విద్యార్థులచే అవగాహన ర్యాలీ...




**నరసన్నపేట, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** నరసన్నపేటలోని వర్షిని నర్సింగ్ కళాశాల విద్యార్థులు తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా వర్షిని నర్సింగ్ కళాశాల డైరెక్టర్ పి మోహన్ రావు ఆధ్వర్యంలో బుధవారం కళాశాల నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు తల్లిపాలు బిడ్డల ఆరోగ్యానికి సురక్షితమని, ప్రతి తల్లి తమ బిడ్డలకు తప్పనిసరిగా తన పాలు అందించాలని, తల్లిపాలు అమృతం లాంటివని, బిడ్డ ఆరోగ్యానికి ఔషధమ అంటూ నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. నర్సింగ్ విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ దుకాణంలో చోరీ - నగదు అపహరణ



**పలాస, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** కాశీబుగ్గ కేటి రోడ్డు లో గల బాలాజీ సెల్ ఫోన్ దుకాణంలో మంగళవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. దుకాణంలో ఉన్న రూ. 1.20 లక్షల నగదు అపహరించారు. కాశీబుగ్గ పోలీసులు, బాధితులు కథనం మేరకు పలాస మండలం బ్రాహ్మణతర్ల గ్రామానికి చెందిన నిమ్మన షణ్ముఖరావు కాశీబుగ్గ కేటి రోడ్డులో బాలాజీ సెల్ ఫోన్ సర్వీసింగ్ సెంటర్ దుకాణం గత 15 ఏళు ్ళగా నిర్వహిస్తున్నారు. గత రెండు నెలలుగా సెల్ ఫోన్ సర్వీసింగ్ దుకాణం ముందు తాత్కాలిక టిఫిన్ దుకాణం కూడా పెట్టారు. ఇదిలా ఉండగా బుధవారం ఉదయం ఆరు గంటల సమయంలో టిఫిన్ దుకాణం తెరిచేందుకు నిమ్మన షణ్ముఖరావుతో పాటు వాళ్ళ అన్నయ్య యువరాజ్ రాగా సెల్ ఫోన్ సర్వీసింగ్ దుకాణానికి వేసిన తాళాలను పగల కొట్టి టిఫిన్ దుకాణం సమీపంలో పడి ఉండడం చూసే సరికి సర్వీసింగ్ దుకాణాంలో ఉంచిన నగదు చోరీ జరిగినట్లు గుర్తించి కాశీబుగ్గ పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలాన్ని కాశీబుగ్గ సిఐ సూర్యనారాయణ, శ్రీకాకుళం క్లూస్ టీం పరిశీలించి వేలి ముద్రలను సేకరించారు. అలాగే పలాసలో ఉంటున్న జినగ గోపాల్ కు సంబంధించిన టైలరింగ్ దుకాణం ఉంది. అదే సమయంలో కేటి రోడ్డు స్టైలిస్ట్ టైలరింగ్ దుకాణంలో చోరీ జరిగింది. కేవలం కుట్టిన మూడు జతల బట్టలు దొంగ తనం జరిగినట్లు బాధితుడు తెలిపారు. అక్కడ కూడా క్లూస్ టీం వేలిముద్రలను సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కాశీబుగ్గ సీఐ పి సూర్యనారాయణ తెలిపారు.

## సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించండి



**రావికమతం, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించాలని ఎండిఓ ఎన్. సీతారామస్వామి ఆదేశించారు. ఇటీవల సచివాలయాలకు బదిలీపై వచ్చిన సిబ్బందితో ఆయన బుధవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాలకు, రేషన్ కార్డులో చేర్పులు మార్పులకు, వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలకు, రెవెన్యూ కు సంబంధించి ముటేషన్ లు, తదితర సేవలు కు సచివాలయాల ద్వారానే దరఖాస్తు చేయాల్సి ఉన్న విషయం తెలిసిందేనన్నారు. ఈ కారణంగా సిబ్బంది ఆయా గ్రామాల ప్రజలకు నిర్ణీత సమయంలో అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని తెలిపారు.పి 4, వర్క్ ఫ్రం హెూం ల సర్వేలకు సంబంధించి ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఆదేశాలు కు సమాధానాలు ఇవ్వాలని సూచించారు.

## తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం



**దేవరాపల్లి, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** పసిబిడ్డకు తల్లిపాలే రక్షణ కవచమని, అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించాలని సిడిపిఓ లలిత కుమారి అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రం దేవరాపల్లిలోని వెలుగు కార్యాలయంలో బుధవారం తల్లిపాలు ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ వైద్యాధికారిణి వనజ మాట్లాడుతూ తల్లిపాల ఉపయోగాలు గురించి గర్భిణీ స్త్రీలకు బాలింతలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ మాలిబాబు, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాములమ్మ, మహిళా సంరక్షణ కార్యదర్శులు సంధ్యారాణి, దేవరాపల్లి సెక్టర్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ దేవి తల్లి అమ్మవారిని దర్శించుకున్న బొడ్డేడ



**మునగపాక, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** మండలంలోని ఉమ్మలాడ గ్రామంలో శ్రీ దేవి తల్లి అమ్మవారి నూతన ప్రారంభోత్సవం లో వైసిపి రాష్ట్ర కార్యదర్శి, అరకుపార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్, ఎంపీటీసీ మొల్లేటి కృష్ణవేణి నారాయణరావు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు, వీరికి ఆలయ కమిటీ ప్రతినిధులు స్వాగతం పలికి, తీర్థ ప్రసాదాలు అందజేసి, చిరు సత్కారం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పల్లి అప్పలనాయుడు, మొల్లేటి శంకర్, శతివాడ శ్రీను, పల్లె శ్రీనివాసరావు, మొల్లేటి నాయుడు, పల్లి రాజు, పల్లి నరసింగరావు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఆగస్టు 15 నుంచి ఉచిత బస్ ప్రయాణం



**మునగపాక, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** మండలంలో చూచుకొండ, గణపర్తిగ్రామాల్లో రాష్ట్రతెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు,జిల్లా జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్ పాల్గొని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు, తల్లికి కి వందనం, ఉచిత గ్యాస్, అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15నుంచి మహిళకు ఉచిత బస్, వంటి పథకాలతో కూటమి ప్రభుత్వం ప్రజలకు పథకాలు అందజేస్తుందన్నారు,పెంటకోట విజయ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాండ్రేగుల శంకర్ , యూనిట్ ఇన్చార్జి కర్రి రామనాగేశ్వరరావు, యూనిట్ ఇన్చార్జి మణికంఠ, చూచుకొండ గ్రామ శాఖ అధ్యక్షులు కాండ్రేగుల గణేష్, గణపర్తి గ్రామ శాఖ అధ్యక్షులు ఆడారి గోపి , మొల్లేటి భాస్కర్ , చదరం శంకర్ , యల్లపు శంకర్, కాండ్రేగుల దిలీప్, బొడ్డేడ నర్సింగరావు, కాండ్రేగుల చిన్న, దారబాబు తదితరులు పాల్గొన్నారు.

## అదాని స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని నిరసన



**దేవరాపల్లి, ఆగస్టు 6 మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అదాని స్మార్ట్ మీటర్ల బిగిస్తూ ప్రజలకు కరెంటు షాక్ ఇస్తున్నారని, ట్రూ అప్ చార్జీలు పేరుతో కరెంట్ మీటర్ల భారం ప్రజలపై మోపడం సరైంది కాదని. సిపిఎం మండల కార్యదర్శి బి.టి దొర అన్నారు. మండలంలోని చింతలపూడి పంచాయతీలో కోరాడ గ్రామంలో మంగళవారం రాత్రి కొవ్వొత్తులతో నిరసన చేపట్టి, మా జీవితాలు చీకట్లో ఉంచొద్దని , రైతులకు నష్టం కలిగించే స్మార్ట్ మీటర్ల బిగింపును వెంటనే రద్దు చేయాలని కోరారు. అనంతరం కరెంట్ బిల్లు ప్రతులను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో జన్ని దేముడు, మూలగుమ్మి, ఎర్రి నాయుడు, ఇరుట ఈశ్వరరావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు క్యాప్సిల్ కోర్స్ సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ




**దేవరాపల్లి, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** విద్యార్థినులుపై జరిగే దాడులు, ఈవ్ టీజింగు, ఆకతాయిల వేధింపులు, లైంగిక దాడులను ప్రతిఘటించి, వారి దాడులను త్రిప్పి కొట్టేందుకు వారు తప్పనిసరిగా ఆత్మరక్షణ మెలుకువలు నేర్చుకోవాలని దేవరాపల్లి ఎస్ఐ వి.సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు బుధవారం 'క్యాప్సిల్ కోర్స్ సెల్ఫ్ డిఫెన్స్ ఇన్ స్కూల్స్' పేరిట అవగాహన కల్పించారు. కరాటే కోచ్ గెడ్డం నగేష్, అమ్మాయిలకు ఆత్మరక్షణ మెలకువలను నేర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఈ తరహా శిక్షణతో విద్యార్థినులలో ఆత్మన్యూనత భావం పోగొట్టి, తమను తాము రక్షించేందుకు అవసరమైన ఆత్మ విశ్వాసం, ధైర్యం వస్తుందని, తద్వారా తమను రక్షించేందుకు ఎవరి కోసం వేచి చూడకుండా తామే వారిని ప్రతిఘటించి, రక్షించుకోవచ్చునన్నారు. ఈ శిక్షణ కోసం ఉపాధ్యాయులు కూడా ప్రాధాన్యతనివ్వాలని కోరారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమ, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపక బృందం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బొత్సకు అమ్మవారి గుడి ప్రారంభోత్సవ ఆహ్వానం



**మునగపాక, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** మండలంలో ఉమ్మలాడ గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీదేవి తల్లి అమ్మవారి గుడి ప్రారంభోత్సనకు , మాజీ మంత్రి , ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ కు ఆలయ ప్రతినిధులు పల్లి శ్రీనివాసరావు, మొల్లేటి శంకర్, కొరోతి విజయ్ కుమార్, పల్లి పైడిరాజు, ఆహ్వాన పత్రం అందజేశారు, మాజీ మంత్రులు గుడివాడ అమర్నాథ్, ఎలమంచిలి వైసిపి సమన్వయకర్త, కరణం ధర్మశ్రీ, అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్, కు ఆహ్వానాలు అందించారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దాసరి అప్పారావు, మొల్లేటి శంకర్, మొల్లేటి అభి, కాండ్రేగుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి పసల్ పథకంపై రైతులకు అవగాహన



**దేవరాపల్లి, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి ఫసల్ పథకం ( పంటల బీమా పథకం ఖరీఫ్ -2025) పై మండల వ్యవసాయాధికారి ఎల్ వై కాంతమ్మ రైతులకు అవగాహన కల్పించారు. మండలంలోని చేనులపాలెం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.మన జిల్లాలో ప్రదాన పంట అయిన వరి పంటను పంటల భీమా క్రింద కేంద్ర ప్రభుత్వం వారు చేర్చారు. వరి పంటకు ఇన్సూరెన్స్ కట్టుకోవడానికి లాస్ట్ డేట్ 2025 అక్టోబర్ 15. ఒక రైతు ఒక ఎకరానికి - 84 రూపాయలు భీమా ప్రీమియం కట్టాలని పంటల భీమా పథకం ఖరీఫ్ - 2025 ముఖ్య ఉద్దేశమన్నారు. తుపానులు, కరువు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యంలు వల్ల పంట దిగుబడి నష్ట పోయిన రైతులకు ఉపయోగం ఉంటుందన్నారు. గ్రామ యూనిట్ గా పంట కోత ప్రయోగాలు చేసి, అలా చేసిన పంట కోత ప్రయోగాలలో వచ్చిన దిగుబడులు ఆధారముగా పంటలభీమా పొందడం అన్నారు.బ్యాంకు ల్లో పంట రుణాలు తీసుకోకుండా ఉన్న రైతులు అందరూ పంటల భీమా చేయించు కోవాలని, రైతులు తమ సమీప కామన్ సర్వీసెస్ సెంటర్ ( సి ఎస్ సి ), అలాగే సమీప గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ దగ్గర అయినా, పోస్టు ఆఫీసు ద్వారా అయిన పంటల భీమా చేసుకోవచ్చు అన్నారు. ముఖ్యంగా మధ్యవర్తులు కాని దళారులు చెప్పే మాటలు విని మోస పోకుండా , స్థానిక రైతు సేవా సిబ్బందిని సంప్రదించి స్పష్టంగా విషయం తెలుసుకోవాలని వ్యవసాయ అధికారి శాంతమ్మ రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్ కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ ఇవ్వాలి

## - తమ శ్రమను గుర్తించి న్యాయం చేయాలని విజ్ఞప్తి



**నరసన్నపేట, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు అధ్యాపకులకు కూడా ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే ఉత్తమ ఉపాధ్యాయ అధ్యాపక అవార్డులను ఇవ్వాలని ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ యూనియన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గంగు మన్మధరావు కోరారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ విద్యా వ్యవస్థ లో అక్షరాస్యతలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ పాత్ర కీలకమన్నారు. గవర్నమెంట్ స్టూడెంట్స్ కన్నా.. గవర్నమెంట్ టీచర్స్, లెక్చరర్స్ కన్నా.. ప్రైవేట్ స్టూడెంట్స్.. ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ అధికమన్నారు. తమకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే ఉత్తమ ఉపాధ్యాయ, అధ్యాపక అవార్డుల ఎంపికలో ప్రైవేటు ఉపాధ్యాయులను, అధ్యాపకులను కూడా చేర్చాలని కోరారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల అధ్యాపకులతో పాటు ప్రైవేట్ ఉపాధ్యాయులు అధ్యాపకుల సమిష్టి కృషితోనే విద్యావ్యవస్థలో సమూల మార్పులు వస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖా మంత్రి, విద్యా శాఖ కమీషనర్, అన్ని స్థాయిల విద్యా శాఖాధికారులు జోక్యం చేసు కుని ప్రైవేట్ ఉపాధ్యాయుల అధ్యాపకుల కృషిని గుర్తించి ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఉత్తమ అవార్డులు ఇవ్వాలని కోరారు.ప్రతి ఏడాది సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉపాధ్యాయ సేవలకుగానూ అవార్డులు ఇవ్వడం ఆనవాయితీగా వస్తోందన్నారు. కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు మాత్రమే అని కమిషనర్ ఉత్తర్వులు ఇచ్చారన్నారు. అటెండర్ స్థాయి ఉద్యోగి పిల్లల నుండి అఖిల భారత సర్వీసెస్ లో పనిచేసే వారి పిల్లల వరకు విద్యాబుద్ధులు నేర్పి నీట్, ఐఐటి జెఈఈ మైన్స్, ఎంసెట్ వంటి పోటీ పరీక్షలలో పదవ, ఇంటర్మీడియట్ వంటి పరీక్షలలో ఉత్తమ ర్యాంకులకు కారకులు ప్రయివేట్ టీచర్స్, లెక్చరర్స్ కాదా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ శ్రమను గుర్తించాలని కోరారు. ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా ఉత్తమ ఉపాధ్యాయ, అధ్యాపక అవార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయనతోపాటు జిల్లా అధ్యక్షులు నాగశివ, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రూటర్స్ చక్కగా వినియోగించుకోవాలి



**నందిగాం, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** నందిగాం,మండలంలో ఉన్న పాఠశాలలకు పంపిణీ చేస్తున్న రూటర్స్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చక్కగా వినియోగించుకునే విధంగా చూడాలని ఎమ్మా ర్సీలకు రూటర్స్ పరిశీల కుడు ఏసుబాబు కోరారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మార్సీల తో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నెట్ సేవలకు రూటర్స్ ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. మండలం లో రిమోట్ ప్రాంతం లో కూడా నెట్ సేవలు లాభం అవుతాయి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో జి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యలో మార్పులపై విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాలి

### ఇంటర్ విద్య ఇన్ చార్జి డీవీఈవో దుర్గారావు



**పలాస, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** ఇంటర్మీడియట్ ప్రథమ ఏడాదిలో వచ్చిన మార్పులు,మారిన సిలబస్ పై విద్యార్థులకు అవగాహన కల్పించి ఆ దిశగా వారిని సన్నద్ధం చేయాలని ఇంటర్ విద్య ఇన్ చార్జి డీవీఈవో (ఆర్ఐవో) దుర్గారావు అధ్యాపకులకు సూచించారు.పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం సందర్శించిన ఆయన ప్రణాళికాబద్ధ బోధనతో మంచి ఫలితాల దిశగా శ్రమించాలన్నారు.సమయాన్ని సద్వినియోగం చేసుకొని,సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలని విద్యార్థులకు హితవు పలికారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కుప్పిలి నరసింహమూర్తి,అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఐతంలో మెగా వైద్య శిబిరం



**టెక్కలి, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** స్థానిక ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కిమ్స్ ఆసుపత్రి, శ్రీకాకుళం సహకారంతో “హృదయ సంబంధిత వైద్య పరీక్షల శిబిరం”బుధవారం ఐతం ప్రాంగణంలో నిర్వహించారు. ఈ శిబిరంలో కళాశాలలోని ఉద్యోగులు కు ఉచితంగా బిపి, షుగర్, ఈసీజీ, టుడి-ఎకో వంటి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వర రావు, ప్రిన్సిపాల్ డా. ఎ.ఎస్. శ్రీనివాసరావు పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా డైరెక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ కళాశాలలో ఇటువంటి శిబిరాలు నిర్వహించడం వలన సిబ్బంది ముందుగానే తమ ఆరోగ్య పరిస్థితులు తెలుసుకోవడం ద్వారా ముందు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్య సమస్యలు నుండి బయట పడొచ్చునని ఆశాభావం వ్యక్తం చేశారు.కిమ్స్ హాస్పిటల్ వైద్యులు డా. సత్విక్, క్యాంప్ కోఆర్డినేటర్లు గోపి మరియు రాజశేఖర్ తమ వైద్య బృందంతో కలిసి శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐతం ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎస్.వి. మారుతి ప్రసాద్ సమన్వయం చేశారు.

## సైకాలజిస్ట్ సూర్యారావుకి స్వామి వివేకానంద జాతీయ పురస్కారం



**ఆమదాలవలస, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం పబ్లిక్ లైబ్రరీ ఏసి హాల్ వేదికగా బుధవారం జరిగిన శ్రీ ఫౌండేషన్ 7వ వార్షికోత్సవము మరియు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి, దేశం నలుమూలల నుంచి విచ్చేసిన ఆయా రంగాల్లో ఉన్న ప్రముఖులు , విశిష్ట అతిథులు తన ప్రసంగాల్లో శ్రీ ఫౌండేషన్ సేవా మార్గాన్ని కొని ఆడారు, ఈ వేడుకలలో శ్రీకాకుళం జిల్లా, బూర్జ మండలం, ఓపివాడ వెంకంపేట గ్రామానికి చెందిన ప్రముఖ సైకాలజిస్ట్ బుడుమూరు సూర్యారావుకి ఆయా రంగాల్లో చేసిన సేవలకు గుర్తింపుగా సంస్థ నిర్వాహకులు, శ్రీ ఫౌండేషన్ చైర్మన్ బగాది శ్రీరామ్ మూర్తి, ముఖ్యఅతిథి శ్రీ నెల్లి గురుదేవ్ జి, కృష్ణా కాలేజ్ ప్రిన్సిపల్ మరియు గౌరవ సీఈవో శ్రీ శివ శంకర్ సైకాలజిస్ట్ సూర్యరావుకి, మెమెంటో ,సర్టిఫికేట్ మరియు దుస్సాలువాతో సత్కరించడం జరిగింది. శ్రీ ఫౌండేషన్ చైర్మన్ బాగాది శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ సైకాలజిస్ట్ సూర్యారావు కౌన్సిలింగ్ క్లాస్ లు నిర్వహిస్తూ, ఆయా కళాశాలలో , స్కూల్స్ లో, విద్యార్థిని, విద్యార్థులకు, సెల్ ఫోన్ మరియు టీవీ, మాదకద్రవ్యాలు , జూదము, మధ్యము, ఇతర మత్తు పదార్థాల నుండి విముక్తి చేయడం, సోషల్ మీడియా, బెట్టింగ్ యాప్ లపై అవగాహన సదస్సు నిర్వహించడం , మహిళలకు శక్తి ఆప్ పై అవగాహన కల్పించడం, ద్వారా,విద్యార్థులను ఉన్నతమైన,ఉత్తమమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో, ఆయన కృషి ఎనలేనిదని నిర్వాహకులు తెలియజేశారు ,అందుకే ఆయన చేసిన కృషికుగాను శ్రీ స్వామి వివేకానంద జాతీయ పురస్కారము ఇవ్వడము జరిగిందని నిర్వాహకులు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ రంగాల నుంచి వచ్చిన ప్రముఖులకు నిర్వాహకులకు అవార్డు ఇచ్చినందుకు సైకాలజిస్ట్ బుడుమూరు సూర్యారావు ధన్యవాదాలు తెలియజేశారు.

## వ్యవసాయ అన్ని పంటలకు ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేయించుకోవాలి



**సారవకోట, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** ధర్మ లక్ష్మీపురం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ అధికారి కె సి హెచ్ వెంకట్రావు నిర్వహించగా వ్యవసాయ శాఖ ఏడి నరసన్నపేట ఎల్వి మధు హాజరైనారు ఈ కార్యక్రమానికి క్షేత్రస్థాయిలో రైతులు హాజరైనారు అనంతరం రైతులతో సమావేశం నిర్వహించి వ్యవసాయ అన్ని పంటలకు రైతులు ఇన్సూరెన్స్ చేయించుకుంటే ప్రకృతి వైపరీత్యాలు వలన కలిగిన నష్టాలను ప్రభుత్వము గుర్తించి నష్ట పరిహారం చెల్లిస్తుందని తెలియజేశారు అనంతరం ప్రస్తుతం పండించిన వరి పంటలకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాసింగి సర్పంచ్ పురిటి రంజిత్ స్థానిక టిడిపి యువ నాయకులు డి జయరామ్ రైతులు పాల్గొన్నారు

వరుణ దేవుడా కరుణించు – ఆయకట్ట రైతుల వేడుకోలు



**రావికమతం, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** ఈ ఏడాది కళ్యాణపు లోవ రిజర్వాయర్ ఆయా కట్టు భూములలో ఖరీఫ్ సాగు వరుణుడి కటాక్షం పైనే ఆధారపడి ఉంది. రిజర్వాయర్ కింద 4484 ఎకరాలు ఆయకట్టు ఉంది. ఈ భూముల లో పంటలు పుష్కలంగా పండేందుకు 90 రోజులపాటు రోజుకు రెండు క్యూసెక్కులు చొప్పున సాగునీరు కాలువలోకి విడుదల చేయాల్సి ఉంది. అయితే ప్రస్తుతం ఈ రిజర్వాయర్లో నిల్వ ఉన్న 0.2 టీఎంసీల నీరు కేవలం 30 రోజులకు మాత్రమే సరిపోతుంది. 0.5 టిఎంసి నీరు రిజర్వార్లో ఉన్న ఎడల 90 రోజులు నిరంతరంగా సాగుకు నీరు నిరంతరంగా అందించగలమని రిజర్వాయర్ ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఈ ఖరీఫ్ లో రావికమతం మండలంలో జూన్ జూలై నెలలో సాధారణ వర్షపాతం 299.9 మిల్లీమీటర్ల కాగా 319.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది దురదృష్టవశాత్తు క్యాచ్ మెంట్ ఏరియాలో వర్షాలు కురవకపోవడంతో రిజర్వాయర్ లోకి నీరు చేరలేదు ఫలితంగా ప్రస్తుతం 0.2 టిఎంసి నీరు మాత్రమే నిల్వ ఉంది. ఈ నేపథ్యంలో క్యాచ్ మెంట్ ఏరియాలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ఆయకట్టు రైతులు వరుణుడు ను ప్రార్థిస్తున్నారు.

## ఓవర్ లోడ్ వాహనాలు

## అధికారుల పర్యవేక్షణలో చెక్ పోస్ట్ ఏర్పాటు

**నర్సీపట్నం, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** ఇటీవల కాలంలో మాకవరపాలెం పయనీర్ కంపెనీ కు అధిక లోడుతో వాహనాల తిరగడం వల్ల రహదారులు బ్రిడ్జిలు దెబ్బతినడం గమనించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటూ రంగంలోకి దిగారు. భారీ నష్టం జరగకముందే మేలుకోవాలనే ఉద్దేశంతో తక్షణమే ఓవర్ లోడ్ తో వెళ్తున్న వాహనాలను అరికట్టాలని అధికారులను ఆదేశించారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు మాకవరపాలెం మండలం వెంకన్నపాలెం వద్ద చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశారు ఓవర్ లోడ్ తో వెళ్తున్న వాహనాలు తనిఖీ చేసేందుకు పోలీసులు .ఆర్టీవో ఇన్స్పెక్టర్లు వెంకట్రావు. ఎస్వీఆర్ మూర్తి అప్పన్న పోలీస్ సిబ్బంది 24 గంటలు తనిఖీలు నిర్వహిస్తారని నర్సీపట్నం ఆర్టీవో ఎన్ రమేష్ తెలిపారు. బుధవారం వాహనాలు తనిఖీలు చేసి రికార్డులు పరిశీలన చేశారు. పయనీర్ కంపెనీ కు సరఫరా చేస్తున్న సరుకు అధిక లోడుతో రావడం వల్ల రోడ్లు. బ్రిడ్జ లు దెబ్బతిన్నాయని పరిస్థితిని గమనించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు అనకాపల్లి ఎమ్మెల్యే కొంతాల రామకృష్ణ ఆర్ అండ్ బి అధికారులు ఆర్టీవో అధికారులు పోలీసు లతో కలిపి తనిఖీలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఎట్టి పరిస్థితుల్లోనూ కూడా అధిక లోడుతో వాహనాలు తిరగరాదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశించడంతో తాత్కాలిక చెక్ పోస్ట్ ను అధికారులు ఏర్పాటు చేశారు. ప్రతి వాహనాన్ని రికార్డులు తనిఖీ చేసి పంపిస్తామని ఆర్టీవో తెలిపారు. వాహనదారులు గమనించి ఎట్టి పరిస్థితి లోను అధికలోడ్ తో వాహనాలు తిప్పవద్దని అందరూ సహకరించాలని కోరారు.





## అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



**సబ్బవరం, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం మొగలి పురం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో తల్లి పాలు వారోత్సవాలు కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఐసిడి ఎస్ మరియు సత్యం కాలేజీ ఆఫ్ నర్సింగ్ వారి సౌజన్యంతో తల్లిపాల ప్రాముఖ్యత గురించి నాటిక రూపంలో తెలియజేయడం జరిగింది తల్లిపాల వల్ల అప్పుడే పుట్టిన పిల్లలకు ఎంతో ఉపయోగమైనది తెలియజేయడం జరిగింది పిల్లల తల్లులు ఆరు నెలల వరకు పిల్లలకు తల్లిపాలు ఇవ్వవలెను తల్లిపాల వలన పిల్లలకు తల్లికి ఉపయోగం మరియు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గండి అరుణ కూటమి నాయకులు తమరానా బంగారునాయుడు అంగటి నానాజీ తమరాన సత్యనారాయణ మేడపాటి రాము గండి సత్యం వెన్నెల శంకర్రావు బైలపూడి రాంబాబు రాయవరపు శ్రీను గురి చెంచయ్య గ్రామ సెక్రెటరీ రజిని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మేడం లలిత కుమారి, ఇందిరా సూపర్వైజర్ మరియు అంగన్వాడి సిబ్బంది వెల్నెస్ సెంటర్ సిబ్బంది సత్యం కాలేజ్ ఆఫ్ నర్సింగ్ స్టూడెంట్స్ గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు..

## క్షత గాత్రుడి కుటుంబానికి నిత్యావసర సరుకులు



**అగనంపూడి, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో గాయ పడి 90 % వరకు కోలుకోలేని స్థితిలో వున్న అక్కిరెడ్డి పాలెం కు చెందిన సాయి హర్ష కుటుంబానికి నెల వారీ రేషన్ సరుకులు సర్వహిత చారిట బుల్ ట్రస్టు ద్వారా అందించారు.ఈ సరుకుల వితరణకు ఉక్కు హెచ్ అర్ అధికారి రాజేశ్వర రావు, వినియోగదారుల హక్కుల పోరాట కార్యశీలుడు పట్టా రామ అప్పారావు ఆర్థిక సాయం తో మాజీ సైనికోద్యోగి విందుల పాపారావు చేతుల మీదుగా అందచేశారని ట్రస్ట్ వ్యవస్థాపకులు సుశీల గజేంద్ర రావు తెలిపారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ రామ అప్పారావు ఆర్తులకు ఆపన్న హస్తం అందివ్వాలని పిలుపు నిస్తే దాతలు అనేక మంది ముందుకు రావడం అనేక మందికి సహాయం చేయడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమం లో జి వీ యం సి ఉద్యోగిని చిత్తా నాగమణి, మెడిసెట్టి ఉమామహేశ్వర రావు,పామల వసంత, ట్రస్ట్ చైర్మన్ మారా మస్తాన్ రెడ్డి, వ్యవస్థాపకులు సుశీలా గజేంద్ర రావు, పట్టా రామ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు యాజమాన్యంకి జలక్ ఇచ్చిన జెసిఎల్

**గాజువాక, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం స్టీలు ప్లాంట్ యాజమాన్యం పై జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ అసంతృప్తి వ్యక్తం చేసింది. ఉక్కు ఉద్యోగి సీతిన రామ చంద్ర రావు ప్రమాద మరణాన్ని తప్పు త్రోవ పట్టించిన వైనాన్ని పట్టా రామ అప్పారావు గుర్తించేలా చేసి సీతిన కుటుంబానికి పరిహారం ఇప్పించేలా చేశారు.జాయింట్ లేబర్ కమీషనర్ యం రామారావు పూర్తిగా యాజమాన్య తప్పుదు ధోరణినీ ఎండగట్టి పూర్తి 8 సంవత్సరాల 19 నెలల పరిహారం 15 రోజుల్లో ఇవ్వాలని 13.6.2025 నా ఉత్తర్వులు ఇచ్చారు.అలా ఇవ్వని పక్షములో మరో50%కలిపి చెల్లించాలని ఆదేశించారు. కాని యాజమాన్యం మరో 15 రోజులు వ్యవధి కోరింది.అది కూడా మించిపోయిన మీదట జే సి ఎల్ ఉక్కు యాజమాన్యం కు మరోసారి మొట్టికాయలు 31.7.2025న వేసింది. ఇప్పటికైనా మొత్తం చెల్లించాలని హెచ్చరిక జారీ చేశారు.విశాఖ ఉక్కు యాజమాన్యం కి కేంద్ర,రాష్ట్ర కార్మిక శాఖ ,కర్మాగారంల శాఖలు అంటే ఎందుకు అంత అలుసో అని ప్రజావేగు పట్టా రామ అప్పారావు,సీతిన లక్ష్మి నిలదీశారు.కార్మికులకు ఏ చట్టం,నిబంధనలు పాటించ కుండా ఎలాగూ చుక్కలు చూపిస్తున్నారు, కనీసం కర్మాగారంలో ప్రమాదం లో మరణించిన కార్మిక కుటుంబాలనైనా రోడ్డున పడకుండా చూడాలని ఈ సందర్భంగా వారు కోరారు .

## డా బి.ఆర్ అంబేద్కర్ గురుకులంను సందర్శన



**సబ్బవరం, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం సబ్బవరం గ్రామం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంను ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బవరపు గణేష్ ఆకస్మికంగా సందర్శించారు. గురుకులం పాఠశాల సదుపాయాలు పట్ల, పరిశుభ్రత పట్ల, విద్యార్థులు చదువుల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ రామకృష్ణ ని అభినందించారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎంతో శ్రద్ధ పెట్టిందని, ప్రభుత్వ లక్ష్యసాధనకు ఉపాధ్యాయులు పనిచేసినప్పుడే సాధ్యమవుతుందని తెలియజేశారు. పేదరికంతో మగ్గుతున్న తల్లిదండ్రుల ఆశలు నెరవేరడానికి, ప్రభుత్వం ఆశయాలు నెరవేరడానికి, ఉపాధ్యాయులు గౌరవం పెరగడానికి ఈ గురుకుల పాఠశాలలో పనితీరు ప్రమాణమని తెలియజేశారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేసినప్పుడే విద్యాశాఖ మంత్రి శ్ నారా లోకేష్ మరియు సాంఘిక శాఖ మంత్రివర్యులు బాల వీరాంజనేయులు కృషి నెరవేరుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు, ప్రధానాచార్యులు సబ్బవరపు గణేష్ ని సన్మానించారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**అచ్యుతాపురం, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** రోడ్డు వెడల్పు పనుల కారణంగా 7వ తేదీ అనగా గురువారం ఉదయం 9 గంటలు నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ ఎం కాలనీ శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెదురువాడ,జి ధర్మవరం, ఎల్ ధర్మవరం,మెట్ట ధర్మవరం,మార్టూరు రోడ్డు, సాయి ప్రియా లేఔట్,జగనన్న కాలనీ, ఆర్అండ్ఆర్ కాలనీ, పైడిమాంబ కాలనీ,ఇందిరమ్మ కాలనీ,వెంకటాపురం జంక్షన్,దిబ్బపాలెం,మోసయ్య పేట,చోడపల్లి,రామన్న పాలెం,కొత్తూరు మోసయ్య పేట, భోగాపురం రోడ్డు, ఎస్టిబి ఎల్ రోడ్డు పరిధిలో ఉన్న విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని ఏఈ కోరారు.

## మత్స్యకార గ్రామాలలో తల్లిపాల వారోత్సవాలు



**పెదగంట్యాడ, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** గ్రేటర్ విశాఖ గాజువాక జోను పరిధిలోని 64వ వార్డు గంగవరం, జాలారిపల్లిపాలెం, పెద్ద పల్లిపాలెం గ్రామాలలో బుధవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 64వ వార్డ్ ప్రెసిడెంట్ మరియు విశాఖపట్నం జిల్లా మాజీ పార్లమెంట్ అధికార ప్రతినిధి చోడిపిల్లి ముసలయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ తల్లిపాలు ఇవ్వడం వలన బిడ్డకు నిత్యం రక్షణ ఉంటుందని, తల్లిపాలు వల్ల బిడ్డకు, తల్లికి, ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. బిడ్డకు తల్లిపాలు ప్రథమం, పంచరక్ష ,పరువం, క్షేమం అని తెలియజేశారు.. గంగవరం గ్రామం అంగన్వాడి వర్కర్ పడాల శాంతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.జాలారిపల్లి పాలెం,పెద్దపల్లి పాలెం అంగన్వాడి ఏ డబ్ల్యు డబ్ల్యు వర్కర్స్ పేర్ల దేముడుమ్మ, సీరం దుర్గమ్మ మరియు ఆశ వర్కర్లు, హాస్పటల్ సిబ్బంది, డాక్టర్స్, బాలింతలు, గర్భిణీలు మరియు కూటమి నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం




**హిరమండలం, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయులు తాము పని చేసిన పాఠశాలలో అంకితభావంతో కష్టపడి పని చేస్తేనే మరింత గుర్తింపు లభిస్తుందని మండల విద్యాశాఖ అధికారి కె. రాంబాబు అన్నారు. బుధవారం హిరమండలం, చిన్న కోరాడ పాఠశాలలో, పనిచేసి ఇక్కడి నుండి బదిలీపై వెళ్లిన కరణం నాగరాజు మాస్టారు మరియు ఉపాధ్యాయురాలు పి. జయమ్మ టీచర్లకు పాఠశాల వద్ద ఘనంగా సన్మానించారు నిర్వహించిన వీడ్కోలు సభలో, ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈఓ రాంబాబు మాట్లాడుతూ హెచ్.ఎం.గా పనిచేసిన నాగరాజు మాస్టారు నాడు నేడు పనులను సకాలంలో పూర్తి చేసి విద్యార్థుల తల్లిదండ్రుల మన్ననలు అందుకున్నారని, ఆయన పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధిలో విద్యార్థుల తల్లిదండ్రులను భాగస్వామ్యం చేస్తూ, పాఠశాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని, ఆయన కొనియాడారు. అదే విధంగా ఈ సమావేశంలో, మండల విద్యాశాఖ అధికారి 2 ఎస్. దాలయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో చేసిన సేవలు మరింత గుర్తింపునిస్తాయని, ఆయన అన్నారు. ఈ పాఠశాలను మోడల్ ప్రైమరీ పాఠశాలగా గుర్తింపు తెచ్చేందుకే, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులతో పాటు, ప్రస్తుతం పని చేస్తున్న, ఉపాధ్యాయులు ఎంతగానో కష్టపడి పని చేశారని, వీరికి, మండల విద్యాశాఖ తరఫున, అభినందిస్తున్నామని, ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాఠశాల చైర్మన్ టి కేశవరావు, హెచ్.ఎం. గుడ్ల శ్రీనివాసరావు, వీరి సహోపాధ్యాయులు, దేవిక టీచర్,జ్యోతి , గిరి మాస్టారు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ గుమ్మడి మహాలక్ష్మి, ఎంఆర్సి సిబ్బంది, పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## పండగ ముందు పరీక్షలు సమంజసం కాదు

### డిటిఎఫ్ అభ్యంతరం

**ఆమదాలవలస, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** జెండా పండగ ఆగస్టు 15 ముందు విద్యార్థులు ఎంతో సరదాగా ఆటపాటలతో సరదాగా స్వాతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకుంటారని ఇదే సమయంలో వేడుకలకు నాలుగు రోజులు ముందు ఫార్మాటివ్ పరీక్షలు నిర్వహించడం సమంజసం కాదని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు డిటిఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షుడు పూజారి హరి ప్రసన్న, ప్రధాన కార్యదర్శి పేడాడ కృష్ణారావు బుధవారం ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఫార్మేటివ్ పరీక్షల షెడ్యూల్ విడుదల చేసిన రాష్ట్ర విద్యాశాఖ అధికారుల తీరు పట్ల డిటిఎఫ్ అభ్యంతరం వ్యక్తం చేస్తుంది. కొన్ని దశాబ్దాలుగా ఆనవాయితీగా వస్తున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు ఎంతో సరదాగా పాల్గొని ప్రావీణ్యం ప్రదర్శన చేస్తారని అన్నారు. సకాలంలో ఎస్సెస్మెంట్ పుస్తకాలను పూర్తి స్థాయిలో విద్యార్థులకు అందజేయలేక ఆగస్టు 4వ తేదీ నుంచి ప్రారంభం కావాల్సిన ఫార్మేటివ్ పరీక్షలను వాయిదా వేసిన అధికారులు విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఆటలాడు కుంటున్నారని మండిపడ్డారు. పరీక్షలకు సన్నద్ధం చేయాల్సిన ఉపాధ్యాయులు ఇటు ఆటలు ఆడించలేక, అటు పరీక్షలకు సన్నద్ధం చేయలేక సతమతం అవుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా విద్యా శాఖ అధికారులు పునరాలోచన చేసి ఆగస్టు 15 తర్వాత పరీక్షలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు ప్రకటనలో కోరారు.

## రైతుల సాగునీటి కష్టాలు...



**నరసన్నపేట, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం నారాయణ వలస, గొట్టిపల్లి, రెడ్డిపేట గ్రామాల రైతులు సాగునీరు అందక తమ పొలాలు ఎండిపోతున్నాయని బుధవారం ఆందోళన వ్యక్తం చేశారు. ఎగువ ప్రాంతంలో జమ్ము జంక్షన్ వద్ద ఆ ప్రాంత రైతులు దిగు ప్రాంతాన్ని నీరు అందకుండా అడ్డుకట్ట వేశారు. దీనికి స్పందించిన సాగునీటి సంఘ ప్రతినిధులు శిమ్మ లక్ష్మణరావు, అవ్వ కుమారస్వామి స్వయంగా రంగంలోకి దిగి జమ్ము జంక్షన్ వద్ద వంశధార కాలువపై ఉన్న అడ్డుకట్టలను తొలగించారు దిగువ ప్రాంత రైతులకు సాగునీరు అందేందుకు చర్యలు చేపట్టారు. సాగునీటి సంఘ ప్రతినిధులు చేపట్టిన చర్యల పట్ల స్థానిక రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు..

# చిన్నారుల సాయానికి - బహు పెద్ద స్పందన



**సంతబొమ్మాళి, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల దండుగోపాలపురం నకు చెందిన 7వతరగతి విద్యార్థి మండల.వేణు "బోన్ క్యాన్సర్" అనే వ్యాధితో బాధపడుతున్న విషయం విధితమే! తమ సహచర విద్యార్థికి వచ్చిన ఆపదకు చిన్నారులు స్పందించి రూ12,100 అతనికి వైద్య సాయానికి అందించారు. ఈవిషయం సాంఘిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న ఔత్సాహికులు స్థానికులు బెండి.రామరాజు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు లబ్బ శ్రీనివాస్ గౌడ్ సింగపూర్లో సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా పనిచేస్తున్న జనసేన అనుచరులయిన తన మిత్రబృందమునకు తెలియచేయగా, వారు వెనువెంటనే స్పందించి రెండు రోజుల్లోనే లక్షరూపాయలు విరాళాలు సేకరించి ఆ చిన్నారి వైద్యసాయానికి ఆతండ్రి అకౌంట్లో డిపాజిట్ చేయడం జరిగింది. ఊహించని ఈస్పందనకు ఆతల్లిదండ్రులు, గ్రామయువకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కరుణా మూర్తులకు కృతజ్ఞతలు తెలియ జేశారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు శ్రీపిట్ట. గంగన్న మాట్లాడుతూ అందరి ఆశీస్సులు దీవెనలతో ఆవిద్యార్థి త్వరగా కోలుకొని మళ్లీ మన పాఠశాలలో విద్యాభ్యాసం కొనసాగించాలని ఆశించారు. ఈ మిత్రబృందం చేసిన ఈ సహాయము చాలా పెద్దదనీ, చాలామందికి ఆదర్శంగా ఉంటుందని తెలిపారు. వేణు త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా తిరిగి పాఠశాలకు రావాలని విద్యార్థులందరూ భగవంతుని ప్రార్థించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, తిరుపతిరావు, జె.శ్రీనివాసరావు, సూర్యప్రకాష్, బి.శ్రీనివాస్, అన్నాజీ, నాగేశ్వరరావు, శారదాంబ, లక్ష్మీనారాయణ, మురళీధర రాజు, రాము, ఉమ, శ్రీధరు, విజయలక్ష్మి, డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్కండేయులు, సి.ఆర్.పి గిరి పాఠశాల కమిటీ సభ్యులు యువజన సంఘ నాయకులు అట్టాడ.తరుణ్, నౌపడ అప్పన్న, రాజపు ధర్మారావు పాల్గొన్నారు.

## మత్తులో పడి జీవితాలను చిత్తు చేసుకోకండి

### -ఎస్సై ఎస్ కాంతారావు




**ఆమదాలవలస, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** మత్తులో పడితే జీవితాలు చిత్తవుతాయని ఎస్సై సీపాన కాంతారావు తెలిపారు. సంకల్పం కార్యక్రమం ద్వారా చైతన్యపరిచేందుకు ఆమదాలవలస గేటు ప్రాంతంలో బుధవారం మహిళలతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మత్తులో అరాచకాలు జరుగుతాయని వాటిని నియంత్రించేందుకు తక్షణమే దగ్గరలో ఉన్న పోలీస్ సహాయ, సలహా నెంబర్లను సంప్రదించాలన్నారు. మాదకద్రవ్యాలు విక్రయాలు కానీ సేవించడం కానీ మీ పరిధిలో జరిగితే తక్షణమే సహాయక కేంద్రాలకు తెలియజేయాలని కోరారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాలతో సంకల్పం కార్యక్రమం ద్వారా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేవిధంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. మత్తుకు బానిసై జీవితాన్ని చిత్తు చేసుకోవద్దని ఏఎస్ఐ గోపాల్ రావు తెలిపారు. మహిళలకు, యువకులకు మత్తు పదార్థాలు వినియోగంపై దాని నుండి జరిగే చెడుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లి పాలు బిడ్డలకు శ్రేయస్కరం



**పలాస, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** పుట్టిన బిడ్డలకు తల్లిపాలు శ్రేయస్కరం అని తెదేపా పలాస మండల అధ్యక్షుడు కుత్తుం లక్ష్మణ్ కుమార్ అన్నారు. పలాస మండలం చిన్న గురు దాసుపురం అంగన్వాడీ కేంద్రంలో బుధవారం తల్లి పాలు వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు.ముందుగా గర్భిణీ స్త్రీలకు సీమంతం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ఆరు నెలలు పాటు తప్పనిసరిగా తల్లి పాలు పెట్టాలన్నారు.గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ పిఓ పార్వతి,సూపర్వైజర్ యు లత, అంగన్వాడీ కార్యకర్తలు,గర్భిణీ స్త్రీలు, బాలింతలు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ వలసలో తల్లిపాలు వారోత్సవాలు..



**నరసన్నపేట, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం నారాయణ వలస గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా బుధవారం గ్రామంలోని గర్భిణీలకు సామూహిక సీమంతాలు అంగన్వాడీ కార్యకర్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల విశిష్టతను, తల్లిపాలు బిడ్డకు ఎంత ఉపయోగకరమో బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న సూపర్వైజర్ జయమ్మ తల్లిపాలు బిడ్డకు అమృతం వంటిదని, ప్రతి తల్లి బిడ్డకు తప్పనిసరిగా తల్లిపాలు అందించాలని, బిడ్డ ఆరోగ్యం అంతమైన పెరుగుదలకు తల్లిపాలు హితోదికముగా దోహదం చేస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శిమ్మ లక్ష్మణరావు, తామరపల్లి సెక్టర్ అంగనవాడి కార్యకర్తలు 23 మంది, ఏఎన్ఎం, మహిళా పోలీస్ లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ బోధన అందించండి: ఎంఈఓ శాంతారావు..



**నరసన్నపేట, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం వి. ఎన్. పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు బుధవారం తనిఖీ నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉత్తమ బోధన అందించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం పెరిగే విధంగా పనితీరు ఉండాలని సూచించారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పాఠశాల అభివృద్ధిలో అందరూ ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని, క్రమశిక్షణతో కూడిన బోధన, ఉత్తమ విలువలు విద్యార్థులకు అందించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు వి. రమేష్, పిఎస్ హెచ్ఎం యు.రామారావు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు..

## క్షయ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి..

### - క్రమం తప్పకుండా మందులు వాడాలి

### - పెదవలస పి హెచ్ సి సందర్శన




**చింతపల్లి, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ప్రోగ్రామ్ మేనేజ్ మెంట్ అధికారి, జిల్లా కుష్టు వ్యాధి, ఎయిడ్స్ టి బీ నియంత్రణ అధికారి డాక్టర్ ఎం. కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం గూడెం కొత్తవీధి మండలం పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నమోదైన క్షయ రోగుల వివరాలను పి హెచ్ సి., వైద్యాధికారులు డాక్టర్ పృధ్విషా, డాక్టర్ బి చందన్ కుమార్ లను అడిగి తెలుసు కున్నారు. అనంతరం రికార్డు లను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. క్షయ వ్యాధితో బాధ పడుతున్న రోగులు క్రమం తప్పకుండా మందులు వాడి నట్లయితే పూర్తిగా నయమవు తుందని ఆయన అన్నారు. అదే క్రమంలో వైద్యాధికారి పర్యవేక్షణలో రోగులకు పూర్తి స్థాయిలో చికిత్స అందేలా సిబ్బంది కృషి చేయాలని సూచించారు. అలాగే ప్రయోగ శాలలో ఔషధ పంపిణీ, పరీక్ష లు చేయడం ద్వారా క్షయ రోగిని పర్యవేక్షించాలని ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ లకు సూచించారు. ప్రతి కాంటాక్ట్ ను పరీక్షించి సకాలం లో చికిత్స చేయాలన్నారు. మండల టీ బీ యూనిట్ సూపర్ వైజర్ లు గుర్తించిన క్షయ రోగులను సందర్శిం చి, సకాలంలో మందులు పంపిణీ చేయాలని, ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత టీ బీ యూనిట్ ఎం ఓ టీ సీ లకు తెలియజేయాలని సూచిం చారు. గ్రామాలలో నిర్వ హించుతున్న ఎఫ్ డీ పి వైద్య శిబిరాలను సందర్శించి, ఆ నిర్దిష్ట గ్రామంలోని సి హెచ్ ఓ లు, ఆశా కార్యకర్తలు లక్షణా లున్న రోగుల నుండి నమూనా లను సేకరించేలా పర్యవేక్షణ చేయాలని ఎస్ టి ఎస్ కు సూచించారు. ఈ కార్యక్రమం లో గూడెం కొత్త వీధి టీ బీ యూనిట్ ఎస్ టి ఎస్ అశోక్ కుమార్ , ఎస్ టి ఎల్ ఎస్ ఏ వి ఏ రావు. వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.. ఇదిలా ఉండగా క్షేత్ర స్థాయిలో పర్యటించిన ఆయన మందులు వాడుతున్న రోగులతో మాట్లాడి,వివరాలు అడిగి తెలుసుకున్నారు..

## మాజీ ముఖ్యమంత్రికి ఆహ్వాన పత్రికను అందచేసిన మాజీ మంత్రి అవంతి



**భీమునిపట్నం, ఆగష్టు 6, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కుమారుడు ముత్తంశెట్టి శివ నందీష్ బాబు వివాహాని కి హాజరు కావాలని బుధవారం ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కి - వివాహ ఆహ్వాన పత్రిక అందజేసిన మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, శ్రావణ్ కుమార్. కిరణ్ కుమార్ రెడ్డి నందీష్ బాబు కు శు భాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా తల్లిపాలు వారోత్సవాలు..

### - గర్భిణీలకు శ్రీమంతం శిశువు పుట్టిన గంటలోపు ముర్రుపాలు తాగిస్తే జీవామృతం : ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్యలక్ష్మి





**ఓనర్సీపట్నం, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం ఐసిడిఎస్ ప్రాజెక్టు లో బుధవారం పిఓ రమణి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అనకాపల్లి జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యలక్ష్మి మాట్లాడుతూ. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తుందని అందులో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. తల్లిపాలు గొప్పతనాన్ని వివరించారు. తల్లిపాలు పిల్లలకు ఎంతో బలవర్ధకంగా ఉంటాయని అన్నారు. నేషనల్ సర్వే ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రులలో 81% డెలివరీలు జరుగుతున్నాయని అయితే ముర్రిపాలు 41% ఇస్తున్నారని ప్రతి ఒక్క తల్లి బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు ముర్రిపాలు పట్టిస్తే బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలివి తేటలు బాగా వస్తాయని బిడ్డ బ్రతికినంత కాలం ఆయురారోగ్యాలతో ఉంటాడని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ముర్రుపాలు తాగించాలని తెలిపారు. పిల్లలకు డబ్బా పాలు ప్యాకెట్ పాలు ఇతర ఏ పాలు పట్టవద్దని 6 నెలల వరకు చంటి బిడ్డలకు తల్లిపాలు ఇవ్వాలని అన్నారు. ముర్రు పాలు తాగిస్తే శిశు మరణాలు తగ్గుతాయని గమనించాలన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ ద్వారా పది రకాల న్యూట్రిషన్ ఫుడ్ అందిస్తున్నారని ప్రతి ఒక్కరూ గమనించి గర్భిణీ స్త్రీలు మాత్రమే ఈ ఆహారాన్ని తీసుకోవాలని కుటుంబ సభ్యులకు ఎట్టి పరిస్థితుల్లో కూడా ఇవ్వవద్దని ఆమె తెలిపారు. ప్రభుత్వం అందించే పౌష్టికాహారం తీసుకుంటే రక్తహీనత రాకుండా ఉంటుందని అన్నారు. బాల సంజీవిని ఐటమ్స్ తల్లులు కచ్చితంగా తీసుకోవాలన్నారు గర్భిణీ స్త్రీలు రోజుకి ఐదారు సార్లు ఆహారం తీసుకోవాలని అప్పుడే బిడ్డ బరువుగా పుడుతుందని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న ప్రత్యేకమైన రైసును వాడాలని అపోహలు పడవద్దని ఆ రైస్ లో మంచి పోషకాలు ఉన్నాయని రైస్ తేలికగా ఉండడంతో ప్లాస్టిక్ రైస్ అనుకొని అపోహ పడుతున్నారని అన్నారు. కచ్చితంగా గర్భిణీ స్త్రీలు రైసు వాడాలని తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన నర్సీపట్నం జడ్పిటిసి సుకల రమణమ్మ మాట్లాడుతూ ప్రతి తల్లి తమ బిడ్డలు క్షేమంగా బలంగా ఆయురారోగ్యాలతో జీవించాలంటే బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రిపాలు తాగించాలని బిడ్డకు క్షేమమని ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకొని ప్రతి తల్లి బిడ్డకు మొదటి పాలు త్రాగించే విధంగా ప్రోత్సహించాలని అవగాహన తీసుకురావాలని తెలిపారు బిడ్డల ప్రాణాలు కాపాడాలని కోరారు . ప్రభుత్వము అంగన్వాడీల ద్వారా ప్రత్యేకమైన పౌష్టికాహారం పంపిణీ చేస్తుందని వాటిని దుర్వినియోగం చేయకుండా ప్రతి ఒక్క అంగన్వాడి టీచర్లు వర్కర్లు అందరికీ పక్కాగా అందేటట్లు చూడాలని పిల్లలకు చిన్నప్పటినుంచే చదువుపై ఆసక్తి పెరిగేలాగా చూడాలని తెలిపారు. పిల్లలకు పాలిచ్చే తల్లులు పౌష్టికాహారాన్ని తినడం ద్వారా పిల్లలకు సరిపడా పాలు ఇవ్వవచ్చని సూచించారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలను అనుసరించి గర్భిణీ స్త్రీలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో పిఓ రమణి సిబ్బంది ప్రసాద్. మంగ అంగన్వాడి సూపర్వైజర్లు టీచర్లు. పాల్గొన్నారు.

## లంబసింగి ఘాట్ రోడ్డులో బోల్తా పడిన బొలెరో వాహనం



**చింతపల్లి, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** మల్కన్ గిరి జిల్లా చిత్రకొండ నుంచి చింతపల్లి, లంబసింగి మీదుగా నర్సీపట్నం వైపు వెళుతున్న బొలెరో వాహనం లంబసింగి కొండ రహ దారిలో ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించే క్రమంలో అదుపుతప్పి లోయలో బోల్తా పడింది. ప్రాథ మికంగా అందిన వివరాల ప్రకారం మల్కన్ గిరి జిల్లా చిత్ర కొండ నుంచి తౌడు బస్తా లతో ఓ. డీ. 30 జి 3024 నెంబర్ గల బొలెరో వాహనం నర్సీ పట్నం వెళుతుండగా ఎదురు గా వస్తున్న ఆటోను తప్పించే క్రమంలో ఇరుకైన రహదారి కారణంగా లంబ సింగి కొండ రహదారిలో (ఘాటి లో) బొలెరో వాహనం బోల్తా కొట్టింది. వ్యానులో ప్రయా ణిస్తున్న డ్రైవర్ దూరి గౌరీ శంకర్( 23), దూరి చంద్ర కిరణ్ (18),పనసల ధర్మ (20) లు ఆ ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. వీరు ముగ్గురు మల్కన్ గిరి జిల్లా చిత్ర కొండ దగ్గర బంధవీధి గ్రామానికి చెందినవారిగా తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

## బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరం



**అరకులోయ, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరమని సమగ్ర శిశు అభివృద్ధి సంస్థ (ఐ సి డి ఎస్) అరకులోయ ప్రాజెక్ట్ అధికారిణి కె.శారద తెలిపారు. మండలంలోని చినలబుడు పంచాయతీకి చెందిన హట్టగుడ అంగన్వాడి కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ సి డి ఎస్ అరకులోయ ప్రాజెక్ట్ అధికారిణి కె.శారద మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డలకు అమృతంతో సమానమన్నారు. తల్లులు తమ పిల్లలకు పాలు పట్టించడం వల్ల పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఆమె చెప్పారు. తల్లిపాల ప్రాధాన్యతపై ప్రతి ఒక్క తల్లి అవగాహన కలిగి ఉండాలన్నారు. తల్లిపాల ప్రాధాన్యతను తెలియజేసే లక్ష్యంతోనే ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. పిల్లలకు తల్లిపాలు ఇవ్వడం వలన కలిగే ప్రయోజనాలపై విస్తృతస్థాయిలో అవగాహన కలిగించేందుకు గాను ప్రతి ఏడాది ఆగస్టు ఒకటో తేదీ నుంచి ఏడో తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల పేరిట అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాల ఆవశ్యకతపై ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఐసిడిఎస్ అరకులోయ ప్రాజెక్ట్ అధికారిణి కె.శారద గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఐసిడిఎస్ సూపర్ వైజర్లు కె. లక్ష్మి,స్వర్ణలత,రామకృష్ణమ్మ, అంగన్వాడి కార్యకర్తలు విజయకుమారి,సీత,వంజన, నోయినా తదితరులు పాల్గొన్నారు.

# కూలిన కల్వర్టు పనులకు భూమి పూజ

**సంతబొమ్మాళి, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** మండలంలోని మరువాడ పంచాయతీ పరిధిలో ఎమ్.మరువాడ ఇటీవల ప్రధాన రహదారి కల్వర్టు కూలిపోయింది. కూలిన కల్వర్టు నిర్మాణ పనులను సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు బుధవారం భూమి పూజ చేసి ప్రారంభించారు.



కల్వర్టు కూలిపోవడంతో రైతులకు, మత్స్యకారులకు, వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సర్పంచ్ సూరడ ధనలక్ష్మి దాసరాజు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం అందజేశారు. ఏడు గ్రామాలకు ప్రధాన రహదారి కల్వర్టు కూలిపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారని త్వరితగతిన నిర్మించాలని కోరారు. దీంతో స్పందించిన మంత్రి రూ.25 లక్షలు ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు మంజూరు చేశారు. గ్రామస్థుల సమస్యను తక్షణమే పరిష్కరించిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# రాజుల చెరువు గట్టుపై మరో నిర్మాణం...



**నరసన్నపేట, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** నరసన్నపేట రాజుల చెరువు గట్టుపై మరో నిర్మాణం శర వేగంగా సాగుతుంది. రాజుల చెరువు చుట్టూ ఉన్న ఆక్రమణలు తొలగించి చెరువును అభివృద్ధి చేస్తామని, కొన్ని రోజుల క్రితం నియోజకవర్గ రివ్యూలో జిల్లా కలెక్టర్ ప్రకటించారు. చెరువు అభివృద్ధి మాట గత కొన్ని ఏళ్లుగా వినిపిస్తూనే ఉంది. గాని ఆక్రమణలు మాత్రం ఆగడం లేదు. చెరువు చుట్టూరా వందలాది ఆక్రమణలుతో పాటు ప్రస్తుతం నిర్మాణం కూడా శరవేగంగా గ్రామపంచాయతీ, రెవెన్యూ అనుమతులు లేకుండా కొనసాగుతుంది. ఈ నిర్మాణాలపై ఈవోని సంప్రదించగా తమ దృష్టికి ఈ విషయం రాలేదని, పరిశీలించి చర్యలు చేపడతామని, రాజుల చెరువు ప్రాంతంలో నిర్మాణాలకు ఎటువంటి అనుమతులు మంజూరు చేయలేదని అన్నారు.

# విశాఖపట్నం, తిరుమలలో వీఐ 5 జీ సేవలు ప్రారంభం

**విశాఖపట్నం, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** ప్రముఖ టెలికాం నెట్వర్క్ వీఐ తమ 5జీ సేవలను విశాఖపట్నం, తిరుమలలో అందుబాటులోకి తెస్తున్నట్టు వొడాఫోన్ ఐడియా ఏపీ తెలంగాణ రీజియన్ బిజినెస్ హెడ్ దీపక్ రావు తెలిపారు. చెప్పారు. ఈ మేరకు నగరంలో ఫైవ్ జీ సేవలు ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా తమకు 5 జీ స్పెక్ట్రం ఉన్న 17 ప్రయారిటీ సర్కిల్స్‌లోని పలు నగరాల్లో 5 జీ సేవలను ప్రవేశపెట్టే ప్రక్రియలో భాగంగా విశాఖ, తిరుమల లో అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. దశలవారీగా 5జీ విస్తరణలో భాగంగా వీ ఐ ఇప్పటికే ముంబై, ఢిల్లీ ఎన్‌సీఆర్, బెంగళూరు, మైసూరు, నాగ్‌పూర్, చండీగఢ్, పాట్నా, జైపూర్, సోనిపట్, అహ్మదాబాద్, రాజ్‌కోట్, సూరత్, వడోదర, ఛత్రపతి శంభాజీనగర్, నాసిక్, మీరట్, మలప్పురం, కోజికోడ్‌లో 5 జీ సేవలను ప్రవేశపెట్టిందన్నారు. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో వీ ఐ కొత్త తరం కనెక్టివిటీని పొందే మొదటి నగరంగా విశాఖపట్నం నిలుస్తుందన్నారు. విశాఖపట్నం మరియు తిరుమలలో 5 జీఎనేబుల్డ్ డివైజ్‌లు గల వీ ఐ యూజర్లు మంగళవారం నుంచి 5 జీ సర్వీసులను పొందవచ్చు అన్నారు. ప్రారంభ ఆఫర్ కింద రూ. 299 నుంచి మొదలయ్యే ప్లాన్లపై వీ ఐ తమ యూజర్లకు అన్‌లిమిటెడ్ 5 జీ డేటాను అందిస్తోందని, కస్టమర్లు హైడెఫినిషన్ స్ట్రీమింగ్, గేమింగ్, వీడియో కాన్ఫరెన్సింగ్, వేగవంతమైన డౌన్‌లోడ్స్, రియల్-టైమ్ క్లౌడ్ యాక్సెస్ మొదలైన వాటిని ఆస్వాదించవచ్చు అన్నారు. విశాఖపట్నం మరియు తిరుమలలో వీ ఐ 5 జీని ఆవిష్కరించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో భవిష్యత్ తరం కనెక్టివిటీని అందుబాటులోకి తేవడం మాకు ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు. పటిష్టమైన 4 జీ సర్వీసులకు కొత్త తరం 5 జీ సర్వీసులను కూడా జత చేయడం ద్వారా మా యూజర్లకు మరిన్ని ఆప్షన్లు, మరింత మెరుగైన అనుభూతిని కల్పించాలనేది తమ లక్ష్యం అని చెప్పారు.

# వైయస్సార్‌సీపీ బీసీ సెల్ మండల అధ్యక్షుడిగా కోరాడ ఆదినారాయణ

**ఆనందపురం, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండల తర్లువాడ గ్రామానికి చెందిన కోరాడ ఆదినారాయణ చురుకుగా పార్టీ కార్యక్రమాలలో మరియు స్వచ్ఛంద సేవకుడిగా పేరు పొందారు. పార్టీ అధిష్టానం ఆయన సేవలను గుర్తించి పార్టీ బలోపేతానికి అనేక కార్యక్రమాలు చేపట్టిన ఆదినారాయణను, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మరియు వైసిపి నాయకులు ఆదినారాయణ ను ఈ పదవికి ఎంపిక చేశారు.



ఈ సందర్భంగా ఎంపీపీ మజ్జి శారదా ప్రియాంక, వైయస్సార్ వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, జిల్లా కార్యదర్శి గన్ రెడ్డి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు బంక సత్యం తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కోరాడ ఆదినారాయణ మాట్లాడుతూ పార్టీ తనపై ఎంతో నమ్మకంతో తనకు పదవి ఇవ్వటంతో పార్టీకి ఎంతో రుణపడి ఉంటానని పార్టీకే మరింత సేవ చేస్తానని తెలిపారు.

# నూతన మాగ్నైట్ కురో స్పెషల్ ఎడిషన్ ది బోల్డెస్ట్ బ్లాక్‌ను విడుదల చేసిన నిస్సాన్



**విశాఖపట్నం, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** నిస్సాన్ మోటర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (ఎన్ ఎం ఐ పీ ఎల్) , ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కొత్త నిస్సాన్ మాగ్నైట్ కురో స్పెషల్ ఎడిషన్‌ను నేడు విడుదల చేసినట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా నిస్సాన్ ఇండియా మోటార్స్ డైరెక్టర్ సౌరబ్ వత్స మాట్లాడుతూ ఇది దాని ప్రసిద్ధ కాంపాక్ట్ ఎస్యువి యొక్క అద్భుతమైన మరియు ప్రీమియం, బ్లాక్-థీమ్ వేరియంట్. రూ. 8.30 లక్షల (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ) ప్రారంభ ధర కలిగిన కురో స్పెషల్ ఎడిషన్ బోల్డెస్ట్ బ్లాక్ ఫిలాసఫీ తో అత్యంత ఆకర్షణీయమైన శైలి , సువేవ్ ఇంటీరియర్ బ్లాక్ థీమ్ మరియు జపనీస్ ఇన్స్పైర్డ్ డిజైన్ సూచనలను కలిగి ఉంటుందని చెప్పారు. కొత్త నిస్సాన్ మాగ్నైట్ కురో స్పెషల్ ఎడిషన్ ను సరసమైన రీతిలో కేవలం రూ. 11,000 చెల్లించి బుకింగ్ చేసుకోవటానికి అందుబాటులో ఉందన్నారు. కస్టమర్లు తమ వాహనాన్ని అధీకృత నిస్సాన్ మోటర్ ఇండియా డీలర్‌షిప్‌ల ద్వారా లేదా అధికారిక నిస్సాన్ మోటర్ ఇండియా వెబ్‌సైట్ డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ డాట్ నిస్సాన్ డాట్ ఇన్ ను సందర్శించడం ద్వారా రిజర్వ్ చేసుకోవచ్చు అన్నారు. మాగ్నైట్ కురో స్పెషల్ ఎడిషన్ దాని పేరును జపనీస్ పదం 'బ్లాక్' నుండి తీసుకుందని, ఇది అధునాతన విలాసం, జపనీస్ డిజైన్ ఖచ్చితత్వాన్ని వేడుక జరుపుకుంటుందన్నారు. ఈ స్పెషల్ ఎడిషన్ ఒక ప్రత్యేకమైన దృశ్య గుర్తింపును అందిస్తుందని, పూర్తి నల్లటి బాహ్య , లోపలి భాగాలను కలిగి ఉంటుంది. వెలుపల, లోపల ప్రీమియం, గంభీరమైన మరియు ఆకర్షణీయమైన స్టేట్‌మెంట్‌ను చేస్తుంది. కస్టమర్ అనుభవాన్ని మరియు సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి, మాగ్నైట్ కురో స్పెషల్ ఎడిషన్ నిస్సాన్ వెబ్‌సైట్‌లో ఫోటోరియలిస్టిక్ విజువల్స్, ఫీచర్ ఇంటరాక్షన్‌లు మరియు సమగ్రమైన ప్రయాణంతో దృశ్యపరంగా ప్రభావవంతమైన 3 డీ కాన్ఫిగరేటర్ ద్వారా అందుబాటులో ఉందని చెప్పారు.

# మీ బంగారు భవిష్యత్ మీదే బాధ్యత




**పాతపట్నం, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** ఈ రోజు పాతపట్నం లో బ్రిడ్జి స్కూల్ నారీ శక్తి పేరుతో పిల్లలకు శక్తి యాప్ గురించి అవగాహన కల్పించడమైనది. ఇవి టీజింగ్ వంటివి జరిగినపుడు పోలీస్ కు తెలియజేయాలని చెప్పడం జరిగింది. సంకల్పం కార్యక్రమం ద్వారా సైబర్ క్రైమ్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థుల నుంచి చదువు, క్రీడలు పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తుకు అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ. రామారావు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విశాఖపట్నంలో ముత్తూట్ గోల్డ్ పాయింట్ విస్తరణ

**విశాఖపట్నం, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** 138 ఏళ్ల వ్యాపార సంస్థ ముత్తూట్ పప్పచన్ గ్రూప్ (ముత్తూట్ బ్లూ అని కూడా పిలుస్తారు) యొక్క విలువైన లోహ విభాగం ముత్తూట్ ఎగ్జిమ్ (పి) లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్‌లో తన కొత్త గోల్డ్ పాయింట్ సెంటర్‌ను ఘనంగా ప్రారంభించినట్లు



గర్వంగా ప్రకటించింది. కొత్త ముత్తూట్ గోల్డ్ పాయింట్ వ్యూహాత్మకంగా ముత్తూట్ గోల్డ్ పాయింట్, డోర్ నెం:-9-8-63, శ్రీ కన్యా థియేటర్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్, గాజువాక, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530026 వద్ద ఉంది. ఇది భారతదేశంలో ముత్తూట్ ఎగ్జిమ్ యొక్క 54వ గోల్డ్ పాయింట్ సెంటర్ మరియు ఆంధ్రప్రదేశ్‌లో 6వ బ్రాంచ్. ఆంధ్రప్రదేశ్‌లోని గాజువాకలో ఈ గోల్డ్ పాయింట్ సెంటర్ ప్రారంభం స్థానిక ప్రజల ఆర్థిక జీవితాల్లోకి ఒక మార్పును తీసుకురానుంది. ఇది వారి బంగారంలోని ఆస్తులను లిక్విడేట్ చేయడానికి మరియు ఈ విశ్వసనీయ మరియు పారదర్శక కేంద్రం ద్వారా ఆర్థిక సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి వీలు కల్పిస్తుంది. ముత్తూట్ ఎగ్జిమ్ యొక్క గోల్డ్ పాయింట్ సెంటర్లు పారదర్శకత మరియు కస్టమర్ నమ్మకానికి వారి నిబద్ధతకు ప్రసిద్ధి చెందాయి. ఈ కేంద్రాలలో, వినియోగదారులు తమ పాత మరియు ఉపయోగించిన బంగారు వస్తువులను న్యాయమైన మరియు ఖచ్చితమైన మూల్యాంకనాలను పొందుతారనే హామీతో విక్రయించవచ్చు. మొత్తం ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించబడుతుంది, దీని వలన వినియోగదారులు మూల్యాంకనాన్ని ప్రత్యక్షంగా చూడటానికి వీలు కల్పిస్తుంది. IMPS, NEFT లేదా RTGS ద్వారా అధిక మొత్తాలతో ప్రాసెస్ చేయబడిన రూ. 10,000 వరకు విలువైన బంగారానికి తక్షణ నగదు చెల్లింపులు చేయబడతాయి, ఇది సజావుగా మరియు నమ్మదగిన లావాదేవీ అనుభవాన్ని నిర్ధారిస్తుంది. ముత్తూట్ పప్పచన్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ & ముత్తూట్ ఎగ్జిమ్ మేనేజింగ్ డైరెక్టర్ థామస్ ముత్తూట్ మాట్లాడుతూ, "విశాఖపట్నంలోని గాజువాకలో మా కొత్త గోల్డ్ పాయింట్ సెంటర్‌ను ప్రారంభించడం మాకు చాలా సంతోషంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ ఎల్లప్పుడూ మాకు ఒక ముఖ్యమైన మార్కెట్, మరియు ఈ ప్రారంభం విశ్వసనీయమైన, పారదర్శకమైన మరియు సమర్థవంతమైన బంగారు రీసైక్లింగ్ పరిష్కారాలను ఇక్కడి సమాజానికి దగ్గరగా తీసుకురావడంలో ఒక ముందడుగు. ఈ కేంద్రం ద్వారా, బాధ్యతాయుతమైన రీసైక్లింగ్‌ను ప్రోత్సహించడం మరియు వినియోగదారులు ఉపయోగించని లేదా స్క్రాప్ బంగారం యొక్క నిజమైన విలువను అన్‌లాక్ చేయడానికి నమ్మకమైన వేదికను అందించడం మా లక్ష్యం. భారతదేశం అంతటా మా ఉనికిని విస్తరించడం, బంగారు రీసైక్లింగ్‌ను అందరికీ అందుబాటులోకి తీసుకురావడం, సౌకర్యవంతంగా మరియు ప్రతిఫలదాయకంగా మార్చడం మా ప్రయత్నం" ముత్తూట్ ఎగ్జిమ్ CEO శ్రీ కేయూర్ షా మాట్లాడుతూ, "విశాఖపట్నంలోని గాజువాకలో మా గోల్డ్ పాయింట్ సెంటర్ ప్రారంభం, భారతదేశంలో వ్యవస్థీకృత మరియు పారదర్శక బంగారు రీసైక్లింగ్‌ను ప్రోత్సహించాలనే మా నిబద్ధతలో మరో మైలురాయిని సూచిస్తుంది. ఈ కేంద్రం వినియోగదారులు తమ ఉపయోగించని లేదా పాత బంగారాన్ని సురక్షితంగా రీసైకిల్ చేయడానికి మరియు విశ్వసనీయమైన మరియు సమర్థవంతమైన ప్రక్రియ ద్వారా దాని నిజమైన విలువను అన్‌లాక్ చేయడానికి వీలు కల్పిస్తుంది. ఇటువంటి కార్యక్రమాల ద్వారా, మరింత స్థిరమైన మరియు వృత్తాకార ఆర్థిక వ్యవస్థకు దోహదపడుతూనే బాధ్యతాయుతమైన బంగారం రీసైక్లింగ్ గురించి ఎక్కువ అవగాహన పెంచడం మా లక్ష్యం".

# మన్యంలో ముమ్మరంగా వరి నాట్లు



**చింతపల్లి, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** ఇటీవలి కాలంలో మన్యంలో కురిసిన వర్షాలతో వ్యవసాయ పనులు ఊపందు కున్నాయి. ఇప్పటికే మన్యం వ్యాప్తంగా వరి నాట్లు పూర్తి కావలసి ఉండగా అడపా దడపా కురిసిన వర్షాలతో అక్కడక్కడ పొలాలలో పూర్తిగా నీరు చేరకపోవడంతో వరినాట్లు ఆలస్యం అయ్యా యి. ఈ క్రమంలో నీటి సదు పాయం ఉన్న పలు ప్రాంతా లలో వరినాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి..

# మహిళా కళాశాల, ఫ్రాంక్లిన్ టెక్ సిస్టం ప్రైవేట్ లిమిటెడ్ మధ్య ఎం.ఓ.యు



**శ్రీకాకుళం, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో "ఫ్రాంక్లిన్ టెక్ సిస్టం ప్రైవేట్ లిమిటెడ్" సంస్థ సీఈవో ఆర్. శివకుమార్ "కెరీర్ అవేర్‌నెస్ & ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్" పై విద్యార్థులకు బుధవారం అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టులు, కార్పొరేట్ ట్రైనింగ్‌లు, కన్సల్టింగ్ సేవలు, ఇండస్ట్రీ సహకారం, జాబ్ ప్లేస్‌మెంట్‌లు వంటి అంశాలపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కలిగించారు. విద్యార్థులతో ముఖాముఖీగా మాట్లాడి వారి సందేహాలు తీర్చారు. బిఏ హిస్టరీ విద్యార్థిని కుమారి నందిని పేదలకు సేవ చేయాలనే తన అభిప్రాయాన్ని వెల్లడించడంతో, శివకుమార్ ఆమెకు నగదు బహుమతి అందించి, ఆ మొత్తంతో పేదలకు సహాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డా. కె. సూర్యచంద్రరావు మాట్లాడుతూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శిగా నిలవాలని, విద్యార్థులు వాటిని వినియోగించుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల మరియు ఫ్రాంక్లిన్ టెక్ సిస్టం ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మధ్య ఎం.ఓ.యు (మెమొరాండం ఆఫ్ అండర్స్టాండింగ్) కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు శిక్షణ, అవకాశాలు, పరిశ్రమ అనుభవం అందుబాటులోకి రానున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డి వార్మింగ్ టాబ్లెట్స్ అందజేత..



**నరసన్నపేట, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు డి వార్మింగ్ డే సందర్భంగా ఉచితంగా అందించే మందు బిళ్ళలను నరసన్నపేట ఈవోపీఆర్డీ, మాకి వలస ప్రభుత్వ వైద్యులు ఎంఈఓ శాంతారావుకు బుధవారం అందజేశారు. మండలంలోని 16,000 మంది విద్యార్థులకు డి వార్మింగ్ టాబ్లెట్లను అందిస్తామని ఎంఈఓ తెలియజేశారు.

# సర్టిఫికెట్ కోర్సును సద్వినియోగం చేసుకోండి

- సర్టిఫికెట్ కోర్స్ తో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు
- చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 45 రోజులు
- 2 వీలర్ కోర్స్ ప్రారంభం
- వాహనదారులకు విధిగా లైసెన్స్, వాహన పత్రాలు కలిగి ఉండాలి
- ఎస్సై వెంకటేశ్వరరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయభారతి



**చింతపల్లి, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** మెకానిక్ సర్టిఫికెట్ కోర్స్ నేర్చుకోవడం వలన స్వ యం ఉపాధి పొందే అవకాశం ఉంటుందని స్థానిక ఎస్ ఐ వి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఆ కళాశాల ప్రధానాచా ర్యురాలు డాక్టర్ ఎం. విజయ భారతి ఆధ్వర్యంలో కళాశాల లో విద్యార్థు లకు నిర్వహించిన వాహన (ద్విచక్ర, త్రిచక్ర, నాలుగు చక్రాల) మెకానిక్ సర్టిఫికెట్ కోర్స్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ఎస్ ఐ వెంకటేశ్వర రావు బుధవారం లాంఛనంగా ప్రారంభించారు..ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ 45 రోజుకు పాటు ఇస్తున్న ఈ శిక్షణా కార్యక్రమం ను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని,.మెకానిక్ సర్టిఫికెట్ కోర్స్ లో నైపుణ్యం పొందాలని సూచించారు. స్థానికంగా ఉన్న మెకానిక్ ద్వారా డిగ్రీ కళాశాల లో ఏర్పాటు చేసిన సెల్ఫ్ ఎంప్లాయి మెంట్ ను విద్యార్థులు సద్వినియో గం చేసుకుని వారు అందించే సర్టిఫికెట్ ను అందుకోవాలన్నారు. వాహనాలు నడిపే టప్పుడు విద్యార్థులకు తప్పనిసరిగా లైసెన్స్ తో పాటు వాహనానికి సంబంధిం చిన పత్రాలు కలిగి ఉండాలని, అదే క్రమంలో మెకానిక్ సర్టిఫి కెట్ కోర్సు పూర్తి చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు పొందే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన సూచించారు. కళాశాల ప్రధానా చార్యురాలు డాక్టర్ విజయ భారతి మాట్లాడుతూ మెకానిక్ సర్టిఫికెట్ కోర్స్ నేర్చుకోవడానికి ఎక్కువమంది విద్యార్థులు ఈ కోర్సులో జాయిన్ కావాల ని పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ వి. రమణ, కళాశాల అధ్యాపకులు, అధ్యా పకేతర సిబ్బంది, అధిక సంఖ్య లో విద్యార్థులు పాల్గొన్నారు.

# వైసిపి గిరిజన నేత అప్పాలుకు అస్వస్థత



**అరకులోయ, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి జిల్లా మాజీ అధికార ప్రతినిధి శెట్టి.అప్పాలు అస్వస్థతకు గురయ్యారు.గత నెల రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ గిరిజన నాయకుడు శెట్టి.అప్పాలు ఇంటికే పరిమితమయ్యారు.నాలుగు వారాలుగా ఇంట్లో మూలుగుతున్న నాయకుడు కదల్లేని పరిస్థితుల్లో ఉంటున్నారు.మెరుగైన వైద్య సేవలు పొందుతున్నప్పటికీ కోలుకోలేకపోతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న కార్యకలాపాల్లో కూడా పాల్గొనలేక పోతున్నారు.అయితే అనారోగ్యంతో పార్టీ సీనియర్ నేత శెట్టి.అప్పాలు బాధపడుతున్న విషయాన్ని పార్టీ కార్యకర్తల ద్వారా తెలుసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి చెట్టి.వినయ్ అస్వస్థతకు గురైన నేతను బుధవారం పరామర్శించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి చెట్టి. వినయ్ నేరుగా బెంజిపూర్ గ్రామానికి వెళ్లి శెట్టి.అప్పాలు ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు దురియా.ఆనంద్ కుమార్, పాంగి.చిన్నారావు, ఎల్బీ.కిరణ్, కిల్లో.రామన్న, బాకా.సింహాచలం, నర్సింగ్, గెన్ను, బాలరాజు, మల్లేష్, రామారావు,నాగేశ్వరరావు, గణపతి,సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐతంలో మహిళా విద్యార్థినులకు ఆరోగ్యం-అవగాహన కార్యక్రమం




**టెక్కలి, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** స్థానిక ఐతం కళాశాలలో బుధవారం జరిగిన బాలికల "ఆరోగ్యం – సామరస్యం" అనే అంశము పై, కిమ్స్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఎస్ సుకన్య, డాక్టర్ జి చైతన్య కిరణ్,లు పాల్గొని మహిళలలో వచ్చే గర్భ, శ్వాసకోశ వ్యాధులు పై అవగాహన పరుచుటకు కళాశాల వుమెన్ డెవలప్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ కె వి లలిత భవాని సమన్వయం తో ఒకరోజు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డైరెక్టర్ ప్రొఫెసర్ వి వి నాగేశ్వరరావు, మాట్లాడుతూ ముఖ్యంగా చదువు కున్న అమ్మాయిలు, భోజనము మరియు నిద్ర లలో సమయ పాలన పాటించక మానసిక వత్తిడి వలన ఇటువంటి అనారోగ్య సమస్యల బారిన పడడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలోపాల్గొన్న డాక్టర్ సుకన్య కు కలశాల డైరెక్టర్ నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ ఎస్ శ్రీనివాసరావు మెమంటో అందజేశారు.

# దేవాదాయశాఖ భూములను పరిశీలించిన అధికారిసుధారాణి



**కశింకోట, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** కశింకోటలోని వేణుగోపాలస్వామి ఆలయానికి చెందిన వెదురుపర్తిలో గల భూములను దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎల్. సుధారాణి, దేవాదాయ శాఖ కార్యనిర్వాహణాధికారి సత్యనారాయణమూర్తి కలసి బుధవారం పరిశీలించారు. గత నెలలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ భూముల శిస్తు వేలం రైతులకు సమాచారం లేకుండా కశింకోట శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శిశు వేలంపాట నిర్వహించగా విషయం తెలుసుకొని అక్కడకు కొంతమంది వచ్చిన రైతులు దేవాదాయ శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు తెలియకుండా వేలంపాట వేయటం ఏమని అధికారులను నిలదీశారు. అయితే ప్రస్తుతానికి దేవాదాయశాఖ భూముల్లో ఎవరైతే శిస్తు చేస్తున్నారో ఆ రైతులు వేలంపాటకు రాకపోవడంతో ఆంతర్యమేమిటి అని కొంతమంది రైతులు నిలదీశారు.గ్రామాల్లో దండోరా వేయించి రైతులకు సమాచారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.అంతేగాక పాత రైతులకు మరల దేవస్థానం భూములు కట్ట పెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు.దీంతో చేసేదేమీ లేక దేవాదాయశాఖ అధికారులు శిస్తు వేలంపాటను వాయిదా వేశారు.ఈ నేపథ్యంలో బుధవారం వెదురుపర్తిలో గల దేవస్థానం సంబంధించిన భూములను దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎల్. సుధారాణి, కార్యనిర్వాహణాధికారి సత్యనారాయణమూర్తి పరిశీలించారు.

# ఘనంగా గ్రామ దేవత ప్రతిష్ట మహోత్సవం



**నందిగామ, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** నందిగాం మండలం బోరుభద్ర గ్రామంలో శ్రీ నేరెళ్ల పోలమ్మ తల్లి ఊరు గ్రామ దేవతలు ప్రతిష్ట మహోత్సవం ఘనంగా గ్రామస్తులు జరిపారు. ఈ కార్యక్రమంకి పలాస మండల బి జె పి అధ్యక్షుడు మామిడి ప్రసాదరావు ఆహ్వానం మేరకు నందిగామ మండలం బి జె పి అధ్యక్షులు ఏదూరు కామరాజు ,టెక్కలి మండల బి జె పి అధ్యక్షులు జరజాన రాంజీ, నియోజవర్గంలో ఉన్న నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి అమ్మవారు ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది అని గ్రామస్తులు , ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## వివిధ రకాలుగా విద్య బోధనలో కుమారస్వామి



**సంతబొమ్మాళి, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** విద్యలో ఉపాధ్యాయుల పాత్ర విద్యార్థి భవిష్యత్తును రూపొందించడంలో చాలా ముఖ్యమైనది. ప్రతిరోజు గొప్ప ఉపాధ్యాయులు విద్యార్థులను నేర్చుకోవడం జీవితం ద్వారా మార్గనిర్దేశం చేయడానికి కృషి చేస్తారు. మంచి ఉపాధ్యాయుడు కష్టమైన అంశాలను స్పష్టంగా సరళంగా వివరిస్తాడు. వివిధ రకాలుగా విద్యను 1996 నుండి బోధించడంలో విభూతి కుమారస్వామి ని ఒక ఉదాహరణగా చెప్పవచ్చు. కొల్లిపాడు మోడల్ ప్రాథమిక పాఠశాలలో సహ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న విభూతి కుమారస్వామి 29 ఏళ్ల క్రితం ఉపాధ్యాయ వృత్తి చేపట్టారు. అప్పటినుండి వృత్తినే దైవంగా భావిస్తూ పాఠ్య బోధనలో కొత్తదనం, పదరచనలలో మేటాతనం, అంతరించిపోతున్న ప్రాచీన కళలు సాంప్రదాయాలు బోధనతో విద్యా రంగంలో తెరమీదకు తీస్తున్న ఒక కృషివలుడు కుమారస్వామి. తోలుబొమ్మలాట, కోలాటం తప్పిడి గుళ్ళు, దసరా పాటలు వివిధ రకాల బోధనలో కుమారస్వామి ముందుంటారని చెప్పవచ్చు. విద్య బొమ్మ అయితే ఈయన క్రమశిక్షణ బొరుసు అనేది కుమారస్వామి ప్రత్యేకతగా పలువురు చెప్పుకుంటున్నారు. 2024వ సంవత్సరంలో మండల స్థాయిలోనూ, జిల్లా స్థాయిలోను ఒకేసారి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం ఇతని కృషి అంకిత భావానికి నిదర్శనం. వివిధ పాఠశాలల్లో పని చేసినప్పుడు నవోదయ, రెసిడెన్షియల్ పాఠశాలలకు పలువురు విద్యార్థులు ఎంపిక కావడం కుమార్ స్వామి విశేషం. పాఠశాల సమయం అయిపోయిన తర్వాత అదనపు సమయంలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన చేయడం అతని కృషి. కుమారస్వామి విచిత్ర వేషాధారణ పులివేషం, తప్పిడి గుళ్ళు సత్యహరిచంద్ర ఏకపాత్రాభినమాలతో తను పోషిస్తూ డొక్కా సీతమ్మ, పొట్టి శ్రీరాములు దేశ స్వతంత్ర సమరయోధుల వేషధారణలు విద్యార్థులచే ప్రదర్శించడం ఒక ప్రత్యేకత.

## ల్యాండ్ పూలింగ్ కోసం 350 ఎకరాల భూమి సేకరణ



**పద్మనాభం, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ల్యాండ్ పూలింగ్ లో విశాఖపట్నం జిల్లాలోని, పద్మనాభ మండలం,కొవ్వాడ రెవెన్యూ గ్రామంలో 350.52 ఎకరాల భూమి సేకరించనున్నట్టు పద్మనాభం మండల తహసీల్దార్ కాకర ఆనందరావు తెలిపారు.జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ ఉత్తర్వుల మేరకు కొవ్వాడ రెవెన్యూ గ్రామాలైన కొత్త కొవ్వాడ, పాత కొవ్వాడ, కాటికాపల్లి గ్రామల రైతులతో ల్యాండ్ పూలింగ్ లో భూసేకరణ పై బుధవారం ఆయా సచివాలయాల్లో గ్రామ సభలు నిర్వహించారు.కొవ్వాడ రెవెన్యూ గ్రామంలో నడికొండ ప్రాంతంలో 237 సర్వే నెంబర్ లో 350.52 ఎకరాల కొండ పోరంబోకు భూమిని గుర్తించినట్టు తహసీల్దార్ ఆనంద్ రావు పేర్కొన్నారు.అయితే రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం వీటికి బదులుగా అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేసిన స్థలాన్ని ఒక ఎకరానికి 900 గజాల స్థలాన్ని పట్టాలు పంపిణీ చేస్తుందని తహశీల్దార్ కె ఆనంద్ రావు తెలిపారు.

## రైతు సంక్షేమమే
## కూటమి ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట, ఆగస్టు 6: మేజర్ న్యూస్:** రాష్ట్రము లో రైతులకు మంచి జరగాలి రైతు బాగుంటే దేశం బాగుంటుంది అని నమ్మి రైతు సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంది అని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు బుధవారం ఎల్ కోట లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు ఉచిత చిరుదన్యాల మినీ కిట్స్ పంపిణీ కార్యక్రమం లో ఆమె ముఖ్య అతిధి గా పాల్గొని కిట్స్ పంపిణీ చేశారు పి ఎం కిసాన్ అన్న ధాత సుఖీభవ డబ్బులు ఎవరికీ అయినా పడక ఆర్ భి కె కేంద్రాలకు రైతులు వస్తే ఏ కారణం చేత పడలేదు అనేది ప్రతి రైతుకు వివరించి రిమార్క్స్ ఎలా సరిదిద్దు కోవాలి అనేది అధికారులు తెలియజేయాలనీ అర్హత వున్నా ప్రతి రైతుకి డబ్బులు వచ్చే లా చూడాలి అని అధికారులను ఆదేశించారు రైతుల ఖాతాలో డబ్బులు పడక పోతే ప్రభుత్వం తప్పులు సరిదిద్దు కుని మరో సారి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిన సంగతి రైతులకు తెలియజేయండి అని సూచించారు ప్రభుత్వం అందిస్తున్న మినీ కిట్స్ ఇతర పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో ఏ డి ఎ భానులత మండల వ్యవసాయ అధికారి డాక్టర్ హరి కృష్ణ ముత్యాల నాయుడు టీడీపీ ఎల్ కోట గ్రామ నాయకులు పుట్టా శ్రీను మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన నేపథ్యంలో
## సభా స్థల సేకరణలో అధికారుల నిమగ్నం



**అరకులోయ, ఆగస్టు6, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటించనున్న నేపథ్యంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు సభా స్థల సేకరణలో నిమగ్నమయ్యారు.ఈనెల తొమ్మిదవ తేదీ శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు లేదా ప్రముఖ పర్యాటక కేంద్రం అరకు లోయలలో పర్యటిస్తారన్న సమాచారాన్ని అందుకున్న ప్రభుత్వ యంత్రాంగం బహిరంగ సభ నిర్వహించే స్థలాన్ని గుర్తించే పనిలో పడింది.గిరిజన రైతులు సాగు చేసే పంట పొలాలు,కాఫీ తోటల సమీపంలో బహిరంగ సభ నిర్వహించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వ ఉన్నతాధికారులు స్థల సేకరణలో బిజీబిజీగా ఉన్నారు.గత రెండు రోజుల నుంచి పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం. జె.అభిషేక్ గౌడ,అసిస్టెంట్ కలెక్టర్ కె.సాహిత్,పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ ఇతర శాఖల అధికారులతో కలిసి బహిరంగ సభా స్థల సేకరణ కోసం గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు.మండలంలోని సుంకరమెట్ట,కొత్తబళ్ళుగుడ,పెదలబుడు,చినలబుడు పంచాయతీలకు చెందిన అనేక గిరిజన గ్రామాలను బుధవారం సందర్శించి స్థలాలను అన్వేషించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాడేరు పర్యటిస్తారా? లేక అరకు లోయలో పర్యటిస్తారా అన్న విషయం ఇంతవరకు నిర్ధారణ కాకపోయినప్పటికీ అధికారులు మాత్రం ఏర్పాట్లపై తల మునకలవుతున్నారు. ముఖ్యమంత్రి ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజే పర్యటిస్తారా లేక ఇతర రోజుల్లో పర్యటిస్తారా అన్న విషయం కూడా ఇంతవరకు అధికారులకు తెలియలేదు. అయినప్పటికీ ప్రస్తుతం అందిన సమాచారం మేరకు ప్రభుత్వ ఉన్నతాధికారులు ఏర్పాట్లపై దృష్టి సారించారని చెప్పవచ్చు.అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ కలెక్టర్,జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ పిఓ,సబ్ కలెక్టర్, ఇతర అధికారులు మండల వ్యాప్తంగా పర్యటించి ఇక్కడి అధికారులను అప్రమత్తం చేయడం కనిపించింది. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్,ఎంపీడీవో లవ రాజు,ఈవోపీఆర్డి సత్యనారాయణ,పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి.దాసుబాబు,పెదలబుడు గ్రామ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ దేవ తదితరులు పాల్గొన్నారు.

## మెరైన్ పోలీస్ స్టేషన్ల
## పటిష్టతకు చర్యలు తీసుకోవాలి



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** తీర ప్రాంత రక్షణకు, మెరైన్ పోలీస్ స్టేషన్ల పటిష్టతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి తీర ప్రాంత రక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు.సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెరైన్ పోలీస్ స్టేషన్ లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. గత సమావేశంలో తెలియజేసినట్లుగా పోలీస్ స్టేషన్లకు ప్రహరీల నిర్మాణం, మరుగుదొడ్లు, బెంచీలు నిర్మాణం, లైట్లు చేయాలన్నారు. బోట్లు రిపేర్, సీసీ కెమెరా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పర్యాటకులు ఎక్కువగా వచ్చే రోజుల్లో గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. చేపల వేటకు వెళ్లే పడవలకు ట్రాన్స్పాండర్లు ఏర్పాటు చేయాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో మెరైన్ పోలీస్ స్టేషన్ అధికారులు, మత్స్యశాఖ పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## భూవివాదం విషయంపై పరస్పర దాడులు!

### టిడిపి సీనియర్ నాయకుడు
### లొట్టి త్రినాధ్ (చిన్ని) తీవ్ర గాయాలు!.



**పెదబయలు, ఆగస్టు 6, మేజర్‌న్యూస్ :** పెదబయలు మండల కేంద్రం గల పెదబయలు గ్రామం సర్వేనెంబర్ గల భూమిపై గత కొన్నాళ్లుగా కొనుగోలుదారుడు విక్రయదారుడు మధ్య భూతగాధ కొనసాగుతుంది ఈ భూతాగదాలలో కారణంగా ఆగస్టు ఆరవ తేదీ బుధవారం నాడు స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఇరుపక్షల వారికి హాజరుకావాలని ఇచ్చిన నోటీసులు స్థానిక తాసిల్దార్ కార్యాలయం కు ఫిర్యాదుదారులు వెళ్లి వస్తున్న సమయంలో ఇరుపక్షాల మధ్య పరస్పర దాడులు జరిగినట్లు తెలుస్తుంది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పెదబయలు మండల లక్కీపుట్ గ్రామస్తుడు అల్లంగి రోశ్యన్న కు అరడాకోట పంచాయతీ చుట్టుమేట్ట గ్రామస్తులు కిముడు నాగేశ్వరరావు ల మధ్య గత ఏడాది కాలం నుండి భూమి క్రియా విక్రయాల విషయాలలో గొడవలు జరుగుతున్నాయి ఈ విషయా%శీ%పై అనేకమార్లు స్థానిక పోలీస్ స్టేషన్. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదులు ఇరువు వర్గాలు చేసుకుని ఉన్నారు భూ సమస్య పరిష్కారం కాకపోవటంతో బుధవారం నాడు మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో విరుపక్షల వారికి వాయిదా దినం కావడంతో ఇరు వర్గాల వారు మండల కేంద్రంలో వచ్చిన సమయంలో పరస్పరదాడులు జరిగాయి అయితే ఈ వివాదానికి పెదబయలు మండల సీనియర్ టిడిపి నాయకులు లొట్టి త్రినాథ్ (అలియాస్ చిన్ని )లోట్టి గణేష్ (అలియాస్ బుజ్జి) తెర వెనక నుండి వివాదాలకు ప్రధాన కారకులంటూ దృశ్యాన్ని బంధువులు చినిపై దాడి చేసినట్లు స్థానికులు తెలిపారు అయితే ఫిర్యాదుదారులు మాత్రం మేము కొనుగోలు చేసిన భూమి గిరిజనేత్రుడు అయినటువంటి లొట్టి త్రినాథ్. లోట్టి గణేష్ రావు ఈ భూమికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ మా దగ్గర ఉన్నాయి . నువ్వు ఎలా రిజిస్ట్రేషన్ చేయించుకున్నావు అని చెబుతూ గిరిజనులైన మాకు కులం పేరుతో దూషించడమే పరస్పర విభేదానికి కారణమని వారు ఆరోపిస్తున్నారు ఏమైనాప్పటికీ మండల కేంద్రంలో గల టిడిపి సీనియర్ నాయకుడు మాజీ తెలుగు యువత ప్రెసిడెంట్, ప్రస్తుత మోదమాంబ వర్తక సంగం అధ్యక్షులు లొట్టి త్రినాథ్ (చిన్ని ) తలపై బలమైన గాయాలు కావటం కుటుంబుక్కులు వర్తకులు ఆందోళన చెందారుకి విషయంపై స్థానికులు హటావోటిన స్థానిక ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు తలకు బలమైన గాయం తగలడంతో స్థానిక వైద్యాధికారి పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. వర్తక సంఘం నాయకుడు చిన్నికి జరిగిన అన్యాయాన్ని ఖండిస్తూ వర్తకులు అందరూ ఉదయం 11 గంటల వరకు షాపులు మూసి సంఘీభావం తెలుపుతున్నాట్లు వర్తకులు పేర్కొన్నారు.

## నూకాంబిక ఆలయం అభివృద్ధికి చర్యలు

### మాజీమంత్రి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** నూకాలమ్మ ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చెందే విధంగా పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ .స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ నూకాంబిక అమ్మవారిని దర్శించి నూతన దేవాలయంలో జరుగుతున్న పనులను పరిశీలించి భక్తులకు మెరుగైన సౌకర్యాలతో ఆలయాన్ని తీర్చిదిద్దాలని అధికారులకు సూచనలు సలహాలు అందించారు. ఆగస్టు నెల చివరకు అమ్మవారి నూతన ఆలయ పనులు పూర్తి చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు.అలాగే దేవాలయ అభివృద్ధికి తగిన మాస్టర్ ప్లాన్ రూపొందించవలసినదిగా అధికారులను ఆదేశించారు. దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని, కుంకుమ పూజలు, పలు విశిష్ట దినాలలో ప్రత్యేక పూజలు నిర్వహించాలని, భక్తులకు నవరాత్రులలో భోజనం ఏర్పాట్లు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి సుధారాణి మరియు ఉత్సవ కమిటీ చైర్మన్, సభ్యులు, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఎం నాయకుల నిర్బంధనపై ఖండన




**అచ్యుతాపురం, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కే లోకనాథం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు కార్యదర్శివర్గ సభ్యులు ఎం అప్పలరాజు నక్కపల్లి మండల కార్యదర్శి ఎం రాజేష్ లను పోలీసులు నిన్నటి నుండి గృహనిర్బంధాలు చేసి అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు బలవంతపు భూసేకరణ ప్రజాపాయ సేకరణ ఉపసంహరించుకోవాలని సిపిఎం అచ్యుతాపురం మండల కమిటీ డిమాండ్ చేస్తున్నది. ఈ సందర్భంగా అచ్యుతాపురం నాలుగు రోడ్ల సెంటర్లో నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు కర్రీ అప్పారావు మాట్లాడుతూ ఇప్పటికే ఆ ప్రాంతంలో రసాయన పరిశ్రమ వల్ల తీవ్రమైన పర్యావరణ సమస్యలు ఏర్పడి ప్రజలు రోగాలకు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు ఉన్న ఉపాధి కోల్పోతున్నారు కొత్త ఉద్యోగాలు ఇవ్వడం లేదు గతంలో భూమి తీసుకున్న చోట ఎలాంటి పునరావాస చర్యలు తీసుకోలేదు జనం రోడ్ న పడ్డారు ఈన్ని అనుభవాలతో ప్రజలు దీన్ని వ్యతిరేకిస్తున్న నక్కపల్లి మండలం పెద్దతెనార్ల సిహెచ్‌ఎల్ పురం ఉప్మాకా రాజయ్య పేట నరసాపురం ఎస్ రాయవరం మండలం గుడివాడ గ్రామాల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ ప్రజాభిప్రాయ సేకరణ కు పూనుకోవడం అన్యాయం ప్రజల అభిప్రాయాలను కాదని ప్రజాప్రయోజనం పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు లబ్ది చేకూర్చేందుకు బలవంతు సేకరణ చేపట్టటం చట్టవిరుద్ధం. ఈ ఐఏ నివేదికలో ప్రజలు మోసగించడానికి అనేక అబద్దాలు పొందుపరిచారని ఆయా గ్రామాల ప్రజల వ్యతిరేకిస్తున్నందున బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు ఉపసహరించుకొని అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని చేసుకోవాలని సిపిఎం అచ్యుతాపురం మండల కమిటీ డిమాండ్ చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం అచ్యుతాపురం కన్వీనర్ ఆర్ రాము, మండల కమిటీ సభ్యులు కే సోమనాయుడు, చాపల తాతయ్య ,గోపి, రాజు, అప్పారావు, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్నాపాలెం గ్రామం మీదుగా రింగు రోడ్డుకు చేపట్టిన భూ సర్వేను నిలుపుదల చేయాలి



**అచ్యుతాపురం, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** మండలంలో చీమలాపల్లి రెవెన్యూ పరిధిలో అప్పన్నపాలెం గ్రామం మీదుగా సర్వేలు చేస్తూ ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేయడం జరిగింది అధికారులును ఏమిటని అడిగితే రింగ్ రోడ్డు వస్తుంది చెప్పడం జరిగింది గ్రామసభ నిర్వహించి రైతులు అభిప్రాయాలు తెలుసుకోకుండా సర్వే చేయడం దారుణమని రైతులు వాపోయారు కంపెనీల కోసం ఫ్లై ఓవర్ రోడ్లు వేస్తూ ఉన్నారు కాయగూరలు పండించే పంట భూములను రింగ్ రోడ్డు కి అంటూ అభివృద్ధి పేరు చెప్పి రైతు నోట్లో మెట్టు కొట్టడం అని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కూండ్రపు సోము నాయుడు తమరాన్న బాబురావు రెడ్డి వెంకటరమణ రెడ్డి బాబురావు రెడ్డి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## రావికమతం మండల
## నూతన ఎంఈఓగా లింగమూర్తి

**రావికమతం, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** రావికమతం మండలం నూతన ఎంఈఓ -1 గా ఎం. లింగమూర్తి బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. నర్సీపట్నం హైస్కూల్లో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న ఆయనకు రావికమతం మండల ఎంఈఓ గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ డీఈవో ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఆయన పదవి బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో అన్ని పాఠశాలలో విద్యా స్థాయి అభివృద్ధికి, మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అమలుకు, చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకం అయినా తల్లికి వందనం అర్హులు అందరికీ మంజూరు అయ్యేందుకు కృషి చేస్తామన్నారు. ఇంతవరకు ఇక్కడ అదనపు బాధ్యతలు చేపట్టిన నర్సీపట్నం ఎంఈఓ తలుపులు కు అదనపు బాధ్యతలు తప్పించారు.

## బాబు షురిటీ..మోసం గ్యారంటీ కార్యక్రమం



**అచ్యుతాపురం, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** బాబు షురిటీ మోసం గ్యారంటీ - గ్రామ రచ్చబండ కార్యక్రమం యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మ శ్రీ బాబు షురిటీ మోసం గ్యారంటీ గ్రామ రచ్చబండ కార్యక్రమంలో భాగంగా 5వ రోజు రజాల, కుమ్మరపల్లి కొట్టు బ్రోలు గ్రామాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిచయం అవుతూ, గ్రామ కమిటీలను త్వరగా పూర్తి చేయాలని చంద్రబాబు మోసాలను ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు తెలియజేయాలనీ ప్రతి కార్యకర్తను ధర్మశ్రీ ఆకాంక్షించారు. వైసీపీ బలోపేతానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాంబిల్లి ఎంపీపీ శిరీష శ్రీనుబాబు రాంబిల్లి మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ కోవిరి రామకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు నెట్టెం సత్యనారాయణ గోకివాడ నీరుకుండ వెంకట సూర్యనారాయణ మాస్టర్ , బోద్దపు అప్పన్నదొర , నగిరెడ్డి కృష్ణ , కేజీ పాలెం సర్పంచ్ హరి ఎలమంచిలి మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ధూధి నరసింహమూర్తి మండల యువజన అధ్యక్షుడు దూళి వెంకీ ఆయా గ్రామాల సర్పంచ్ లు ఎంపీటీసీ లు స్థానిక వైసీపీ నేతలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ




**నర్సీపట్నం, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారి మార్గదర్శకత్వంలో, మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి చేతుల మీదుగా మాకవరపాలెం మండలం చిన్నరాచపల్లి గ్రామానికి చెందిన చింతల చెల్లయ్య నాయుడు, భార్య సాయి కు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ. 2,65,938/- చెక్కును అందజేశారు. మాకవరపాలెం మండలం బూరుగుపాలెం గ్రామానికి చెందిన కేతిరెడ్డి చిన్నతల్లి, గారికి ముఖ్యమంత్రి . 45097/-చెక్కును బుధవారం సాయంత్రం అందజేశారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి పేద కుటుంబాలకు ఆపద సమయంలో ఆశాజ్యోతిగా నిలుస్తుందని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ సహాయనిధి ఎంతో ఉపయుక్తంగా మారిందని వివరించారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 41 మందికి పైగా లబ్ధిదారులకు ఈ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. అలాగే, లబ్ధిదారులు కష్ట సమయంలో మా కుటుంబాన్ని ఆదుకున్న ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారికి, స్పీకర్ అయ్యన్నపాత్రుడు కు కౌన్సిలర్ పద్మావతి కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ




**అచ్యుతాపురం, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి, నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం పేదలకు వరమని భావించాలని శాసన సభ్యులు సుందరపు విజయకుమార్ అన్నారు.బుధవారం నాడు జడ్పీ గెస్ట్ హౌస్ లో గల ఎమ్మెల్యే ఛాంబర్లో ఏర్పాటుచేసిన జనవాణి కార్యక్రమంలో ఐదుగురు బాధితులకు 3 లక్షల 5వేలు రూపాయలు సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు.అనంతరం విజయకుమార్ మాట్లాడుతూ పేదప్రజలు కష్టాలు జనవానిలో తెలిపిన వెంటనే సంబంధిత అధికారితో సమస్యలు తీరుస్తూ,నిరంతరం అందరి శ్రేయస్సుకోరేది కూటమి ప్రభుత్వం అని విజయకుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్రా జనసేనపార్టీ సమన్వయ ప్రతినిధి సుందరపు సతీష్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికైన కృష్ణాపురం యువతి



**పద్మనాభం, ఆగస్టు 6,మేజర్‌న్యూస్:** నిరుపేద కుటుంబం లో జన్మించిన పద్మనాభ మండలం, కృష్ణాపురం గ్రామానికి చెందిన చలపాక శిరీష రాష్ట్రస్థాయి యోగ పోటీలకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యోగా పోటీలను ఆదివారం నిర్వహించగా మహిళా విభాగంలో చలపాక శిరీష రెండు బంగారు పథకాలు సాధించినట్లు వారు పేర్కొన్నారు.ట్రెడిషనల్ యోగాసనాలు,ఆర్టిస్ట్ సోలో యోగాసన డాన్స్ లో మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం, మెరిట్ సర్టిఫికెట్ సాధించిన కారణంగా పత్తిపాడు లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు.